ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 149, పేజీలు : 10+6 వెల : 6.50

జులై 24న 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు 2లో
అమెరికాలో నగరాలను కమ్మేస్తున్న కార్చిచ్చు పొగ 5లో

# సాగులో కొత్త సంస్కరణలు

● వ్యవసాయ రంగంలో ఎపికి జాతీయస్థాయి గుర్తింపు ● నిరాటంకంగా ఉచిత విద్యుత్ విధానం అమలు ● 10వేల మె.వా. సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన ఆర్థిక వనరుగా వ్యవసాయరంగాన్ని తీర్చిదిద్దాలని భావిస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలు, ఇ-క్రాపింగ్, బహుళార్థక ప్రయోజన కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విత్తనం నుంచి నాణ్యమైన పంట ఉత్పత్తి,మార్కెటింగ్ బాధ్యతల్లో ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుంది.రాష్ట్రంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్, యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలక సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బంది లేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యాచరణలో జాప్యం ఉండకూడదన్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది.అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు. గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.

ఉచిత విద్యుత్తు,మోటార్ల బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు..గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు.రైతు అవసరాలకు ఏనాడు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయలేదన్నారు,రాత్రి సమయాల్లో విద్యుత్తు ఇస్తామనడంతో చేలకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతులు నానా ఇబ్బందులు పడే వారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయాన్ని ≫2



బుధవారం న్యూఢిల్లీలో కేబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న కేంద్ర మంత్రులు మన్సుఖ్ మాండవీయ, అనురాగ్ ఠాకూర్

## చెరకు రైతులకు మద్దతు ధర
# క్వింటాల్‌కు రూ. 305

జాతీయస్థాయిలో రిసెర్చి ఫౌండేషన్

ప్రధాని అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్రప్రభుత్వం చెరకు రైతులకు గిట్టుబాటుధరలను పెంచింది. ప్రస్తుత 2022:23 చెరకు సీజన్‌కు సంబంధించి సహేతుకమైన గిట్టుబాటుధరను క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించింది. బేసిక్ రికవరీరేట్ 10.25శాతంగా అంచనావేసింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ వ్యవహారాల ఆర్థిక కమిటీ ఈమేరకు గిట్టుబాటుధరలనుఆమోదించింది. గతఏడాది అక్టోబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబరు చివరివరకూ ఉన్న చెరకు సీజన్‌లో ≫2

# 'అమ్మ ఒడి' నిధులు విడుదల



బుధవారం కురుపాంలో అమ్మఒడి నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

### 43 లక్షల మంది తల్లులకు రూ. 6394 కోట్ల పంపిణీ, తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ

**పార్వతీపురం (కురుపాం) జూన్ 28 (ప్రభాత వార్త) :** కురుపాంలో బుధవారం జరిగిన అమ్మఒడి నాలుగవ విడత పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి సుమారు 43 లక్షల మంది తల్లుల ఖాతాలకు 6394 కోట్లరూపాయల నిధులను విడుదల చేసారు. పదిరోజుల పాటు పండుగ వాతావరణంలో తల్లుల ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో యిచ్చిన హామీ మేరకు డబ్బులేక ఏ విద్యార్థి ఇబ్బందులు పడకూడదని, తమ పిల్లలను బడికి పంపించే తల్లులకు భరోసా కల్పిస్తూ అమ్మఒడి పథకం అమలు చేస్తున్నట్లుతెలిపారు. మన రాష్ట్రంలో విద్యకు అమలు చేస్తున్న ≫2



## భీమ్ ఆర్మీచీఫ్ ఆజాద్‌పై కాల్పులు

**సహ్రాన్‌పూర్,జూన్ 28:** ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని సహ్రాన్‌పూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా కొందరు వ్యక్తులు ఆయనపై బహి ≫2

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని మెడికల్ కాలేజీల్లో 202 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసారు. మొత్తం వైద్యకళాశాలల్లో 484 పోస్టుల భర్తీకి చర్యలు చేపటారు. ఇందులో 202 మందితో వైద్యవిద్యార్హతలు, రిజర్వేషన్లు, ఇతర ప్రతిభ అంశాల ఆధారంగా మెరిట్ జాబితాను సిద్ధం చేసారు.ఆ జాబితా ఆధారంగా పోస్టింగులు లభించాయి.ఇదే సందర్భంలో నిర్వహించిన సాధారణ బదిలీల ద్వారా బోధనాసుపత్రుల్లో పనిచేసే వైద్యుల్లో 170 మందికి స్థానచలనం కలిగింది.ఈ ప్రక్రియ అనంతరం మరో 17 మందికి పరస్పర బదలీలు జరిగాయి. పాత మెడికల్ కాలేజీ నుంచి కొత్తగా అందుబాటులోకి వస్తున్న కొత్త వైద్యకళాలల ఆస్పత్రులకు రెండేళ్ల నిబంధనల్లో వెసులుబాటు కల్పించి 15 మంది వైద్యులను బదలీ చేసారు.రాష్ట్రంలో ఈ విద్యాసంవత్సరం నుంచే అందుబాటులోకి వస్తున్న వైద్యకళాశాలల్లో వైద్య విద్యాబోధ నకు సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే నూతనంగా ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతున్న వైద్యకళాశాలల్లో అవసరమైన అన్ని స్థాయిల బోధనేతర సిబ్బందిని, వైద్యులను, ఇతర విభాగాల నిపుణులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చింది.



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 30th June 2023.



బుధవారం ముంబయిలో మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్‌కు కాలిబొటన వేలుతో తిలకం దిద్దుతున్న ఓ దివ్యాంగురాలు

# కాలివేలితో తిలకం దిద్దిన దివ్యాంగురాలు

## ఉద్వేగానికి గురైన ఫడ్నవీస్

**ముంబై, జూన్ 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలోని జలగావ్ ప్రాంతంలో ప్రత్యేక అవసరాలున్న వ్యక్తుల కోసం దీపస్తంభ్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు ఓ యువతి తిలకం దిద్దారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న సన్నివేశంతో ఆయన కళ్లు చెమర్చాయి. 'ఇప్పటి వరకు ఎందరో తల్లులు, సోదరీమణుల నుంచి నేను ఆశీర్వాదం తీసుకున్నాను. తిలకం స్వీకరించాను. ఇప్పుడు కూడా నాకు తిలకం దిద్దేందుకు ఓ సోదరి బొటనివేలు నా నుదిటి మీదకు చేరింది. అయితే అది చేతి వేలు కాదు..కాలి బొటనవేలు. జీవితంలో ఎదురయ్యే ఇలాంటి క్షణాలు ఒక్కసారిగా ఉద్వేగానికి గురిచేస్తాయి. కళ్లు చెమర్చేలా చేస్తాయి. ఈ సోదరి నాకు తిలకం దిద్ది, అదే వేళ్లతో హారతి ఇచ్చింది. అప్పుడు ఆమె మొహంలో చిరునవ్వు, కళ్లల్లో ఒకరకమైన మెరుపు కనిపించింది. 'నాకు ఎలాంటి పరిస్థితి ఎదురైనా సరే..నాకు ఎవరి జాలి, దయ అవసరం లేదు. ఆ పరిస్థితులను దాటుకొని వెళ్తాను అని ఆ మెరుపును చూస్తే నాకనిపించింది' అని ఫడ్నవీస్ ట్వీట్ చేశారు. అలాగే ప్రతిపోరాటంలో ఆమెకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# సాగులో కొత్త సంస్కరణలు

≫పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పరిస్థిలను పాదయాత్ర సమయంలో తాను స వ్యయంగా చూసానన్నారు. ఎన్నికల ప్రణాళికలోను తాము వ్యవసాయానికి పగటి పూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును అందిస్తామని ప్రకటించామన్నారు. అన్నట్లుగా ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయ వనరుల్లో ప్రధానమైనదిగా వున్న వ్యవసాయం మరింత శక్తివంతం కావాలన్నారు. రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్‌పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ. 8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తొమ్మిది గంటలపాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఉచిత సరఫరా, మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగు దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

10వేల మోగా వాట్ల విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళిక, ఒప్పందం తదితర ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంత రాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,. ఆ తరు వాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారం పడద న్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాల యాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాల న్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటలపాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పా లన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమి టీలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగా ఉండాలన్నారు. ఎక్కడా అపోహాలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మనం ఒక పని చేసామంటే అది కచ్చితంగా అమలు కావాలన్నారు. మన కార్యక్ర మంలో నాణ్యాత ప్రమాణాలతో కూడిన ప్రయోజనం అత్యవసరమన్నారు. మీటర్లు, ట్రాన్స్ పోర్టుల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులపై మన పొరుగు రాష్ట్రాలు, దేశాలు ప్రశంసిస్తున్నాయన్నారు.



ఢిల్లీలో బుధవారం స్కూటర్ మెకానిక్ అవతారమెత్తిన రాహుల్ గాంధీ

# ఆజాద్‌పై కాల్పులు

≫ రంగంగా కాల్పులుజరిపారు. ఈ ఘటనలో ఆయనకు తూటా తగలడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీస్ అధి కారి డా. విపిన్ టాడా మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై కొందరు కారులోవెళుతూ కాల్పులు జరిపారు. ఆయనకు ఒక తూటా తగిలింది. ఆజాద్ పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉంది. చికిత్స నిమిత్తం ఆయన్ను సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించామని, ఈఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు.

మరోవైపు చంద్ర శేఖర్‌పై కాల్పులు జరిపిన వ్యక్తులు హర్యానా లైసెన్స్ నంబరు ప్లేటు కలిగిన కారులోవచ్చి కాల్పులు జరిపి ఆయన్ను గాయపరిచినట్లు గుర్తించారు. ఈ ఘటన సమయంలో చంద్ర శేఖర్ ఆజాద్ టయోటా ఫార్చ్యూనర్ వాహనంలో ప్రయాణిస్తున్నారు. కారు లోని సీటు, డోర్‌పై బుల్లెట్లు తగిలినట్లుగుర్తించారు. ఆయన ప్రయాణిస్తున్న కారుసమీపంలోకి దూసు కొస్తూ పలు రౌండ్ల కాల్పులు జరిపారని ఆయన పోలీసులకు వివరాలు అందించారు.

# జులై 24న 10 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు

## కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రస్తుతం ఖాళీగా ఉన్న పది రాజ్యసభ స్థానాల ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసేందుకు సిద్ధంచేస్తోంది. గోవా, గుజరాత్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఈస్థానాలు న్నాయి. ప్రస్తుత ఎంపిల పదవీకాలం జులై ఆగస్టుల్లో ముగియనున్నందున వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీరిలో విదేశాంగశాఖమంత్రి జైశంకర్‌కూడా ఉన్నారు. గోవా రాజ్యసభ స్థానంతోపాటు గుజరాత్ లోని మూడు, పశ్చిమబెంగాల్‌లోని ఆరుస్థానాలకు వచ్చేనెల 24వ తేదీ జరుగుతుందని తెలిపింది. ఉదయం తొమ్మిది గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ నిర్వహిస్తారు. ఓట్లలెక్కింపు అదేరోజు జరుగుతుంది. వచ్చేనెల ఆరవ తేదీ నోటిఫికేషన్ జారీచేస్తారు. నామినేషన్ల దాఖలుకు తుదిగడువు జులై 13గా నిర్ణయించారు. నామినేషన్ల పరిశీలన జులై 14వ తేదీ నిర్వహిస్తారు నామినేషన్ల ఉపసంహారణకు జులై 17వ తేదీగా నిర్ణయించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని ఒక స్థానానికి ఉప ఎన్నికనుకూడా నిర్వహిస్తోంది. టిఎంసి ఎంపి ల్యూయిజిన్హో ఫలీరో రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. ఈస్థానానికి కూడా ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# ప్రజా సంపదను దోచుకుంటున్న పాలకులు

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి

**మోతె, జూన్ 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను అందకుండా పాలకులు దోచుకుంటారని కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మోతె మండల కేంద్రం నుండి కొనసాగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మండల ప్రజలు, రైతులు నిరుద్యోగులు, మహిళలతో, ఏకమై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబంతో పాటు బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు సంపదని దోచుకుంటున్నారని అన్నారు. రైతుబందు పేరుతో వేలఎకరాలు ఉన్న భూస్వామ్యు కుటుంబాలు కోటీశ్వరులు అవుతున్నారని అన్నారు. దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని చెప్పి భూములను లాక్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని సిఎం రెండు దపాలుగా దళితులను మోసం చేసి కుటుంబ పాలన చేస్తున్నారన్నారు. దరణి పేరుతో తెలంగాణ ప్రభుత్వం రైతుల భూములన్ని లాక్కుంటుందని అన్నారు. మేము అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామని, ఎస్ఎల్‌బిసి టన్నెల్ స్వరంగం పూర్తిచేసి నల్గొండ జిల్లాకు నీల్లు అందిస్తామని అన్నారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని చివరి ఆయకట్టు వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు అందిస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేస్తామన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు అందిస్తామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామన్నారు. మహిళా పోదుపు సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని పావుల వడ్డీ రుణాలను సకాలంలో అందిస్తామన్నారు. కుటుంబంలో మహిళలకు గ్యాస్ సిలిండర్‌ను 500 రూపాయలకు అందిస్తామన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:28/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 563427
2nd Prize Rs.7000/- 44047
3rd Prize Rs.3500/-
07027 11180 11256 22723 41666
53978 71177 88844 95540 95988
4th Prize Rs.200/-
0580 0817 1017 1614 3457 3782 4426
5600 7135 9522
5th Prize Rs.100/-
1487 2424 3026 3126 4990 5274 8458
8708 8975 9770
6th Prize Rs.50/-
0022 1775 3163 4326 6277 7309 9104
0057 1974 3198 4735 6338 7327 9205
0264 2142 3219 4763 6492 7387 9266
0484 2254 3530 4844 6503 7409 9376
0535 2561 3538 4896 6586 7605 9494
0553 2591 3588 5080 6722 7710 9604
0634 2738 3713 5175 6772 7784 9624
0847 2739 3845 5240 6929 8198 9786
1014 2801 3883 5248 6957 8360 9837
1228 2862 3937 5342 7104 8665 9898
1250 2864 3951 5436 7176 8756
1327 2899 3991 5537 7211 8867
1343 3017 3999 5939 7240 8881
1445 3030 4000 5993 7272 8949
1677 3151 4101 6073 7294 9022

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 375298
2nd Prize Rs.7000/- 04634
3rd Prize Rs.3500/-
06227 23045 23540 36810 46808
60716 63946 66348 89107 97096
4th Prize Rs.200/-
0633 0662 1316 2411 3205 7713 8377
8532 8712 9569
5th Prize Rs.100/-
0457 1262 2462 2628 2791 3769 5623
6303 7508 7647
6th Prize Rs.50/-
0133 1642 3688 5271 6248 7494 8844
0320 1649 3803 5365 6305 7559 8954
0360 1751 4198 5476 6354 7725 9069
0467 1896 4235 5561 6359 7832 9194
0533 1995 4245 5578 6555 7945 9271
0596 2169 4262 5603 6610 7973 9362
0687 2199 4306 5626 6741 8094 9368
0784 2256 4345 5696 6821 8180 9449
0928 2509 4453 5701 6830 8444 9946
1009 2540 4468 5719 6865 8473 9978
1072 2804 4801 5730 6898 8601
1289 3016 5097 5928 7193 8602
1329 3424 5165 5933 7216 8642
1333 3510 5197 5967 7290 8753
1416 3681 5228 6165 7385 8760

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:28/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 495370
2nd Prize Rs.7000/- 50953
3rd Prize Rs.3500/-
02625 12126 23396 78968 86408
91680 93743 96898 96930 97559
4th Prize Rs.200/-
0363 2653 4052 6040 7301 7534 7746
8922 9161 9675
5th Prize Rs.100/-
4105 4924 6657 7544 7604 7756 8295
8506 8975 9873
6th Prize Rs.50/-
0026 1460 3336 4677 6111 7299 8900
0122 1593 3406 4772 6238 7339 9268
0353 1753 3415 5177 6314 7405 9295
0419 1799 3521 5274 6418 7571 9324
0529 2074 3524 5278 6430 7769 9403
0624 2093 3537 5308 6534 7934 9487
0651 2130 3778 5401 6599 8012 9552
0696 2234 3844 5570 6613 8438 9727
0736 2287 3996 5623 6650 8484 9745
0802 2548 4117 5725 6674 8582 9883
0855 2600 4173 5857 6834 8627
1111 2689 4224 5873 6888 8669
1140 3074 4307 5944 7012 8828
1283 3140 4380 6071 7020 8848
1303 3293 4535 6080 7286 8875

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 234243
2nd Prize Rs.7000/- 64341
3rd Prize Rs.3500/-
07023 27622 30399 33184 35724
44315 52574 59791 66860 75438
4th Prize Rs.200/-
0154 1476 3279 3707 4769 5120 5681
6285 7045 8640
5th Prize Rs.100/-
1562 1815 3533 3576 5706 5811 6507
6710 8196 9071
6th Prize Rs.50/-
0028 1215 2538 4019 5837 7063 8501
0101 1218 2619 4044 5927 7224 8594
0161 1224 2728 4124 6096 7239 8690
0163 1798 2769 4373 6264 7344 9132
0281 1901 2791 4400 6470 7443 9212
0431 1981 2821 4448 6480 7533 9522
0510 2008 2854 4508 6508 7617 9661
0647 2036 3061 4562 6539 7620 9746
0775 2041 3096 4599 6563 7634 9937
0786 2263 3282 5142 6731 7789 9981
0841 2291 3333 5291 6813 7815
0847 2430 3437 5419 6827 8062
0960 2446 3537 5421 6851 8121
0974 2507 3589 5759 7014 8328
1208 2527 3764 5761 7051 8339

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:28/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 599302
2nd Prize Rs.7000/- 49839
3rd Prize Rs.3500/-
00267 21888 37787 38328 43683
51142 54967 69101 69297 70926
4th Prize Rs.200/-
0588 1437 2525 3425 4172 5364 5708
6542 6780 6799
5th Prize Rs.100/-
0438 0713 1665 2458 3106 4138 6393
7108 8900 9015
6th Prize Rs.50/-
0054 1952 3480 4608 6154 7512 9335
0178 1958 3502 4800 6162 7624 9341
0184 2095 3508 4988 6349 7713 9363
0186 2276 3519 4989 6394 8029 9365
0313 2313 3537 5009 6483 8231 9434
0447 2383 3568 5048 6602 8278 9640
0455 2480 3637 5445 6653 8367 9762
0600 2650 3702 5648 6724 8457 9783
0875 2708 3749 5722 6742 8461 9898
1139 2848 3852 5726 6902 8500 9918
1208 2889 3913 5764 7348 8541
1341 3260 3991 5797 7359 8681
1352 3310 4125 5847 7467 8712
1772 3321 4341 5896 7468 8967
1847 3382 4543 6097 7492 9034

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 257956
2nd Prize Rs.7000/- 90389
3rd Prize Rs.3500/-
18573 32088 39645 39848 40818
43014 48221 53783 59620 84668
4th Prize Rs.200/-
1414 1951 2099 2469 2657 3741 4739
6680 7068 8646
5th Prize Rs.100/-
0041 0831 0842 3087 3231 3841 4786
4903 5438 7377
6th Prize Rs.50/-
0277 2059 3232 5267 6992 8109 9341
0508 2068 3287 5334 7108 8239 9519
0620 2096 3364 5427 7193 8351 9525
0621 2169 3570 5515 7201 8458 9681
0687 2201 3583 5883 7216 8576 9703
0749 2212 3634 5942 7271 8623 9781
0775 2294 4007 5957 7304 8734 9903
0996 2634 4543 6049 7353 8766 9928
1013 2739 4577 6150 7375 8860 9977
1027 2797 4623 6339 7572 9035 9994
1038 2810 4741 6384 7591 9075
1073 2834 4941 6396 7650 9099
1135 2840 4964 6662 7718 9175
1193 3080 4970 6694 7814 9199
1353 3176 5226 6843 7894 9218

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:28/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 637295
2nd Prize Rs.7000/- 29922
3rd Prize Rs.3500/-
02714 23603 32414 36163 53595
59769 73196 73554 88703 88959
4th Prize Rs.200/-
0174 3028 3355 4210 4219 6659 7133
8943 9651 9762
5th Prize Rs.100/-
0558 0716 1012 1727 2138 2502 3323
7842 8666 9470
6th Prize Rs.50/-
0019 1316 2296 3161 4265 6839 8803
0226 1402 2349 3240 4610 6949 9008
0381 1467 2496 3527 4840 7083 9039
0478 1587 2543 3624 5021 7206 9045
0516 1609 2692 3704 5193 7232 9225
0519 1670 2695 3709 5196 7409 9338
0542 1671 2737 3747 5229 7526 9375
0694 1683 2776 3791 5615 7541 9426
0741 1713 2821 3847 5702 7805 9643
0757 1797 3039 3848 5789 8021 9733
0846 1835 3056 3870 5817 8065
0901 1840 3059 3963 6280 8095
0929 2164 3107 4012 6519 8181
0985 2195 3125 4135 6635 8201
1113 2257 3126 4204 6697 8403

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 788244
2nd Prize Rs.7000/- 73329
3rd Prize Rs.3500/-
19248 26079 31250 33175 38322
54329 71272 75970 83530 97261
4th Prize Rs.200/-
1197 2407 2424 3255 4397 5171 6173
6276 6281 7713
5th Prize Rs.100/-
1008 3284 5403 5433 5884 7551 7704
8311 8965 9917
6th Prize Rs.50/-
0006 2216 3636 5017 6087 7423 9087
0030 2231 3690 5044 6206 7545 9375
0469 2262 3815 5119 6285 7727 9377
0489 2406 3840 5151 6415 7807 9490
0537 2796 4133 5229 6450 7906 9504
0671 2805 4291 5263 6628 8069 9528
0770 2817 4509 5281 6653 8168 9768
0839 2830 4573 5512 6672 8226 9792
0913 2920 4826 5534 6713 8252 9843
1013 2957 4842 5540 6754 8328 9866
1112 3090 4904 5652 6789 8358
1351 3091 4913 5718 6933 8540
1419 3155 4922 5853 6957 8555
1691 3248 4944 5866 7043 8714
2133 3507 4988 5934 7173 8891

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:28/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 243438
2nd Prize Rs.7000/- 25173
3rd Prize Rs.3500/-
20754 36011 39000 49456 58317
58512 81918 85443 88991 93882
4th Prize Rs.200/-
0016 3659 3740 5637 6464 8240 9019
9368 9513 9862
5th Prize Rs.100/-
0508 0859 1919 3839 4274 4545 6195
6209 7074 9818
6th Prize Rs.50/-
0087 1537 2783 4549 6639 8199 9021
0274 1578 2930 5086 6685 8347 9143
0357 1625 2942 5242 6686 8436 9151
0359 1650 3393 5318 6717 8483 9271
0370 1714 3426 5467 6790 8514 9283
0382 1884 3530 5510 7060 8524 9323
0413 1944 3727 5677 7113 8709 9339
0545 2010 3785 5745 7216 8795 9510
0553 2202 3957 5852 7334 8796 9721
0685 2212 4149 5986 7404 8832 9996
0687 2278 4157 6259 7457 8862
0706 2282 4175 6261 7700 8864
1077 2425 4384 6316 7709 8937
1176 2647 4486 6578 7820 8944
1462 2747 4489 6626 7881 8968

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 836475
2nd Prize Rs.7000/- 53769
3rd Prize Rs.3500/-
01535 02866 20181 20584 27741
40789 47905 67902 76249 82330
4th Prize Rs.200/-
0354 0486 0726 2782 3092 4605 4995
6493 6745 8966
5th Prize Rs.100/-
0099 0418 0629 4919 6404 7571 7722
7874 8986 9545
6th Prize Rs.50/-
0114 1793 2943 4741 6272 7895 8964
0202 1846 2946 4818 6488 7916 9141
0319 1924 3129 4894 6625 7974 9247
0386 1976 3137 5006 6637 8036 9289
0582 2010 3221 5056 6659 8148 9320
0607 2223 3421 5061 6744 8365 9324
0695 2287 3710 5062 6819 8595 9403
0708 2589 3997 5091 6933 8688 9425
0863 2642 4002 5833 6949 8723 9512
1035 2647 4094 5864 7314 8737 9760
1211 2681 4115 6044 7342 8833
1212 2683 4248 6045 7555 8838
1344 2815 4343 6186 7563 8881
1363 2853 4648 6224 7788 8909
1391 2855 4673 6254 7815 8941

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:28/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 436143
2nd Prize Rs.7000/- 69934
3rd Prize Rs.3500/-
14488 25517 36604 47339 58252
69442 71720 82184 82707 93656
4th Prize Rs.200/-
0431 0780 1816 2158 2684 3965 4001
5664 6232 8555
5th Prize Rs.100/-
0751 1484 1753 3605 3639 4414 7195
7975 9022 9258
6th Prize Rs.50/-
0320 1215 3339 4743 6567 7663 8903
0446 1227 3545 4754 6638 7683 8983
0456 1242 3556 4888 6639 7794 9002
0470 1376 3567 4924 6762 7982 9193
0484 1547 3645 5022 6773 7996 9244
0643 1662 3898 5405 6856 7997 9269
0662 2085 3935 5451 6946 8010 9335
0785 2096 3939 5504 6955 8073 9489
0806 2591 4134 5777 7053 8151 9500
0835 2628 4243 5779 7147 8328 9821
0875 2713 4345 5831 7219 8357
1043 2787 4462 5857 7265 8612
1148 2861 4598 6004 7350 8618
1171 3001 4691 6178 7404 8810
1209 3076 4727 6445 7592 8894

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 135519
2nd Prize Rs.7000/- 92516
3rd Prize Rs.3500/-
13720 24689 35337 35873 46654
46895 57979 68489 79620 81397
4th Prize Rs.200/-
1981 1987 3908 4082 4338 4868 6328
6643 7412 8785
5th Prize Rs.100/-
2176 2626 3212 5440 5585 7186 8120
8197 8451 9538
6th Prize Rs.50/-
0241 1550 3114 4408 6073 7756 8896
0308 1587 3158 4479 6090 7866 9026
0421 1614 3370 4488 6174 7896 9140
0577 1637 3372 4599 6175 7991 9160
0636 1719 3422 4782 6276 8178 9441
0664 1725 3435 4919 6299 8267 9600
0827 2084 3441 5290 6382 8292 9651
0855 2163 3442 5348 6506 8412 9706
0999 2504 3527 5404 6565 8443 9707
1048 2535 3569 5436 6682 8502 9745
1118 2561 3670 5506 6715 8507
1135 2576 3970 5629 6975 8663
1427 2622 4170 5745 7117 8692
1497 2906 4346 5999 7271 8752
1545 2907 4384 6032 7435 8769

# 'అమ్మ ఒడి' నిధులు విడుదల

≫ పథకాలను యితర రాష్ట్రాల వారు అమలు చేయుటకు అద్యయనం చేస్తున్నారని, విద్యారంగంలో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందని తెలిపారు. విద్యారంగంలో డిజిటల్ విధానాన్ని అమలుచేస్తూ బైజూస్ కంటెంట్‌తో టాబ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రజల చిరకాలకోరిక మేరకు పార్వతీపురం జిల్లాను ఏర్పాటుచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యఅభివృద్ధికి అమ్మ ఒడి, విద్యాకానుక, నాడు-నేడు, విద్యాదీవెన, వసతిదీవెన వంటి తొమ్మిది పదకాలు ముఖ్యమంత్రి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా సీట్లు లేవని బోర్డులు పెడుతుండటం రాష్ట్రంలో విద్యానాణ్యతకు ప్రామాణికమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యతో ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థలకు పోటీగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు, ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు కావలసిన నాలుగు ప్రోజెక్టులు మంజూరు చేయాలని కోరారు. గుమ్మడిగెడ్డ మినిరిజర్వాయరు, గరుగుబిల్లివద్ద వంతెన, జంజావతి నదిపై ఉల్లభద్ర వద్ద లిఫ్ట్ ఇరిగేషను ప్రోజెక్టు, జీడి పప్పు ప్రోసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన పార్వతీపురం జిల్లా ఏర్పడిందని, ప్రభుత్వ పథకాల అమలుతో జిల్లా అభివృద్ధి సాధిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 85 వేల మంది తల్లులకు 129 కోట్ల రూపాయలు అమ్మఒడి నాలుగవ విడత నిధులు అందజేస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పథకంలో భాగంగా మొదటి విడతలో 486 పాఠశాలలలో 111 కోట్లరూపాయలతో పనులు పూర్తిచేయడం జరిగిందని, రెండవ విడతలో 545 పాఠశాలలలో 145 కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 10వేల మంది విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలు భవిష్యత్ తరాలకు ఫలాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో కె.జి.బి.వి. తొమ్మిదవ తరగతి విద్యార్థి ఎస్. మణీశ్వరి, కురుపాం ఎపి మోడల్ స్కూలు విద్యార్థిని సుచరిత మాట్లాడుతూ తమ పాఠశాలలలో కల్పించిన సదుపాయాలు చాలా బాగున్నాయని, నాడు నేడు పథకం ద్వారా అన్నిరకాల వసతులు కల్పించారని, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఇంగ్లీషుమీడియం ప్రవేశ పెట్టడంతో తాను తెలుగు మీడియం నుండి ఇంగ్లీషు మీడియం నకు మారినట్లు తెలిపారు. జగనన్న విద్యాకానుక ద్వారా అందిస్తున్న వస్తువులు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, పౌష్టికాహారం గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్నారని సంతోషం వ్యక్తంచేసారు. డిజిటల్ విద్యా విధానంలో బైజ్యూస్ ద్వారా పాఠ్యాంశాలు అందిస్తున్నారని, ఇంగ్లీషు మీడియం విద్యావిధానంలో విప్లవం తీసుకువచ్చిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు ద్వారా అందిస్తున్న ప్రోత్సహం తమకు స్పూర్తిదాయకమన్నారు. హెలిపాడ్ నుండి సభావేదిక వద్దకు వచ్చే మార్గంలో ముఖ్యమంత్రికి ప్రజలు పూలతో స్వాగతం పలికారు. రోడ్ షోలో ముఖ్య మంత్రికి స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన తప్పెటగుళ్లు, సవర, కోలాటంనృత్యం, సిరంతాన్ నృత్యం మరియు సభావేదిక వద్ద ఏర్పాటుచేసిన రేలారేలారే, ధింసానృత్యం, శివశ్రీ నృత్య నికేతన్ వారి నాట్య కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి లబ్దిదారులతో ఫోటోదిగిన అనంతరం, జిల్లాకు సాధించిన అవార్డులు, ప్రగతిపై ఏర్పాటుచేసిన ఫోటోఎగ్జిబిషన్‌ను తిలకిం చారు. జాతీయ ఉత్తమపంచాయతీ అవార్డు 2023, పదవతరగతి ఉత్తీర్ణత ఫలితాలు, ప్రాథమిక మౌళిక సదుపాయాల కల్పనలో నీతి ఆయోగ్ మొదటి స్థానం, సాలూరు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2022, ఆయుష్మాన్ ఉత్కృష్ట పురస్కార్ 2022 అవార్డులు, మారుమూల ప్రాంతాలకు మొబైల్ కనెక్టివిటీ, ఆర్ఒ ఎఫ్ఆర్ భూములు అభివృద్ధి గురించి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ముఖ్యమంత్రికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి గుడివాడ అమర్ నాథ్, ఉప ముఖ్యమంత్రి పీడికరాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి, బెల్లాన చంద్రశేఖర్, పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఇంటర్మీడియెట్ విద్య కమిషనరు సౌరభ్ గౌర్, పాఠశాల మౌలిక వసతులు కమిషనరు కె.భాస్కర్, జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసనసభ్యులు విశ్వసరాయి కళావతి, అలజంగి జోగారావు, ఎస్.చినవెంకట అప్పలనాయుడు, బిడ్డుగొండ అప్పలనాయుడు, కంబాల జోగులు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# క్వింటాల్‌కు రూ. 305

≫క్వింటాలుకు 305 రూపాయలుగా నిర్ణయించినట్లు ప్రకటించింది. వీటికితోడు ప్రతి క్వింటాలుకు రూ.3.05చొప్పున ప్రీమియం కేటాయిస్తారు. ఈ మొత్తం రికవరీరేట్ 10.25శాతానికి దాటకుండా ఉంటుంది. చెరకు రైతుల అభ్యున్నతి సంక్షేమం కోసం ఎలాంటి తగ్గింపులు లేకుండా ధరలునిర్ణయించినట్లు మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. చక్కెర మిల్లులు రికవరీ 9.5శాతం తక్కువ ఉంటే రైతులు క్వింటాలుకు 282.125 చొప్పున ధరలు పొందుతారు. గత సీజన్‌లో 275రూపాయలు ఉన్న క్వింటాలుధరను రికవరీ ఆధారంగా ధరలునిర్ణయించారు. క్వింటాలుకు 305రూపాయలుగా ప్రకటించారు. గత సీజన్‌కంటే ఎఫ్ఆర్‌పిని క్వింటాలుకు 5.1శాతం పెరిగింది. అలాగే కేబినెట్ తాజాగా జాతీయస్థాయిలో ఒక రీసెర్చి ఫౌండేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రపంచస్థాయిలో ఇతర దేశాలకు ధీటుగా ఈ ఫౌండేషన్ పనిచేసేవిధంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచార మంత్రి వివరించారు. దేశంలో పరిశోధన అభివృద్ధిరంగాన్ని మరింత విస్తృతపరిచేందుకు కేంద్రం ఈనిర్ణయాన్ని ప్రకటించింది. ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులోప్రవేశపెడతారు. ఇప్పటివరకూ ఉన్న సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చిబోర్డు చట్టం 2008స్థానంలో ఈ బిల్లు అమలుకువస్తుంది. ఈ రీసెర్చి ఫౌండేషన్‌లో 15నుంచి 25 మంది నిష్ణాతులైన పరిశోధకులు, వృత్తినిపుణులు పర్యవేక్షకులుగా ఉంటారని, పాలకవర్గం ప్రధాని అధ్యక్షతన పనిచేస్తుందని కేబినెట్ వివరాలను సమాచార మంత్రి వివరించారు.

## ముస్లిములకు బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త ప్రతినిధి** :ముస్లీం సోదర సోదరీమణులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియచేశారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ... ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోవాలని" సిఎం జగన్ ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికి ఎల్లప్పుడు ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అభిలషించారు.

### వారం - వర్జ్యం

**29-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
ఏకాదశి రా.10-36; స్వాతి మ.01-07
వర్జ్యం సా.06-46 ల 08-23
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కర్కాటకం:** గృహ లాభం. ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి.

**సింహం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** సంతోషంగా గడుస్తుంది. స్త్రీలకు శుభ యోగం. వ్యాపారులకు బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**మీనం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.


- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

29-06Pg3exHMNWJQE:Layout 1 6/29/23 11:55 PM Page 1



# భావితరాలకు ఆదర్శం ప్రవక్తల జీవితం

## నేడు బక్రీద్ పర్వదినం



**శ్రీకాళహస్తి, జూన్ 28 ప్రభాతవార్త:** నేడు పవిత్ర పండుగ బక్రీద్. ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే రెండు పండగల్లో రెండవది బక్రీద్. మక్కాలో బుధవారం బక్రీద్ పండగ సందర్భంగా ఈదుల్ అజ్‌హా ప్రార్థనల్ని కోట్లాది మంది భక్తులు ఆచరించనున్నారు. భారత దేశంలో నేడు బక్రీద్ జరుపుకోనున్నారు. ఇందుకు పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ముస్తాబు అవుతుంది.ఉదయం 7. గంటల నుంచే వివిధ ఈద్‌గాహ్‌లలో ప్రార్థనలకు సన్నాహాలు చేస్తున్నారు. నమాజు ఆచరించి వెళ్లి ఖుర్బానీ ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి ఉదయం 9గంటల లోపల అన్ని ఈద్‌గాహ్‌లలో నమాజులు పూర్తి చేయుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.

**ఖుర్బానీ ప్రాధాన్యత:**

ముస్లిం సోదరులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండగల్లో రెండు ప్రధానమైనవి. ఇందులో 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి జరుపుకునే పండగను రంజాన్ అంటారు. ఇస్లాం మత వ్యాప్తి కోసం దేవుని ఆజ్ఞ కోసం తన కన్నబిడ్డను సైతం తన చేతులతో బలి (ఖుర్బానీ) ఇచ్చిన రోజు బక్రీద్ అంటారు. మానవుడు ఆచరించాల్సిన నాలుగు ధర్మాలను పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించగా ఐదవది అయిన హజ్ సందర్శనం బక్రీద్‌లో ఆచరిస్తారు. 'బక్రీ' అంటే మేక అని ఈద్ అంటే 'పండగ' అని అర్థం. బక్రీద్ అంటే దైవాజ్ఞను పాటించే భక్తులు దేనైనా సమర్పిస్తారు( ఖుర్బానీ )అనటానికి నిదర్శనంగా చెప్పవచ్చు. మానవుని సృష్టించిన దేవుడు ప్రపంచంలో అన్ని విధాల సదుపాయాల్ని కల్పించి వాటిని అనుభవిస్తూ తనను ధ్యానం చేయమని ఆదేశించాడు. ఈ ఆదేశాలను ఆచరించిన ప్రవక్తల జీవితాలను భావి తరాలకు అందించేందుకు పవిత్ర ఖుర్ ఆన్‌లో పలు సంఘటనలను పొందుపరచారు. అలాగే హదీసుల్లో వివరించారు.బక్రీద్ ప్రాధాన్యతకు సంబంధించి ఖురాన్‌లోని అల్ తౌబా 24లో పేర్కొన్నారు. ఇబ్రహీం సొలైఅలా అలాహోసొల్లాం భగవంతుని ఆజ్ఞతో తన కన్న బిడ్డను బలి ఇవ్వటం గమనిస్తే 'త్యాగనిరతి'కి నిదర్శనంగా చెప్పవచ్చు, ఈ పండగ సందర్భంగా జరిపే ప్రార్థనలను 'ఈదుల్ ఆజహ' అని చెబుతారు. పండగలంటే కొత్త బట్టలు ధరించటం, సంతోషంగా గడపడమే కాదు. అన్ని జన్మల్లో కెల్లా అత్యుత్తమమైప మానవ జన్మను ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు తెల్పుకుంటూ, భక్తి ప్రవత్తులతో ఆయన సన్నిధిలో సామూహికంగా మోకరిల్లి తమ జీవితాలను సన్మార్గంలో నడుపుటకు ప్రార్థిస్తూ పునరంకితం చేసుకోవటం అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే పవిత్ర స్థలమైన 'మక్కాలో' హజ్ జరపటం అని చెప్పవచ్చు.

**బక్రీద్ ప్రాధాన్యత ఏమిటి**

బక్రీద్ అంటే మేకను బలి ఇవ్వటం అని చెబుతారు. అయితే ఈ సంఘటన వెనుక సంఘటనలు ఏమిటని పరిశీలిస్తే భగవంతుని ఆజ్ఞ కోసం కన్నబిడ్డలను కూడా నిర్దాక్షిణ్యంగా బలి ఇచ్చే ప్రవక్తలున్నారా? అనే కథనం సాక్ష్యంగా ఉంది.ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం ఖలీలుల్లా భగవంతుని మార్గంలో నడుస్తుండే వారు. అయితే వారి తాత తండ్రులు విగ్రహారాధన చేసే వారు.కానీ ఇబ్రహీం మాత్రం విగ్రహారాధన కూడదనే వారు. భగవంతుడు బావి తరాలకు తమ భక్తుల చరిత్రలను చాటిచెప్పటానికి ఎన్నో పరీక్షలు చేసే వారు. అలాంటి పరీక్షల్లో ఇబ్రహీం ఖలీలుల్లా కూడా ఒకరై ఇస్లాం చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు.ఇబ్రహీం ఖలీలుల్లాను 'దేవుని మిత్రుడనే' పేరు కూడా ఉంది. ఆతన్ని భగవంతుడు పరీక్షించ దలచారు. 80 సంవత్సరాల వయసు్స వరకు ఇబ్రహీం ఖలీలుల్లాకు సంతతి లేదు. తరువాత వారి ప్రార్థనలతో రెండవ భార్య హాజీరాకు ఓ మగసంతానం కల్గింది. ఈ బిడ్డకు వారు ఇస్మాయిల్‌జబీ ఉల్లా అని పేరు పెట్టారు. 80 సంవత్సరాల తరువాత మగసంతానం కల్గటంతో ఇబ్రహీం ఖలీలుల్లా వారి భార్యలు సారా సొల్లే అలాహోసొల్లాం, హాజీరాలు ఎంతో ప్రేమానురాగాలతో చూసుకునే వారు. అయితే దేవుడు ఆయన్ను పరీక్షించదలచి దైవదూత జిబ్రాయిల్ ద్వారా ఓ సందేశాన్ని పంపారు. దాని ప్రకారం 80 సంవత్సరాల తరువాత జన్మించిన చిన్నారిని, పురిటిలో ఉన్న భార్య హాజిరాను నేటి జమ్ జమ్ బావి ఉన్న చోట నాడు మనుషులే కాదు. కనీసం పక్షులు కూడా సంచరించని ఎడారిలో కనీసం నీటి చుక్క కంటికి కనబడని ప్రాంతంలో వదలి పెట్టారు. భార్య హాజీరా తనను ఎందుకు ఇక్కడ వదలి పెడుతున్నారని ప్రశ్నించగా ఇది దైవాజ్ఞ అని ఇబ్రహీం ఖలీలుల్లా సమాధానం చెప్పటం గమనించదగ్గ విషయం. ఆమెతో పాటు ఇష్కఇజా(చర్మపు సంచి)లో ఖర్జూరపు కాయలు,కొంత నీటిని మాత్రమే ఉంచారు. ఎడారిలో ఓ పెద్ద కొండ వెనుక వదలి పెట్టారు. ఆయన ఇచ్చిన ఖర్జూరపు కాయలు, నీరు పూర్తికాగా మంచినీటి కోసం ఆమె పరితపించి పడిన అగచాట్లు వర్ణనాతీతం. ఆ చిన్నారి పాలకోసం ఏడుస్తూ నేలమీద కాలు రువ్వగా వచ్చిన నీటి కొలనే నేడు 'జమ్ జమ్' అంటారు. హాజిరా నీటి కోసం ఆహారం కోసం పరితపించిన ప్రాంతాన్నే 'నేడు హాజ్‌కు వెళ్ళు యాత్రికులు' సంచరించే సఫా, మరువా మైదానాలంటారు.ఈ ప్రాంతాల్లో నేడు హాజ్ యాత్రికులు తప్పని సరిగా (ఫర్జ్) సందర్శిస్తారు.

**దేవుని ఆజ్ఞతో బిడ్డను బలి ఇచ్చిన ప్రవక్త**

తరువాత ఇస్మాయిల్‌జబీ ఉల్లాకు నాలుగుసంవత్సరాల వయస్సు వచ్చింది. రోజుల బిడ్డగా ఉన్నపుడే పరీక్షలను ఎదుర్కొన్న ఆయనకు మరో అగ్నిపరీక్ష ఎదురైంది. తన తండ్రి ఇబ్రాహీం ఖలీలుల్లా ఎంతో ప్రేమగా చూసుకునే వారు.భగవంతుడు మరో సారి తన మిత్రుడు అయిన ఇబ్రాహీం ఖలీలుల్లాకు పరీక్ష పెట్టారు.ఆయన కలలో వరుసగా మూడు రోజులు 'నీకు అత్యంత ప్రీతిపాత్రమైన దానినిత్యజించాలని' వచ్చింది. మొదటి రోజు కలకు పరిహారంగా ఒంటెలను ఖుర్బానీ ఇస్తారు. రెండవ రోజూ అలాగే కల వచ్చింది.60 సురఖ్ (బాగా ఆరోగ్యంగా) ఉన్న ఎరుపు రంగు కల్గిన ఒంటెలను బలిదానం ఇచ్చారు. మూడో రోజు కూడా అలాగే కల వచ్చింది.దాంతో ఖలీలుల్లా ఆలోచనలో పడ్డారు.తనకు ప్రపంచంలో అన్నింటి కన్నా అత్యంత ప్రీతిపాత్రమైనది తన బిడ్డ ఇస్మాయిల్. కాబట్టి దైవాజ్ఞ తన బిడ్డను బలి కోరుతోందని నిర్ణయించుకున్నారు.అయితే కన్నతండ్రి కడుపుతీపి ఆతన్ని కలచి వేస్తున్నా భగవంతుని ఆజ్ఞ పాటించటం తన ధర్మంగా భావించారు. దాంతో తన సతీమణిని ఇస్మాయిల్‌ను తన సే్నహితుని మిలాఖత్( కలపటానికి) కోసం తీసుకెళుతున్నాను చక్కగా అలంకరించాలని సూచిస్తారు. భర్త మాటను జవదాటని హాజిరా ఇస్మాయిల్‌ను ముస్తాబు చేసారు.అయితే'సైతాన్' హాజీరాను, ఇస్మాయిల్‌ను పలుమార్లు రెచ్చగొడుతూ ఇ బ్రహీం భగవంతుని ఆజ్ఞతో బలి ఇవ్వటానికి తీసుకెళుతున్నారని భగ్నపరచుటకు ప్రయత్నించినా ఫలించలేదు. ఆ చిన్నారి ఇస్మాయిల్‌ను సైతాన్ నిన్ను మీ తండ్రి భగవంతుని ఆజ్ఞతో బలి ఇవ్వటానికి తీసుకెళుతున్నారన్నపుడు దేవుని ఆజ్ఞను పాటించటం కన్నా తనకు ఏం కావాలని ప్రశ్నించటం గమనించదగ్గ విషయం. ఇబ్రహీం చేతిలో తాడు(రోప్) కత్తి కళ్ళ నుంచి నీరు పెల్లుబుతుండగా గుండె నిండా విషాదంతో మైదానంలోకి తీసుకెళ్ళారు. అయితే తండ్రి తనను బలి ఇచ్చే టప్పుడు ఆయన చేతులు వణుతాయని తాను గిల గిల్లాడే సమయంలో ఓర్చుకోలేరు కాబట్టి తండ్రీ! నన్ను బలి ఇచ్చేటప్పుడు మీరు కళ్ళకు గంతలు కట్టుకోండి. నా కాళ్ళు చేతులు కట్టిపడేయండి, తనన్ను బోర్లా పడుకోబెట్టండి అని సూచించటం ఆ తండ్రి గుండెల్ని పిండివేసింది. ఆ తండ్రి కొడుకుల త్యాగనిరతి భావితరాలకు మార్గదర్శకంగా మారింది. అయితే బలి ఇచ్చే సమయంలో కత్తి తెగకపోవటం ఇబ్రాహీం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటం కత్తి నుంచి అశరీర వాణి 'ఇబ్రహీం నేను నీ ఆజ్ఞను పాటించాలా? దేవుని ఆజ్ఞను పాటించాలా? అని' ప్రశ్నించటం సత్యసంధతకు నిదర్శనంగా నిలిచింది. దేవుడు తన మిత్రుని దైవాజ్ఞ పాలనను మెచ్చి జిబ్రాయిల్ ద్వారా స్వర్గం నుంచి ఓ దుంబా( మంచి జాతి పొట్టేలు లాంటిది)ను పంపటం కత్తి దాని మెడమీద తెగటం జరిగింది. దీనినే ఖుర్బానీ అంటారు. ఈ సంఘటనకు నిదర్శనంగా నేడు 'బక్రీద్' పండగను జరుపుకుంటున్నారు.

**హాజ్ యాత్ర**

దైవప్రవక్త ఇబ్రాహీం ఖలీలుల్లా, ఆయన కుమారుడు కలసి నిర్మించిన నగరమే 'మక్కా'. అక్కడ దైవప్రార్థనకు నిర్ధారించిన స్థలమే కాబా. ప్రపంచంలోని కోట్లాది మంది ముస్లింలు బక్రీద్ సందర్భంగా దర్శించుకునే,నిర్వహించే హాజ్ యాత్ర. గతంలో హాజ్ యాత్రను ఎంతో వ్యవప్రయాసలతో నిర్వహించేవారు. కానీ నేడు సునాయాశంగా మారింది. రవాణా సదుపాయాలు పెరిగాయి. మన దేశం నుంచి కూడా హాజ్ యాత్రకు వెళ్లటానికి ప్రభుత్వాలు పలు వెసులుబాట్లు కల్పిస్తున్నారు.



## జులై 3న పెదజీయర్ స్వామి

# చాతుర్మాస్యదీక్ష సంకల్పం

**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల వంశపారంపర్య ఆచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం హెచ్‌హెచ్ పెద్ద జీయర్‌స్వామి చాతుర్మాస దీక్ష సంకల్పం జులై 3న నిర్వహిస్తారు. హైందవ సనాతన వైదిక ధర్మంలో ఈ చాతుర్మాస దీక్షలకు ఎంతోప్రాముఖ్యత ఉంది. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్యపురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను లోకకల్యాణార్థం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా పెద్దజీయర్‌స్వామి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం అత్యంత వైభవంగాచేపడతారు. వ్యాసపూర్ణిమ మరుసటిరోజు నుండి ఈ చాతుర్మాసదీక్ష సంకల్పం చేయడం విశేషం.

తిరుమల క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ముందుగా పెద్దజీయంగారు తిరుమలలో బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న జీయంగారు మఠంనుంచి చిన్నజీయంగారు శిష్య బృందంతో కలసి ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, స్వామిపుష్కరిణి దర్శించిన అనంతరం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయానికి విచ్చేస్తారు.

ఇక్కడ ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా పెద్దజీయంగారు,చిన్నజీయంగారు శిష్యులను ఆహ్వానిస్తారు. జీయంగార్లు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తరువాత రంగనాయకుల మండపంలో పెద్ద జీయర్‌కి మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్నజీయర్‌కి నూలు చాటువస్త్రాన్ని బహుకరిస్తారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేస్తారు. ఈ శాస్త్రోక్త కార్యక్రమంతో చాతుర్మాసదీక్ష ప్రారంభిస్తారు.

## రేపటి నుంచి తిరుపతి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో రేపటినుంచి జులై 2వతేదీ వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఈ పవిత్రోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక ఏవైనా దోషాలు జరిగినా, ఆలయ పవిత్రతకు ఎలాంటిలోపం రానీయకుండా శైవాగమ శాస్త్రం ప్రకారం ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. జూన్ 30వతేదీ శుక్రవారం మొదటిరోజు ఉదయం ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ,హోమం, పవిత్రప్రతిష్ట నిర్వహిస్తారు. రెండవరోజు జులై 1వతేదీ శనివారం ఉదయం పవిత్రసమర్పణ, సాయంత్రం యాగశాలలో పూజ,హోమం చేపడతారు. జులై 2న ఆదివారం ఉదయం మహాపూర్ణాహుతి, కలశోధ్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు, విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వాములకు ఏకాంతంగా ఆస్థానం నిర్వహిస్తారు.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం



**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రసిద్ధ అంబేద్కరిస్టు,బహుజన సాహిత్య ఉద్యమకర్త కుసుమ ధర్మన్న స్మారక పురస్కారం విజయవాడకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, సాహిత్యవేత్త కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ)కి లభించింది.తొలి అంబేద్కరిస్టు కవిగా కుసుమ ధర్మన్న ప్రసిద్దులు,"మా కొద్దీ నల్ల దొరతనం" అంటూ నినాదం చేసారు.ఆయనపేరిట ఆయన మనవరాలు డాక్టర్ రాధా కుసమ హైదారాబాద్‌లో ఏర్పాటు చేసి కళాపీఠం ప్రతి ఏటా కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారాలు అందిస్తోంది.ఈ అవార్డును అందుకోనున్న కలిమిశ్రీ ఆధునీక తెలుగు సాహిత్యంలో ప్రసిద్దులు, మంచి కార్టూనిస్టగాను గుర్తింపు పొందారు.నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా, నవమల్లెతీగ సామాజిక సాంస్కృతిక, సాహిత్య పత్రికల ద్వారా ఆయన సాహిత్య,కళా సేవను అందిస్తున్నారు.రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పలు సాహిత్య కార్యక్రమాలు, కవి సమ్మేళనాలను నిర్వహించారు.కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం కింద కలిమిశ్రీకి రూ.11,116ల నగదుతో పాటు జ్ఞాపిక, శాలువాతో సత్కారం చేస్తారు.జూలై16న విజయవాడలో జరిగే ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవా పురస్కారం అందజేస్తారు.

## ఎసిబికి పట్టుబడిన చందర్లపాడు వీఆర్వో



**చందర్లపాడు (విజయవాడ), జూన్28,ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడుకు చెందిన వీఆర్వో వడ్లమూడి వెంకట నరసింహారావు రూ.నాలుగు వేలు లంచాన్ని కక్షిదారుడునుంచి తీసుకుంటూ బుధవారం ఎసిబికి పట్టుబడ్డాడు. చందర్లపాడుకు చెందిన పాపోలు శ్రీనివాసరావు విజయవాడ కరెన్సీనగర్‌లో నివాశముంటున్నారు. ఆయన తన స్వగ్రామంలో 8సెంట్లు భూమి ఉంది. ఖాళీగా ఉన్న ఈ స్థలంకు సంబంధించి స్వాధీనం కోసం ప్రాసెసింగ్ చర్యలు కోసం వీఆర్వో వెంకట నరసింహారావు అలియాస్ వాసును ఆశ్రయించారు. తనకు ఈ పనిచేసి పెడితే రూ.13000 ఇవ్వాలని వాసు డిమాండ్ చేసాడు.అడ్వాన్సుగా రూ.4వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.దాంతో పాపాలో శ్రీనివాసరావు ఎసిబి 14400 కాల్ సెంటర్, ఎసిబి యాప్ ద్వారా అవినీతి నిరోధకశాఖాధికారులకు ఫిర్యాదు చేసారు ఇది గమనించిన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు,.ఆయన సూచనలను అనుసరించి ఈ రోజు శ్రీనివాసరావు వీఆర్వో వాసుకు లంచం ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్‌హెండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబికి పట్టుబడిన వీఆర్వో వాసుపై గతంలోను పలు అవినీతి ఆరోపణలున్నాయి.

## విచక్షణారహితంగా ఇద్దరు కుమారులపై తండ్రి కత్తితో దాడి

**శ్రీకాకుళం, జూన్ 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలో ఓ దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. భార్యపై ఉన్న అనుమానంతో కుటుంబం మొత్తాన్నే హతమార్చాలని అనుకున్నాడో వ్యక్తి. ఈ క్రమంలో తన ఇద్దరు కుమారులపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో పెద్దకుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా రెండో కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందిన వెంటనే ఈఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం కుప్పిలికి చెందిన కుప్పయ్య అనే వ్యక్తికి భార్య హారమ్మపై ఉన్న అనుమానంతో ఏడాదిగా ఆమెను వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో పాటు భార్య తప్పు చేసేందుకు తన కుటుంబ సభ్యులే సహకరిస్తున్నారన్న అనుమానంతో కుటుంబ సభ్యులందరినీ హతమార్చాలని పథకం వేశాడు. అతడి ఇద్దరుకుమారులు వేరే జిల్లాలో ఉపాధి పనులు నిమిత్తం వెళ్లి ఇటీవలే గ్రామదేవత పండగ కోసం కుప్పిలి వచ్చారు. అందరూ ఒకేచోట ఉండడంతో ఇదే అదనుగా భావించిన కుప్పయ్య మంగళవారం రాత్రి ఇంటిలో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో మొదట తన పెద్దకుమారుడు కొంద్రు తాతారావు (26)పై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తాతారావు అక్కడికక్కడే మృతి చెందాడు అనంతరం మరో కుమారుడు కామరాజుపై దాడి చేయగా తీవ్ర గాయాలతో అతడు ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ ఘటనలో భార్య హారమ్మ, కుమార్తె లక్ష్మి తప్పించుకుని తమ ప్రాణాలను కాపాడుకున్నారు.

# ఎఎన్‌యులో ఆన్‌లైన్ సేవలు

## సర్టిఫికెట్‌ల కోసం ఇ-సర్వీస్‌ను ప్రారంభించిన విసి



ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్న విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్28, ప్రభాతవార్త:** వర్సిటీలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఆన్‌లైన్ సేవలను అందించే ఉద్దేశ్యంతో బుధవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఈ-సర్వీసెస్‌ను ప్రారంభించారు. వర్సిటీ ఏర్పాటుచేసినప్పటి నుంచి నేటి వరకు విద్యార్థులకు సంబందించిన అన్ని సర్టిఫికెట్‌లకు వర్సిటీకి రాకుండానే పొందే అవకాశం కల్పించింది. www.anue-services.in ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిపికెట్‌లను వారికి పంపుతారు. సర్టిఫికెట్‌లను సంబందిచిన వివరాలను మొబైల్, కంప్యూటర్, ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సంబందింత సర్టిఫికెట్‌కు నిర్ణయించిన ఫీజులను ఆన్‌లైన్ ద్వారా క్రెడిట్, డెబిట్, నెట్‌బ్యాకింగ్, యూపిఏ ద్వారా చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలి. సర్టిఫికెట్‌లను రెండు విధాలుగా ఫీజులు చెల్లించుకోవచ్చు. సాధారణ విధానంలో ఫీజు దరఖాస్తు చేసుకుంటే 20రోజులలో, తత్కాల్ ద్వారా ఫీజు చెల్లిస్తే 3రోజులలో అభ్యర్థులు సూచించిన చిరునామాకు సర్టిఫకెట్‌లు పోస్ట్ చేయడం జరుగుతుంది. రెగ్యులర్ విధానంలో చదివిన విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, సిఇ బి.నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, వికాస అధ్యక్షుడు టి.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడికి హైకోర్టులో స్వల్ప ఊరట

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణకు రాష్ట్ర హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి నిచ్చింది. జూలై7వ తేదిలోఆ సూర్యనారాయణ బెయిట్ పిటిషన్‌పై విచారణ జరిపి నిర్ణయం చెప్పాలని ఏసీబీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది.ఈ సందర్భంలో విజయవాడ ఎసిబి కోర్టు ఉత్తర్వులు వెలువడే వరకు పిటిషనర్‌పై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది.ఈ కేసు విచారాణాధికార పరిధి తమకు లేదంటునే, కేసు లోతుల్లోకి వెళ్ళాల్సిన అవసరముందని హైకోర్టు కింది కోర్టును ప్రశ్నించింది.ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ 12వ ఏడిజే/6వ అదనపు ఎంఎస్‌జే కోర్టు జూన్15న ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేస్తా్తమని హైకోర్టు వ్యాఖ్యానించింది.

ఎసిబి కోర్టు తాజా విచారణ జరిపి బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని కోరింది. ముందస్తు బెయిల్ పిటిషన్ కింద కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.దీంతో ఈ కేసులో ఏసీబీ కోర్టులో సూర్యనారాయణ పిటిషన్ వేసుకోవచ్చు.

# 'ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ సమ్మిట్' పేరుతో లైవ్‌సర్జరీలు

## బర్డ్ ఆస్పత్రి చరిత్రలో నూతన అధ్యాయం



**తిరుమల,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య హబ్‌గా రూపుదిద్దుకుంటున్న తిరుపతి నగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని బర్డ్ ఆస్పత్రి చరిత్రలోనే నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. ఈనెల 30వతేదీ నుండి జులై 2వతేదీ వరకు మూడురోజులపాటు "ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ సమ్మిట్"పేరుతో లైవ్‌సర్జరీలు నిర్వహించే కార్యక్రమం చేపడుతోంది. టిటిడి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి సంబంధించి దేశంలోని 200మంది పైగా ఆర్థో వైద్యులు హాజరవుతున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని బర్డ్ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రాచపల్లిరెడ్డప్పరెడ్డి తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో గత నాలుగు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రోగులకు అత్యాధునిక వైద్యసదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించడానికి కోట్లరూపాయల ఖర్చుతో ఆధునిక స్కానర్లు, ఎక్స్‌రేమిషన్లు, సిటి స్కానర్లువంటి అనేక యంత్రాలను ఏర్పాటుచేశారు. రోగులకు అందుబాటులో బ్లడ్‌బ్యాంకు ఆధునీకరించారు. బర్డ్ఆస్పత్రికి వచ్చే రోగులకే కాకుండా బయటి ఆస్పత్రుల్లో వైద్యం పొందుతున్న రోగులకు కూడా తక్కువ ఖర్చుకే సిటి, ఎక్స్‌రే, రక్తపరీక్షలుచేసే సదుపాయం అందుబాటు లోకి తెచ్చారు. బర్డ్‌లో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు రీతిలో సౌకర్యాలు, పేదలకు ఉచితంగా సర్జరీలు చేస్తూనే నగదు చెల్లించి సర్జరీలు చేయించుకునే సామర్థ్యం ఉన్నవారికి తక్కువ ధరకే మోకీలు మార్పిడి, ఇతర ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

**లైవ్‌సర్జరీల ప్రాధాన్యత**

తిరుపతిలోని బర్డ్ఆస్పత్రిలో ప్రపంచస్థాయి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని బర్డ్ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రాచపల్లిరెడ్డప్పరెడ్డి చెప్పారు. దేశంలోని ప్రముఖ వైద్యులు ఇక్కడకు వచ్చి శస్త్రచికిత్సలు చేస్తున్నారు.

ఇక్కడ జరుగుతున్న అరుదైన, క్లిష్టమైన ఆపరేషన్లను ఆస్పత్రి వైద్యులతో బాటు దేశంలోని ఆర్థోవైద్యులు చూసి అవగాహన పెంచుకోవడానికి మూడురోజుల సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ 20ఆర్థోవైద్యనిపుణులు లైవ్‌లో సర్జరీలు చేస్తారు. సర్జరీలకు సంబంధించి ఇంకా తమకు తెలియని విషయాలను సర్జరీ చేస్తున్న ప్రముఖ వైద్యులను అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. వైద్యులు నుండి వచ్చిన స్పందనతో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించేలా బర్డ్‌ట్రస్ట్ నిర్ణయించింది. డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ పర్యవేక్షణలో సమ్మిట్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. తిరుపతిలోని ఫార్చ్యూన్ గ్రాండ్‌రిడ్జిహోటల్‌లో ఈనెల 30న శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి ప్రారంభిస్తారు.

# అమరావతి ప్రాంతంలో పేదల ఇళ్ల నిర్మాణానికి

# జులై8న సిఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఆర్డీఏ పరిధిలోని అమరావతిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో గృహ నిర్మాణాలకు సిఎం జగన్ జూలై8న శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు.అమరావతి ప్రాంతంలో పంపిణీ చేసిన సెంటు స్థలాలకు సంబంధించిన లేఅవుట్లల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రెవెన్యూ, గృహనిర్మాణ శాఖాధికారులు సమన్వయం చేసుకుంటున్నారు.మూడో ఆప్షన్ కింద నిర్మించే గృహాలను కాంట్రాక్టర్లుకు మ్యాపింగ్ చేసి ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లబ్దిదారులు వెంటనే బ్యాంకు ఖాతాలు తెరిచేలా చూడాలని అధికారులు లబ్దిదారులకు ఇప్పటికే సూచించారు. సర్వేకోడ్ జనరేట్ చేసిన లబ్దిదారులకు వెంటనే బ్యాంకు ఖాతాలు తెరిచేలా చూడాలని సూచించారు. సర్వేకోడ్ జనరేట్ చేసిన లబ్దిదారులకు ప్లాట్‌లను జియోట్యాగింగ్ చేయాలని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేసారు.లేఔట్‌లలో ఇళ్ల నిర్మాణాలకు నీటి సౌకర్యం, విద్యుత్తు, ఇతర మౌలిక వసతులు కల్పించాలన్నారు.జగనన్న పేరిట ఏర్పాటు చేసే ఈ కాలనీల్లో భూగర్భ మురుగనీటి పారుదల వ్యవస్థ, రక్షిత మంచినీటి వ్యవస్థతో పాటు వైద్యం,విద్యా సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

వార్త

పరాజయం పొందిన సైన్యానికుండే బాధల్లో సగం బాధలు విజేతలకు కూడా ఉంటాయి.

- అనామిక

# మాటల్లోనే గిరిజనాభివృద్ధి!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశ వ్యాప్తంగా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాదిమంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి గడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి, భారత్‌లో లక్షలాదిమంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారినపడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్ విటమిన్ 'ఏ' లోపంతో కంటిచూపు మందగిస్తున్నదనేవార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు మానవుడి దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడంలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నోఉన్నాయి. వేదికలెక్కి ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఓట్ల కోసం పాకులాడుతున్నారే తప్ప చిత్తశుద్ధి కన్పించడం లేదనే ఆరోపణలు కొట్టివేయలేం. ఎండాకాలంపోయి వర్షాకాలం ఆరంభ మయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైపోయింది. ఇటీవల కరోనా తర్వాత ఆరోగ్యపరంగా పరిస్థితులు మరింత విషమించాయి. కరోనాకు గురై బయటపడిన ఆ ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేని వేలాది మంది గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇతర విష యాలు ఎలావున్నా ఆదివాసుల విషయంలో వైద్యసేవ లను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయాల్లో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో ఇప్పటికీ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. వాస్తవంగా చూస్తే 1970లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలన పడి ఉన్న హైమండస్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు అభివృద్ధి చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మించారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను కూడా నియమించారు.కానీ వారిని అక్కడికి పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకం కావడంతో రోగాలు తగ్గక విశ్వాసం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యంవైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని పాడుచేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా వారి సమస్యలపై చర్చ జరుగు తున్నది. భారత్‌లో దాదాపు ఏడు వందలకుపైగా గిరిజన తెగలు ఉన్నట్లు 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలోని పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని అధ్యయనం చేయడానికికేంద్రం తొమ్మిదేళ్ల క్రితం గ్రామీణ ఆరోగ్యరంగం నిపుణులు డాక్టర్ అభయ్ బంగ్ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ దేశ వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి 2018లో ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసుల్లో 30శాతం ఆదివాసుల ప్రాంతాల్లోనే వెలుగు చూస్తున్నాయని ప్రతి నలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధ పడుతున్నారని వెల్లడించింది. పొగాకును ఎక్కువగా వినియోగించడం వల్ల క్షయవ్యాధి బారినపడుతున్న విషయాన్ని కూడా ఆ నివేదిక బయట పెట్టింది. 2022 లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సెప్టెంబరు నెలను 'పోషణ్ మాసం'గా ప్రకటించారు. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ప్రజలంతా పాలుపంచుకోవా లని పిలుపు నిచ్చారు. అయినా అది గిరిజన ప్రాంతాల్లో పెద్దగా అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడమేకాక గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహార లోపం, కుటుంబ నియంత్రణ, ఆరోగ్య సమస్యలు లాంటి వాటిపై అవగాహన పెంపు తదితర ఎన్నో సూచనలను అభయ్ బంగ్ కమిటీ ప్రతిపాదించింది. ఐదేళ్లు కావస్తున్నా అవి త్రికరణ శుద్ధిగా అమలు చేసే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ఎత్తులు, పైఎత్తులు, వ్యూహాలు ప్రతివ్యూహాలు మాని రాజకీయాలకు అతీతంగా వారికి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

దేనిని విశ్వసించాలి, దేనిని కోరాలి, దేనిని విధిగా నిర్వహించాలన్న మూడు విషయాలను ముక్తి సాధకుడు ముఖ్యంగా తెలుసుకోవాలి.



థామస్ అక్వినాస్

ఇద్దరితో గాని, ముగ్గురితో గాని యదార్థాన్ని గురించి ధైర్యంగా చెప్పలేనివారు బానిసల వంటివారు.



లోవెల్

## ప్రజావాక్కు



### మణిపూర్ సమస్య తీరేదెప్పుడు?

**మణిపూర్‌లో** నిత్యావసరాల ధరలుఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకుతోడు అక్కడ అల్లర్లవల్ల ప్రజలు వీధుల్లోకిరాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజా ప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. వారికి నచ్చచెప్పేందుకు స్థానిక నాయకత్వం ముందుకు రావడంలేదు.కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లోపాల్గొంటున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి. ముఖ్యంగా నిత్యావసర వస్తువులను కేంద్రం ఇతర ప్రాంతాల నుంచి మణిపూర్‌కి తరలించిస్థానికులకు అందుబాటులో ఉంచితే కొంతైనా ఉపశమనం లభిస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నైతిక విలువలు పతనం

**చంద్రబాబునాయుడు** వాజ్‌పేయి,నరేంద్రమోడీలతో స్నేహంగా ఉండటం వల్ల ఎన్నికలలో గెలిచి రెండుసార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. ప్రత్యేకహోదా ఇవ్వలేదనే కారణంతో బిజెపితో తెగతెంపులుచేసుకున్నారు.నరేంద్రమోడీని నోటికొచ్చినట్టు తిట్టిపోశారు. తరువాత కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో కొంతకాలంపాటు మౌనంగా ఉండిపోయారు. ఈ మధ్య నరేంద్రమోడీని పల్లెత్తుమాట అనటంలేదు.సందర్భం వచ్చినప్పుడల్లా పొగుడుతున్నారు. ఇలాంటిపనులవల్లనే చంద్రబాబుకు అవకాశవాదిఅని పేరు వచ్చింది.

-మిథునం, హైదరాబాద్

### ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

**తెలంగాణలో** కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే. కొంచెం ఆలోచన చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలుసైతం ఈపోస్టులు ఎప్పటినుంచిఖాళీగా ఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### ప్రజల సొమ్ము దుర్వినియోగం!

**జగనన్న** సురక్ష పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మరో భ్రమల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎప్పుడో నాలుగుసంవత్సరాల నాడు రాష్ట్ర అసెంబ్లీలో మహిళల రక్షణ కోసం దిశ బిల్లు తీసుకువచ్చారు.అప్పుడు తామేదో పెద్దఘనకార్యం చేసినట్టు ఊదరగొట్టారు. ఆ బిల్లు ఇంతవరకు చట్టరూపం దాల్చలేదు. ఇలా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏదో ఒక కార్యక్రమం తీసుకోవడం,పత్రికల్లో భారీ ప్రకటనలు, ముఖ్యమంత్రిని ఒక గాంధీ మహాత్మునిగా, అంబేద్కర్‌గానో మంత్రులు కీర్తించే భజన కార్యక్రమంపకడ్బందీగా కొనసాగిస్తున్నారు. సన్నబియ్యం, నాడు-నేడు,ఫ్యామిలీ డాక్టర్,జగనన్నకు చెబుదాం ఇలా చెప్పుకుంటూపోతే పెద్దగ్రంథమే అవుతుంది.వాస్తవానికి గ్రామసచివాలయాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అందుతున్న ఫిర్యాదుల్లో నామమాత్రంగా కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నాయకత్వం అంటే..

**ఇతరుల** బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటినాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేనిచాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయే వారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి,హోదా కావాలి.బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం.ఆలోచనల్లో దార్శనీకతమాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు. నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### హింసావాదం పనికిరాదు

**ఇటీవల** కాలంలో మనదేశంలో హింసావాదం పెరిగిపోతుంది.దీనికి కారణం చలన చిత్రాలు యూట్యూబ్‌లు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కొన్ని హత్యలు భయంకరంగా ఉన్నాయి.ఒక యువతిని చంపిముక్కలు ముక్కలుగా నరికి అక్కడక్కడ వెదజల్లడం, శవాలను నరికి ఫ్రిజ్‌ల్లో ఉంచడం ఇటువంటి నేరాలు చూస్తుంటే మనం ఎక్కడ ఉన్నాం. ఇండియాలోనా లేక విదేశాలలోనా?మనదేశంలో హింసావాదం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అధ్యాపకుల కొరతను అధిగమించలేరా?

*విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీ యం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొ రేట్ అనుకూల విద్యావిధానాలు అవలంభించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలి తంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది.*

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

రాష్ట్రంలో ఈసారి పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌తోపాటు నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ కూడా అందచేయాలన్న ప్రభుత్వ నిర్ణయం అమలుకు ముమ్మర కసరత్తు జరుగుతుంది. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రణాళికను రూపొందించిన అధికారులు 200 పేజీల నాణ్యమైన నోట్ బుక్స్, వర్క్‌బుక్స్‌ను సిద్ధం చేస్తున్నారు. గోల్కొండ బ్రాండ్‌తో కూడిన ఈ పుస్తకాలు 'మన ఊరు- మనబడి' 'థీం' అట్టలను కలిగి ఉంటాయి. ప్రాథమిక తరగతుల్లోని 11.27 లక్షల మంది విద్యార్థులకు మూడు చొప్పున మొత్తం 33.82 లక్షల వరకు బుక్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.34.70 కోట్లు వెచ్చించింది. ఆరు నుంచి ఇంటర్ వరకు అభ్యసిస్తున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు అవసరాన్నిబట్టి ఆరు నుంచి పన్నెండు చొప్పున 1.17 కోట్ల నోట్‌బుక్స్‌ను పంపిణీ చేసేందుకు రూ.56.24 కోట్లు ఖర్చు చేయనున్నది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలతోపాటు కేజీ బివిలు, మోడల్ స్కూళ్లు, అర్బన్ రెసిడెన్షియల్ సెంటర్లు, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అందచేయనున్న ఈపుస్తకాలను తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేట్ ద్వారా సేకరిస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులు తొలిసారిగా ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలను దృష్టిలోఉంచుకొని ఈనిర్ణయాన్ని ప్రభుత్వంఅమలు పరుస్తుంది. ఇందుకోసం మొత్తం 90.94 కోట్లు ఖర్చుచేస్తున్నారు. దీంతో అడ్మిషన్లు పెరుగుతాయని విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 'టీశాట్' మరో ముందడుగు వేసింది. తన సేవలను విశ్వవిద్యాలయాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇప్పటికే పాఠశాల, కళాశాల, సాంకేతిక వృత్తి నైపుణ్యం విద్యలకు సంబంధించిన పాఠ్యాంశాలను టీశాట్ ప్రసారం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా యూనివర్సిటీ పాఠ్యాంశాల ప్రసారానికి సిద్ధమైంది. ఈ మేరకు టీశాట్ రాష్ట్రంలోని కాకతీయ యూనివర్సిటీ మీడియా ప్రొడక్షన్ సెంటర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కాకతీయ యూనివర్సిటీ పాఠ్యాంశాల వీడియోలను టీశాట్ నెట్‌వర్క్ ఛానళ్ల విద్యారంగ నిపుణులతో ప్రసారం చేయనున్నారు. దీని ద్వారా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని 473 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు 1,00,835 యూజీ, 16,190 పిజీ కోర్సుల విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. అలాగే ఉస్మానియా పరిధిలోని 720 అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులకు పాఠ్యాంశాలు అందిస్తామని తెలంగాణ విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఏ నాగరిక సమాజమైనా సమగ్రమైన, నిరంతర అభివృద్ధి సాధించాలి అంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలి.తద్వారా సామాజిక అవసరాలు నెరవేరుతాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు తెలంగాణ ప్రాంతంలో విద్యపై వివక్షత చూపించారు. రాష్ట్రాన్ని అనేక పోరాటాల తరువాత సాధించుకుంటే విద్యా ఉపాధి రంగాలలో సత్వర అభివృద్ధి సాధించుకోవచ్చని ఉద్యమ కాలంలో ప్రజలు ఆకాంక్షించారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉద్యమ సమయంలో కేజీ టూ పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని పలు వేదికలపై ఉపన్యాసాలతో కెసిఆర్ చెప్పారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రమాణం కూడా చేశారు. రాష్ట్రాన్ని సాధిస్తే నిర్జీవమైన ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతానని, సామాజికంగా కుల, మత, ఆర్థిక అంతరాలు లేని 'కామన్ స్కూల్' విధానాన్ని అమలు చేస్తానని ప్రకటించాడు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించాడు. విద్యారంగంలోని అన్ని ఖాళీలను



లెక్కతీసి ఎప్పటికప్పుడు శాశ్వత పద్ధతిలో అన్నిరకాల టీచర్ల ఉద్యోగాల భర్తీ చేపడతామని, కొరతలు లేని నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. రాష్ట్రం మొత్తం టీచర్లకు కామన్ సర్వీస్ రూల్స్ సమస్యను ఒకే ఒక రోజులో పరిష్కరిస్తామని హామీకూడా ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ హామీల్లో ఒక్కటికూడా నెరవేరలేదు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది ఏళ్లలో కేవలం ఒకే ఒక్కసారి డీఎస్సీ నిర్వహించి ఏడున్నర వేల టీచర్ పోస్టులను మాత్రమే భర్తీ చేయడం జరిగింది. ప్రస్తుతం ఇంకా 20వేలపోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు నియామకాలు చేపట్టింది లేదు. పోయిన సంవత్సరం డీఎస్సీ వేస్తామని ప్రకటించి జూన్ 22న టెట్ పరీక్ష నిర్వహించారు. సంవత్సరం దాటినా డీఎస్సీ ఊసు ఎత్తడం లేదు. కామన్ సర్వీస్ రూల్స్ స్థానంలో వివాదాస్పద కొత్తసర్వీస్ రూల్స్ ఉత్తర్వులు తెచ్చింది. దానితో మరిన్ని కొత్త సమస్యలు తలెత్తాయి. మరికొన్ని కోర్టు కేసుల్లో ఇరుక్కున్నాయి. టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా విద్యావలంటీర్లను సకాలంలో నియమించేవారు. రాష్ట్రంలో 2020-21 విద్యాసంవత్సరంలో అనేక టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నా ప్రభుత్వం ఆ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుంది. దీనికితోడు కొవిడ్-19 అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 1.20 లక్షల మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఆ నిష్పత్తిలో తాత్కాలికంగా విద్యా వలంటీర్లను నియమించాలి. కానీ ప్రభుత్వం చేసిన మరో పొరపాటు ఏమిటంటే గతంలో పనిచేసిన 15వేల మంది విద్యావలంటీర్లను ఉన్నపళంగా తొలగించింది. పైగా ఈ తొమ్మిదేళ్లలో నాలుగు వేలకుపైగా స్కూళ్లను వివిధ కారణాలను చూపి మూసివేసింది. సుమారు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి కేవలం నాలుగు లక్షలమందికి గురుకుల విద్యను అందించి తెలంగాణ ప్రభుత్వం బడాయికి పోతుంది. ప్రభుత్వం గురుకులాల ద్వారా మొత్తం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చేసే ప్రచారంలో ఎంతమాత్రం సత్యంలేదు. రాష్ట్రంలో 60 లక్షల విద్యార్థులు పాఠశాల స్థాయిలో నమోదు అవుతూ ఉండగావారిలో సుమారు 30 లక్షల 50వేలు ప్రైవేట్ పాఠశాలల్లో, 29 లక్షల 50వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. అలాగే వివిధ పేర్లతో నడుస్తున్న 1002 ప్రభుత్వ గురుకుల పాఠశాలలో కేవలం నాలుగున్నర లక్షల మంది మాత్రమే విద్యను పొందుతున్నారు. 2022 జనవరిలో 'మన ఊరు-మనబడి', 'మనబస్తీ- మనబడి' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశ కింద 9,123 పాఠశాలల్లో వివిధ అధునాతన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కానీ ఇది కూడా పూర్తిగా ముందుకు పడలేదు. మధ్యాహ్నభోజన కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి ఆలస్యం చేయడం వల్ల, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు అప్పుల పాలై వంటచేయడానికి ముందుకు రావడం లేదు.ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థలో పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 407 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొత్తం 5,800 అధ్యాపక పోస్టులు ఉంటే అందులో కేవలం 750మంది మాత్రమే రెగ్యులర్ అధ్యాపకులు పనిచేస్తున్నారు. మిగతా 5100 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని కాంట్రాక్ట్ అధ్యాపకులతో, అవుట్‌సోర్సింగ్ అధ్యాపకులతో గంటల ప్రాతిపదికన అధ్యాపకుల చేత పాఠాలు చెప్పిస్తున్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిధుల కొరతతో సతమతం అవుతున్నది. ఉన్నత విద్య కోసం 2023 బడ్జెట్లో కేటాయించింది 3,001 కోట్లు మాత్రమే. అంటే మొత్తం బడ్జెట్లో ఒక శాతం మాత్రమే. ఇది యూనివర్సిటీల నిర్వహణా ఖర్చులకు ఎంతమాత్రం సరిపోదు. సంపన్న రాష్ట్రంగా దేశంలోనే నెంబర్‌వన్‌గా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు 10 శాతం కూడా దాటకపోవడం శోచనీయం. మొత్తంమీద పాఠశాల విద్యలో 20శాతం, ఇంటర్ విద్యలో 55శాతం, ఉన్నతవిద్యలో 60శాతం పోస్టులు ఖాళీగా ఉంచడంతో చదువులు,పరిశోధన, సక్రమంగా, సజావుగా సాగడంలేదు. కార్పొరేట్ అనుకూల విద్యావిధానాలు అవలంభించడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సహజంగానే తమ ఉనికిని కోల్పోతున్నాయి. ఫలితంగా నేడు విద్యారంగం అంగడి సరుకుగా మారింది. దానితో కొనగలిగిన వాడికే విద్య అందుబాటులో ఉంటుంది. పేదలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలే ప్రమాదం పొంచి ఉంది.●

# దైనందిన జీవితాల్లో ఫొటోగ్రఫీ ఒక భాగమే

బుర్ర మధుపాళి

ఫొటోలు తీసే సాధనంగా కెమెరా మనందరికీ అనాదిగా పరిచయమే. తమ తమ డ్రాయింగ్ రూముల్లో గోడలకు వేళాడే ఫొటోలు తమ గతజీవితపు ముఖ్య సన్నివేశాలు, వేడుకలను నిత్యం గుర్తు చేస్తుంటాయి. ఫొటోగ్రఫీ అనగా 'వెలుతురుతో రాయడం' అని 'కెమెరా అబ్స్క్యురా' అనగా చీకటి గది అని అర్థం. 2017 వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.2 ట్రిలియన్ డిజిటల్ ఫొటోలు అందుబాటులో ఉన్నాయని అంచనా. జీవితంలో ఓ భాగమైన కెమెరా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి యేటా 29జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం పాటించడం ఆనవాయితీగా మారింది. డిజిటల్ యుగంలో నేడు ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్ రూపంలో కెమెరా దాగిఉంది. ప్రతి క్షణాన్ని కెమెరాలో బంధించడం, ప్రాణాలకు సైతం తెగించి అరుదైన ఫొటోలను సెల్ఫీల రూపంలో తీసుకోవడం అత్యంత ప్రాధాన్య అంశం అయింది. కెమెరా, ఫొటోగ్రఫీ చరిత్ర 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ప్రారంభమైంది. 1839లో 'లూయిస్ జాక్వీస్ డగ్యూరె' కృషితో ప్రథమ వెలసిపోని ఫొటోను తీయడంతో వారిని ఫొటోగ్రఫీ పితామహుడుగా పిలుస్తున్నారు. ఫొటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫొటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనలో 1888లో తొలి 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్ దేశంలో 'కానన్' కెమెరా తయారు చేయబడి అమ్మకానికి వచ్చింది. 1989లో తొలి డిజిటల్ కెమెరాను జపాన్‌లో 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా విడుదల చేసింది. 2010వరకు మార్కెట్‌లో డిజిటల్ వీడియో కెమెరా అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఒక్కరి జీవితంలో ఫొటోల ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతియేటా 29 జూన్ రోజున ప్రపంచ కెమెరా దినం జరుపుకోవడం ఆనవా



యితీగా వస్తున్నది. అత్యంత మేలైన డిజిటల్ కెమెరాలను నిర్మించిన కంపెనీగా 'కొడాక్'కు గుర్తింపు ఉన్నది. వేడుకల్లోని సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను బంధించడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, ముఖ్యసన్నివేశాలను భావితరాలకు అందించడం, సమాజహిత కార్యాలు, చారిత్రాత్మక ఘటనలు, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు లాంటి పలు సందర్భాల్లో కెమెరాలు తీసే ఫొటోలు మనందరికీ తెలుసు. 2000 నాటికి స్మార్ట్‌ఫోన్‌లో కెమెరా ఇమిడి ఉండడంతో సాంప్రదాయ కెమెరాలకు ప్రాధాన్యత తగ్గిందనే చెప్పాలి. కెమెరా లేకుండా నిన్నటి గుర్తులు సజీవంగా కనిపించవు. 'ఒక ఛాయాచిత్రం వేల మాటలకు సమాన అర్థాన్ని ఇస్తుంది' అనేది అతిశయోక్తికాదు. గత స్మృతులకు నిలువెత్తు సాక్ష్యాలు ఛాయాచిత్రాలు. నేడు మన చేతిలో ఇమిడి ఉన్న స్మార్ట్‌ఫోన్ల మాధ్యమంగా సెల్ఫీఫొటోలు తీసుకునే ఆధునిక సాంకేతిక ఉపకరణాలు మనకు చేరువైనాయి. కెమెరాతో ఫొటోలు తీయగలగడం అనేది ఓ అద్భుత కళ. ఒక చక్కటి ఛాయాచిత్రం, ఓ అద్భుత మనో ఉల్లాసానికి కారణం అవుతుంది. ఓఫొటో వేలఏళ్ల చరిత్రకు సాక్షిగా నిలుస్తుంది. నేటి స్మార్ట్‌ఫోన్‌లో ఇమిడి ఉన్న అత్యాధునిక కెమెరాను ఉపయోగించి నిత్యం ఎన్నో అద్భుత సన్నివేశాలను బంధిస్తున్నాం. నేటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కెమెరాతో క్షణాల్లో ఫొటోతీయడం, వేల ఫొటోలను సేవ్ చేసుకోగలగడం, ఫొటోలను తిరిగి మెరుగుపరుచుకోగలగడం లాంటి వసతులు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ కెమెరా దినం సందర్భంగా మన స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి పలు సన్నివేశాలను బంధించడం, మన ఫొటోలను సామాజిక మాధ్యమాల ద్వారా బంధుమిత్రులకు పంపించడం, కెమెరా మెలుకువలు తెలుసుకోవడం, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించవచ్చు. కెమెరా ప్రాధాన్యతను గుర్తించి అవసరమైన సందర్భాల్లో పలు వేడుకలు సమావేశాలు,సభలు,సంఘటనలు, ప్రకృతి రమణీయతలు, పండుగలు, సంస్కృతులు మొదలైన చిరస్మరణీయ సన్నివేశాలను బంధించేసదవకాశాలను అందిపుచ్చుకోవాలి.●

# ఇండియా,అమెరికాలపై చైనా ప్రభావం!

డాక్టర్ కె.ఆసయ్య,ఐఏఎస్

బహుళత్వ ప్రపంచంలో అమెరికా, ఇండియాల మధ్య అవగాహనతో కూడిన ఒప్పందాలు ఆయా దేశాల్లో శాంతి సమాధానాన్ని ఏర్పర్చుకొనుటకు తోడ్పడతాయి. ఎందుకంటే ఇండియాకు శాంతికాముక దేశంగా పేరుంది. అమెరికా ఏకైక అగ్ర రాజ్యంగా తన పాత్రను అరకొరగా పోషిస్తూ పక్షపాతంతో మాజీ కమ్యూనిస్టు దేశాలను పూర్తిగా ఎదగకుండా అమెరికా తన మిత్ర దేశాలైన నాటో దేశాలను రష్యాకు వ్యతిరేకంగా యుద్ధం చేయిస్తుంది. రష్యా తెలియకుండానే అమెరికా ఉచ్చులోపడి తన కూటమిని ఐక్యంగా ఉంచాలనే తపనతో యుద్ధాలు చేస్తూ తననుతాను కరిగించేసుకొంటోంది.ఈ యుద్ధాన్ని విరమింప చేయడానికి ఇండియా ప్రయత్నం ఫలించడం లేదు. కాని రష్యా నుండి ఆయిల్‌ను అతి తక్కువ ధరకు ఖరీదు చేసి అటు రష్యాను, ఇటు వినియోగదారి దేశాలను కాపాడుతుంది. శాంతిని నెలకొల్పేందుకు ఇండియా ప్రయత్నించినా నాటో దేశాలకు అనుకూలంగా తీర్పులు చేయాలి. అది భారత ప్రధానికి ఇష్టం లేకపోయినా తన పనిచేసుకొంటూ భౌగోళిక రాజకీయ దౌత్య ప్రయోగంతో ఇండియా అమెరికాను కన్విన్స్ చేస్తుంది. ఇండియా, అమెరికా సంబంధాలు ప్రధాని నరేంద్రమోడీ అమెరికా సందర్శనంతో మరింత బలపడ్డాయని భారతవిదేశాంగ కార్యదర్శి వివరించారు. మోడీ అమెరికా సందర్శన 2023 కంటే 2011లో ఇండియా అమెరికాల మధ్య అణు ఒప్పందం కుదిరినప్పుడు ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు ఎంతో ప్రాధాన్యత అమెరికా అధ్యక్ష సెక్రటేరియట్ ఇచ్చింది. ప్రధాని మోడీ సందర్శన ఇండియా అమెరికాల మధ్య అపనమ్మకంతో జరిగింది. అదేమంటే అమెరికా నాటోకు సహాయపడుతూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా విధించిన ఆంక్షలు ఇండియా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రష్యా ఆయిల్‌ను విరివిగా ఇండియా కొనుగోలు చేయడం దాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా ఆంక్షలు విధించగా ఇండియా పాటించకుండా అమెరికాను పట్టించుకోకుండా ఇండియా తటస్థవిధానాన్ని అమలు చేసింది. అదే విధంగా ఇండియా రక్షణవ్యవస్థ అంతా 92 శాతం సోవియెట్ రష్యాతో ముడిపడి ఉంది. ఆ ఆధారభూతమైనస్థితిని తగ్గించడానికి అమెరికాతో 14 శాతంపైగా రక్షణ, రక్షణపరికరాల ఒప్పందాలను ఇండియా అమెరికాల మధ్య జరిగినట్లు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. ఫైటర్ విమానాల కొనుగోలుపై రెండు బిలియన్ డాలర్లపైగా రెండు దేశాల మధ్య జరిగింది. ఇండియా అమెరికా చరిత్రలో ప్రముఖంగా జెఇ-ఎఫ్-414 ఫైటర్ జెట్ ఇంజన్స్‌ను



రెండు దేశాలలో తయారు చేసే ఒప్పందం దీనివలన రెండు దేశాలలో ఉద్యోగాలు లభిస్తాయి. కావలసిన రామెటీరియల్ ఉపయోగానికి వస్తుంది. ఈ ఒప్పందం వల్ల ఇండో అమెరికా భద్రతయేకాకుండా ఇండియా చైనాతో ఎదుర్కొంటున్న సరిహద్దు ఒప్పందాలతో సతమతవుతున్నవాటికి సమాధానం దొరుకుతుంది. చైనా పదేపదే ఇండియా సరిహద్దులలో ఉల్లంఘనకు పాల్పడుతూ బెదిరించడం కూడా తగ్గుతుంది. అమెరికా ఇండియాతో మరింత సన్నిహితంగా ఉంటూ అటు చైనాను, ఇటు రష్యాను ఇండియాను ఇబ్బందులకు గురిచేయకుండా చేస్తూ వ్యూహాత్మకమైన భాగస్వామ్యాలను ఏర్పర్చుకున్నాయి.క్వాడా దేశాల ఒప్పందంలో ఇండియా ప్రాధాన్యతను పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు జోబిడైన్ ఇండియాకు ఎంతో మద్దతునిస్తున్నాడు. ఈక్వాడ్ అగ్రిమెంట్ ద్వారా అమెరికాకే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. ముఖ్యంగా అమెరికా ఆధీనంలో ఉన్న తైవాన్‌ను సంరక్షించుటకుఇండియా భాగస్వామ్యం అవసరం. అంతేకాకుండా చైనా ప్రభావం నుండి జపాన్, ఆస్ట్రేలియా, హాంకాంగ్‌లను పరిరక్షించడంలో ఇండియా ప్రధాన పాత్ర పోషించాలని ఆశించుతుంది. ఇండియా అమెరికా చొరవతో 2025లో చందమామ వద్దకు వెళ్లే వ్యామగాములలో ఇండియాను కూడా చేర్చేందుకు రెండు దేశాలు అంగీకరించాయి. అంతరిక్షయానంలో ఇండియా ఉన్నతి సాధించింది. దీని మరింతగా దగ్గరగా అయ్యేందుకు బైడెన్, మోడీలు అంగీకరించారు. అమెరికా అధ్యక్షుడు జొబైడెన్ ఉపాధ్యక్షునిగా, సెనెట్ విదేశాంగ శాఖ ఛైర్మన్‌గా చాలాకాలం పనిచేయడం వలన ఎంతోనైపుణ్యం కలిగి చైనాతో పలు విధాలుగా ఒప్పందాలు కుదుర్చుకున్నా 2019-కొవిడ్‌కి చైనాయే కారణం అని ఎంచిన అమెరికా ఇప్పుడు సైలెంట్‌గా వ్యవహరిస్తోంది. ఐక్యరాజ్యసమితి వీటో అధికారం వలన ముందుకు సాగడం లేదు. వెనుకబడే ఉంది. కనుక ఐరోపాతో ఉన్న నాటో దేశాల కూటమిని అమెరికా ప్రోత్సహిస్తుంది. అందులో చేరమని అమెరికా ఇండియాను ఎప్పుడో ఆహ్వానించింది. కానీ తటస్థంగా ఇండియా స్వతంత్రంగా వ్యవహరించేందుకే మొగ్గుచూపుతుంది. చైనా నుండి ఇండియాను కాపాడేందుకు అమెరికా సిద్ధంగా ఉంది. ఇండియా కూడా క్వాడ్ ఒప్పందంతో తైవాన్‌ను రక్షించడంలో సహకరించవలెనని కోరుకుంటుంది. ఏది ఏమైనా ఇండియా ఎప్పుడు ఏదోపెద్ద దేశసహకారం పొందుతుంది. కనుక ఇండియా అమెరికాతో కలిసికట్టుగా పనిచేస్తూ ఇండియా సరిహద్దులు, పాకిస్థాన్ ఉగ్రవాదం నుండి కూడా దూరంగా ఉంటుంది. ఇండియా అభివృద్ధితో ముందుకుపోవాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారు. రష్యా అంతర్యుద్ధానికి ఇండియా దూరంగా ఉంది. పాశ్చాత్యదేశాలకు అమెరికాతో పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

29-06Pg5:Layout 1 6/29/23 11:52 PM Page 1



# ఆయన దార్శనికుడు: పివికి మోడీ ప్రశంస

**న్యూఢిల్లీ, జూన్28:** మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుపై ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసలు కురిపించారు. పివి 102వ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తుచేసుకున్న మోడీ పివి



ఎంతో దూర దృష్టి కలిగిన నేత అని కొనియాడారు. అంతే కాకుండా దేశాభి వృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. పివి నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన్ను స్మరించుకుంటున్నాం. ఆయన దూరదృష్టి, దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ఎనలేనివి. జాతీయ ప్రగతికి ఆయన చేసిన అమూల్యసేవలను మేము గౌరవిస్తున్నాం అని ప్రధాని మోడీ ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఆయన దార్శనికుడని కొనియాడారు. పివి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళులు అర్పించింది. భారత ఆర్థిక వ్యవస్థలో సరళీకృత సంస్కరణలను తెచ్చి న పివిని ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాం. స్థానికంగానే కాకుండా విదేశీ గడ్డపైనా భారత్‌ను పునర్ ఆవిష్కరించిన రాజనీతిజ్ఞుడు పివి నరసింహారావుకు వినయపూర్వక నివాళులు అని కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది. పివి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పేర్కొన్నారు.

# ముంబయిని ముంచెత్తిన భారీ వర్షాలు



**ముంబయి,జూన్ 28:** ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు పట్టిపీడిస్తున్నాయి. అనేక లోతట్టుప్రాంతాల్లో వర్షపునీటితో మోకాలిలోతులో మునిగిపోయి ఉన్నాయి వాహనాలుసైతం చక్రాలకుపైబడి నీట మునిగాయి. అలాగే అనేక కాజ్‌వేలు, సబ్‌వేలలోకి వర్షపునీరు ప్రవేశించడంతో వాహనాల రాకపోకలు అత్యంత కష్టంగా మారింది. దీనితో అంధేరి సబ్‌వేలో రాకపోకలపై బృహన్‌ముంబయి అధికారులు నిషేధం విధించారు. ముంబయి సబర్బన్ మలద్‌లో ఒక చెట్టుకూలి ఒక వ్యక్తి చనిపోయినట్లు బిఎంసి ప్రకటించింది. స్థానిక రైలు ట్రాఫిక్ సెంట్రల్, పశ్చిమరైల్వే రూట్లలో కొంతమేర దెబ్బతిన్నాయి. మరికొన్ని మార్గాల్లో రైళ్లు ఆలస్యంగా నడిచాయి. అంధేరి సబ్‌వేలో 1.5 నుంచి రెండు అడుగులమేర నీరునిలిచిపోయింది. దీనివల్ల అక్కడి నుంచి వాహనాల రాకపోకలను ఎస్‌వి రోడ్డుకు బదలా యించినట్లు ముంబయి ట్రాఫిక్‌పోలీస్ ట్వీట్‌చేసింది. విద్యుత్ సరఫరా, రవాణా బెస్ట్ బస్సులు ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. కేట్కిపాద, దహిసర్ ఈస్ట్ ప్రాంతంవైపుగా వాహనాలను మళ్లించారు. 24 గంటలపాటు ఉదయం నుంచి మొత్తం 26 సంఘటనలు చోటుచేసుకున్నాయి. చెట్లు కూలిపోయాయి. విద్యుత్ షాక్‌లు 15 వరకూ జరిగాయి. ఇళ్లు పాక్షికంగా కానీ, పూర్తిగా కానీ ధ్వంసం అయినట్లు బిఎంసి వెల్లడించింది. వర్షాలు పొరుగుననే ఉన్న థాణెనగరానికిసైతం ముప్పు వాటిల్ల చేసాయి. అనేకప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ఇళ్లు ధ్వంసం అయ్యాయి. కౌశల్‌దోషి అనే 38 ఏళ్ల వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే ఆతడిని ఆసుపత్రికి తరలించేటప్పటికే మృతిచెందినట్లు బిఎంసి అధికారులు ప్రకటించారు. తూర్పు, పశ్చిమ సబర్బన్ ప్రాంతాల్లో 12.44 మిల్లీమీటర్లు, 42.41 మిల్లీమీటర్లు, 40.46 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం ఎనిమిదినుంచి 12 గంటలవరకూ బుధవారం భారీగా వర్షాలు కురిసాయి. ముంబయి మున్సిపల్‌కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ ఇతర సీనియర్ అధికారులు మిథి నది సమీపంలో పర్యటించి పరిశీలనచేసారు. నిర్మాణంలో ఉన్న కోస్తారోడ్డు వొర్లిప్రాంతంలో కూడా తనిఖీలునిర్వహించారు. గడచిన రెండుమూడురోజులుగా ముంబయి మహానగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే ముంబయికి నీటి సరఫరాచేసే చెరువుల్లో ఏడుశాతం నీటిమట్టం తగ్గిపోవడంతో బిఎంసి పదిశాం మంచినీటి కోతను వచ్చేనెల 1వ తేదీనుంచి అమలుచేస్తోంది. ఇదిలా ఉంటే థాణేలో భారీ వర్షాలకు 36 ఏళ్ల మహిళ తీవ్రంగా గాయపడింది. ఆమెనివసిస్తున్న ఇల్లు కూలిపోవడంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి.

# వాగ్నర్ గ్రూప్‌కి భారీ మొత్తం చెల్లింపులు: పుతిన్

## యేడాదిలో రూ.8 వేల కోట్లు చెల్లించామన్న రష్యా అధ్యక్షుడు

**మాస్కో, జూన్28:** గత వారం తిరుగు బాటు చేసిన తన పెంపుడు సైన్యం వాగ్నర్ గ్రూప్‌కు చెల్లింపులపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బయటపెట్టారు. కేవలం ఏడాదిలోనే దాదాపు రూ.8 వేల కోట్లకు పైగా చెల్లించినట్లు ఆయన ప్రకటించారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొన్న వాగ్నర్ గ్రూపు సైనికులకు వేతనాలు, ఇతర రివార్డులో రూపంలో వీటిని అందచేసినట్లు పుతిన్ పేర్కొన్నారు. రక్షణశాఖ అధికారులతో మాస్కోలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు ఈ వివరాలను వెల్లడించారు. మే 2022 నుంచి మే 2023 మధ్యకాలంలో వాగ్నర్ గ్రూపు సిబ్బంది జీతాలు, ఇతర అలవెన్సుల రూపంలో 86.26 బిలియన్ రూబుల్స్‌ను ప్రభుత్వం చెల్లించింది. ఉక్రెయిన్‌పై సైనికచర్యలో పాల్గొన్నవారికి అన్ని వనరులు, సౌకర్యాలను ప్రభుత్వమే సమకూరుస్తోంది. వీటిని రక్షణశాఖ, ప్రభుత్వ బడ్జెట్ నుంచే అందచేస్తున్నాం. మనమే ఆ గ్రూపుకు పూర్తిగా నిధులు సమకూర్చాం అని రక్షణశాఖ అధికారులకు వ్లాదిమిర్ పుతిన్ వివరించారు. ఇదే సమయంలో వాగ్నర్ గ్రూప్ చీఫ్ యెవిజినీ ప్రోగిజన్ సంపాదనపై దర్యాప్తు చేపట్టనున్నట్లు పుతిన్ ప్రకటించారు. అతడు



బిలియన్ రూబిళ్లను సంపాదించాడని వాగ్నర్ గ్రూపుతో పాటు వారి చీఫ్‌కి చెల్లించిన డబ్బు ఎలా ఖర్చయిందో నిగ్గు తేలుస్తామని ఉద్ఘా టించారు. ఈ సందర్భంగా తిరుగుబాటు అంశాన్ని పుతిన్ ప్రస్తావించారు. ఒక వేళ అది విజయవంతమైతే మాత్రం మన శత్రువులు దాన్ని అవకాశంగా మలచుకునే వారని అన్నారు. దాంతో కొన్నేళ్లుగా సాధించిన విజయాలను కోల్పోయేవాళ్లమని అభి ప్రాయపడ్డారు. అనేక ఆఫ్రికన్, మధ్య ప్రాచ్య దేశాల్లో కార్యకలాపాలు సహా మాస్కో ప్రయోజనాలకోసమే పనిచేస్తున్న కిరాయి సైన్యం వాగ్నర్ ఉనికిని రష్యా గతంలో ఖండించింది. కానీ, ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా దాడిలో కీలకంగా మారినప్పటి నుంచి వాగ్నర్ గ్రూప్‌ను మాస్కో ధృవీకరించింది. గతవారం రష్యాపై తిరుగుబాటు చేసి వెనక్కి తగ్గిన వాగ్నర్ గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్ రోస్తోవ్ ఆన్ డాన్‌ను వీడి తిరిగి బెలా రస్‌కు వెళ్లారు. ఆయనతో పాటు ప్రైవేట్ సైన్యం తిరిగి సరిహద్దు లోని వాటి స్థావ రాలకు వెళ్లాయని రష్యా అధి కారులు తెలిపారు. ప్రిగోజిన్‌పై నమోదైన క్రిమినల్ కేసులను కూడా ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ పెంచి పోషించిన యవ్జెనీ ప్రిగోజిన్ ఆయనపైనే తిరుగుబాటు చేశారు. రష్యా నాయకత్వాన్ని కూలదోసి, కొత్త అధ్యక్షుడిని నియమిస్తామంటూ జూన్ 24న ప్రతిజ్ఞ చేశారు. చావడానికైనా చంపడానికైనా సిద్ధమని లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# బియ్యం కొరతతో ఇక నగదు పంపిణీ కర్ణాటక సర్కార్ నిర్ణయం

**బెంగళూరు, జూన్28:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన అయిదు హామీల్లో ఒకటైన అన్నభాగ్య పథకం అమలుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకాన్ని జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావల్సి ఉండగా అందుకు అవసరమైన బియ్యం సేకరణ సాధ్యం కావడంలేదు. దీంతో సిద్ధరామయ్య సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.



ఉచిత బియ్యానికి బదులుగా నగదు ఇస్తామని ప్రకటించింది. కిలో బియ్యానికి రూ.34 చొప్పున అయిదు కిలోల బియ్యానికి సమానమైన డబ్బును బిపిఎల్ ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ నిర్ణయాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కెహెచ్ మునియప్ప మీడియాకు వెల్లడించారు. ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం కిలో బియ్యానికి ప్రామాణిక ధర రూ.34గా ఉంది. బిపిఎల్ ఖాతాదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసేందుకు మేం విశ్వప్రయత్నాలు చేశాం. కానీ మన రాష్ట్రానికి అవసరమైన బియ్యాన్ని సరఫరా చేసేందుకు ఏ సంస్థా ముందుకు రావడం లేదు. ఇక అన్నభాగ్య పథకాన్ని జులై 1 నుంచి ప్రారంభించాల్సి ఉంది. బియ్యం కొరత కారణంగా పథకం అమలును ఆపలేం. అందుకే అందుకు సమానమైన డబ్బులను ఇవ్వనున్నాం. బియ్యం అందుబాటులోకి వచ్చే వరకు కిలో బియ్యానికి రూ.34 చొప్పున నగదును అందిస్తాం. జులై 1 నుంచి ఈ నగదు నేరుగా ఖాతాదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఒక రేషన్ కార్డులో ఒక వ్యక్తి ఉంటే నెలకు రూ.170 వస్తాయి. అదే ఇద్దరు వ్యక్తులు ఉంటే రూ.340. అయిదుగురు కుటుంబసభ్యులుంటే నెలకు రూ.850 జమచేస్తాం అని మంత్రి వివరించారు. అన్నభాగ్య పథకం కుటుంబంలో ప్రతి ఒక్కరికి నెలకు 5 కిలోల చొప్పున బియ్యాన్ని ఉచితంగా అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే కేంద్రం అందిస్తున్న 5 కిలోల బియ్యానికి ఇది అదనం. అయితే ఇందుకు అవసరమైన ధాన్యం సేకరణ విషయంలో ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం నడిచింది. అన్నభాగ్య పథకం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు నిరాకరిస్తోందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తుండగా బియ్యం ఇస్తామని తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్రం స్పష్టంగా చెప్పింది. దీంతో ఎన్నికల హామీలను అమలు చేయడంలో సిద్ధూ సర్కార్ విఫలమైందంటూ బిజెపి నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.



# సేంద్రీయ ఎరువుల వినియోగానికి ప్రోత్సాహం

## పిఎం పథకం అమలుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 28:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లోపొందుపరిచిన విధంగా పిఎం ప్రణామ్ పథకాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రత్యామ్నాయ ఎరువులను రూపొందించి రసాయన ఎరువులపై భారం తగ్గించేందుకు ఈ పిఎంప్రణామ్‌పథకాన్ని తీసుకువచ్చింది. కేంద్ర బడ్జెట్‌తో ఈపథకం అమలుచేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈపథకం కింద కేంద్రం రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు అందచేస్తుంది. రసాయన ఎరువులపై ఎక్కువ ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ప్రకృతి సహజమైన ఎరువులను ఉత్పత్తికి ప్రోత్సహిస్తుందని కేంద్ర ఎరువులు రసాయనాలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. పదిలక్షల టన్నుల ఎరువులను ఒకరాష్ట్రం వినియోగిస్తుంటే మూడులక్షల టన్నుల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని, అలాగే సబ్సిడీకూడా మ ఊడువేల కోట్లు ఆదా అవుతుందని మంత్రి వివరించారు. కేంద్రం ఇందుకు సంబంధించి ఆదా అయిన సబ్సిడీలో అంటే 1500 కోట్లు ఆరాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. ఈపథకం వల్ల సేంద్రీయ వ్యవసాయ విధానం ఎక్కువ అమలుకు వస్తుందని ప్రధానిమోడీ ఆశించినట్లుగా సాంప్రదాయ ఎరువుల వినియోగం భారీగాపెరుగుతుందని మన్సుక్ మాండవీయ చెప్పారు.



# రూ.16 లక్షల కోట్ల కొవిడ్ రుణాలు స్వాహా!

**వాషింగ్టన్, జూన్28:** కొవిడ్ సమయంలో అమెరికాలో చిరు వ్యాపార సంస్థలను ఆదుకోవడానికి ఇచ్చిన 1.2 ట్రిలియన్ డాలర్ల రుణాల్లో చాలా భాగం పక్కదారి పట్టాయని ఎస్‌బిఎ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక పేర్కొంది. ప్రభుత్వం మొత్తం రెండు విడతలుగా రిలీజ్ చేసిన ఈ నిధుల్లో 200 బిలియన్ డాలర్ల మేరకు అవినీతి చోటు చేసుకొందని వెల్లడించింది. తప్పుడు క్లెయిమ్‌ల ద్వారా వీటిని దోచుకొన్నట్లు గుర్తించారు. కొవిడ్ సమయంలో చిరు వ్యాపారాలను కాపాడేందుకు అమెరికాలో పే చెక్ ప్రొటెక్షన్ ప్రోగ్రాం, ది ఎకనామిక్ ఇంజూరీ డిజాస్టర్ లోన్స్ కార్యక్రమాలను చేపట్టారు. ఇందుకోసం 1.2 ట్రిలియన్ డాలర్లను వెచ్చించారు. వీటిల్లో కనీసం 17 శాతం పక్కదారి పట్టాయని తేల్చారు. ముఖ్యంగా ఇఐడిఎల్ కార్యక్రమంలో మరో 64 మిలియన్ డాలర్ల వరకు లెక్కతప్పాయి. ఈ కార్యక్రమాల కింద 2.21 కోట్ల రుణాలు ఇవ్వగా వీటిల్లో 45 లక్షల రుణాలు అక్రమార్కుల చేతికి వెళ్లాయని వెల్లడించారు. కొవిడ్ సమయంలో వీలైనంత తొందరగా సొమ్మును లబ్ధిదారులకు చేర్చే క్రమంలో ఎస్‌బిఎ నిబంధనలు సరళీకరించింది. నిజమైన లబ్ధిదారులకే సొమ్ము అందుతుందని భరోసాగా ఉంది. మరోవైపు ఆర్థిక సంక్షోభ సమయంలో తేలిగ్గా సొమ్ము లభిస్తుండటంతో మోసగాళ్ల పెద్దఎత్తున ఈ పథకం కింద డబ్బు పొందారు అని ఎస్‌బిఎ ఐజి నివేదికలో పొందుపర్చారు.

# బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్‌కు 'పెన్నుపోటు!'

**లండన్, జూన్ 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునక్‌కు పెన్నుపోటు తగిలింది. బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వరుస విమర్శలు ఎదుర్కొంటున్న రిషి సునాక్ మరో వివాదంలోకి వచ్చారు. ఆయన ఉపయోగిస్తున్న ఒక పెన్నుపై నిపుణులు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. అది ఎరేజబుల్ ఇంక్‌తో ఉన్న పెన్నుకావడమే అందుకు కారణం. ఇంతకీ ఆ పెన్ను వివరాలేమిటని ఇపుడు ఆరాతీస్తున్నారు. రిషిసునక్ గతంలో ఆర్థికమంత్రిగా ఉన్న సమయం నుంచే డిస్పోజబుల్ పైలట్‌వి పెన్నులను వినియోగిస్తున్నారు. ఇపుడు ప్రధాని అయిన తర్వాత కడూఆ అవే



పెన్నులను అధికారిక కార్యక్రమాల్లో ఉపయోగిస్తున్నారు. 15 రోజులక్రితం కేబినెట్ సమావేశంలోనూ సునాక్‌చేతిలో ఈపెన్ను కనిపించింది. ఇటీవల మాల్డోవాలో జరిగిన యూరోపియన్ పొలిటికల్ కమ్యూనిటీ సమావేశంలో అధికారిక పత్రాలపైనా ఇదే పెన్నుతో సంతకాలుచేసారు. దీనితో ఈపెన్నుపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈపెన్నుతో రాసిన దాన్ని తుడిచివేసుకునే సదుపాయం ఉండటంతో ఇది భద్రతాపరంగా అంత సురక్షితం కాదనే వాదనలు వెల్లువెత్తాయి. ఈమేరకు ఒక ఆంగ్లపత్రిక కథనం కూడా ప్రచురించింది. ఇలాంటి పెన్నులను ఇంక్‌పెన్నుతో రాయడం నేర్చుకనేవారు ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనితో ఏదైనా తప్పుగా రాస్తే దాన్ని ఇంక్ ఎరాడికేటర్స్‌తో తొలగించేందుకు వీలుంటుంది. అయితే రిషి సునాక్ కూడా ఈ పెన్ను ఉపయోగించడంతో అధికారి పత్రాల్లో ఆయన రాసిన అంశాలను ఎవరైనా తొలగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెపుతున్నారు. అధికారులకు లేదా ప్రభుత్వ పనులను లిఖితపూర్వకంగా భద్రపరిచేందుకు చరిత్రకారులకు ఇచ్చే పత్రాలను ఇలా ఎరేజబుల్ పెన్నుతో రాసినపుడు అవి మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పెన్నుల వాడకం వల్ల రాజకీయ నాయకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. అయితే దీనిపై 10 డౌనింగ్‌స్ట్రీట్‌లోని విశ్వసనీయ వర్గాలు స్పందిస్తూ ప్రధాని తనకు సంబంధించిన అన్ని పత్రాలను భద్రంగా నిక్షిప్తంచేసుకుంటారని తెలిపారు. అటు సునాక్ మీడియా కార్యదర్శికూడా ఈపెన్నును సివిల్ సర్వీస్‌లో విరివిగా వినియోగిస్తారనిప్రధాన ఇప్పుడూ ఈ పెన్నుతో తన వ్యాఖ్యలను రాసి ఎరేజ్‌చేసే ప్రయత్నంచేయలేదు. భవిష్యత్తులోచేయరుకూడా అని చెప్పారు. కాగాయుకె రిటైల్ మార్కెట్‌లో ఈపెన్నుధర సుమారు 4.75 పౌండ్లు అంటే భారత కరెన్సీలో సుమారు 495 రూపాయలుగా ఉంటుంది.

# ముంబయికి నీటి కష్టాలు జులై ఒకటి నుంచి కోతలు

**ముంబయి, జూన్28:** వాణిజ్య రాజధాని ముంబయిని నీటి కొరత వేధిస్తోంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల నగరవాసులకు నీటి కష్టాలు తప్పేట్లు లేదు. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్లలో తగినంత నీరు లేకపోవడంతో జులై ఒకటి నుంచి 10 శాతం నీటికోత విధించాలని స్థానిక సంస్థ బిఎంసి నిర్ణయించింది. నగరవాసులంతా పొదుపుగా నీటిని వినియోగించాలని బిఎంసి కమిషనర్ ఇక్బాల్‌సింగ్ చాహల్ కోరారు. జులై ఒకటి నుంచి 10 శాతం నీటి కోత విధించాలని బిఎంసి నిర్ణయం తీసుకుంది. నగరానికి నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ల నిల్వలు ఏడు శాతానికి తగ్గడమే అందుకు కారణం అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థ గణాంకాల ప్రకారం రిజర్వాయర్లలో 7.26 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. 2021, 2022లో ఇదే సమయంలో నీటి నిల్వలు వరుసగా 16.44 శాతం, 9.04 శాతంగా ఉండటం గమనార్హం. ముంబయికి ప్రతిరోజు ఏడు రిజర్వాయర్ల నుంచి 3,800 మిలియన్ల లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ఇదిలా ఉంటే ఈ యేడాది రుతుపవనాల రాక ఆలస్యమైంది. ఈ ఆదివారమే ముంబయిని వర్షాలు పలకరించాయి. నగరంలో వర్షాల తీవ్రత పెరిగిందని, రానున్న అయిదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని బిఎంసి వెల్లడించింది. దీంతో నీటికోత నిర్ణయంలో మార్పు జరగవచ్చని తెలుస్తోంది.

# ఉమ్మడిశిక్షాస్మృతిపై ముస్లిం లా బోర్డు ఆగ్రహం

## అర్ధరాత్రి భేటీ - కీలక నిర్ణయం




**భోపాల్, జూన్ 28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం కేంద్రం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాని మోడీ మంగళవారం మధ్యప్రదేశ్‌లో ఉమ్మడి పౌరస్మృతికి మద్దతుగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ దేశం రెండు చట్టాలపై ముందుకు సాగలేదంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు కాకరేపుతున్నాయి. వీటిపై ఇప్పటికే విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. మోడీ కామెంట్స్‌పై మంగళవారం అర్ధరాత్రి సమావేశమైన ముస్లిం పర్సనల్ లా బోర్డు సుదీర్ఘంగా చర్చించింది. భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రి ముస్లిం పర్సనల్ లా బోర్డు అత్యవసరంగా భేటీ అయింది. ప్రధాని మోడీ మంగళవారం భోపాల్‌లో బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఒకే దేశంలో రెండు చట్టాలు పనిచేయవని, రాజ్యాంగం పౌరులం దరికీ సమాన హక్కులను ప్రస్తావిస్తున్నదని, సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఏకరీతి చట్టాలను కోరుతున్నాయని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై ముస్లిం లాబోర్డు చర్చించింది. దాదాపు మూడు గంటల పాటు ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రధాని వ్యాఖ్యలపై చర్చించింది. దీనికి సంబంధించిన చట్టపరమైన అంశాలను వారు చర్చించారు. న్యాయవాదులు, నిపుణులు చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని లా కమిషన్‌కు తమ అభిప్రాయాలను సమర్పించాలని ముస్లిం లా బోర్డు నిర్ణయించింది. ప్రభుత్వం త్వరలో ముసాయిదా బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు నివేదికలు వస్తున్న నేపథ్యంలో ఇందులో భాగస్వాముల అభిప్రాయాలను కోరుతూ లా కమిషన్ సంప్రదింపుల ప్రక్రియ కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో లా కమిషన్‌కు తమ అభిప్రాయాలు చెప్పాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి పౌరస్మృతి అనేది దేశంలోని ప్రతి ఒక్కరికీ వంచే మతం-ఆధారిత వ్యక్తిగత చట్టాలు, వారసత్వం, దత్తత, వారసత్వ నియమాలను నిర్దేశిస్తుంది. అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 భారతదేశ భూభాగం అంతటా ఒకే విధమైన పౌర కోడ్‌ని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు కేంద్రం సిద్ధమవుతోంది.

# యుపిలో పండుగల ఆంక్షలు మాంసం బ్యాన్

## యోగీ సర్కార్ మార్గదర్శకాలు విడుదల

**లక్నో, జూన్ 28:** ఉత్తరప్రదేశ్‌లో పండుగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందులో పండుగల వేళ ప్రజలు పాటించాల్సిన అంశాలు, అలాగే పలు చోట్ల మాంసంద అమ్మకాలపై నిషేధం వంటి ఉత్తర్వులు ఉన్నాయి. పండుగల సీజన్ ముగిసేవరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రభుత్వం తెలిపింది. యుపిలో జులై 4 నుంచి ప్రారంభమయ్యే కన్వర్ యాత్ర కోసం నిర్ణయించిన మార్గాల్లో బహిరంగంగా మాంసం అమ్మకాలను నిషేధించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే పండుగ



సీజన్‌కు ముందు పోలీసు కమిషనర్లు, డివిజనల్ కమీషనర్లు జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్‌లతో సహా సీనియర్ అధికారులతో సిఎం యోగీ ఆదిత్యనాథ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆదేశాలు జారీచేశారు. ఈ యేడాది అధిక మాంసం కారణంగా శ్రావణ మాసానికి రెండు నెలల వ్యవధి ఉందని సిఎం యోగీ చెప్పారు. ఈ సందర్భంగా శ్రావణ శివరాత్రి, నాగపంచమి, రక్షాబంధన్ పండుగలు జరుపుకుంటామన్నారు. పవిత్రమైన శ్రావణ మాసంలో జులై 4 నుంచి సంప్రదాయ కన్వర్ యాత్ర ప్రారంభం కానుంది. దీనికి ముందు జూన్ 29న బక్రీద్ జరుపుకోనున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఈ సమయం సున్నితంగా ఉంటుందని తెలిపారు. కాబట్టి మనం నిరంతరం అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని అధికారులకు యోగీ సూచించారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కన్వార్ మార్గంలో బహిరంగ ప్రదేశాల్లో మాంసాన్ని విక్రయించరాదని, మార్గం పరిశుభ్రంగా, శానిటైజ్‌గా ఉండాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వాతావరణం వేడిగా ఉన్నందున తాగునీటికి కూడా ఏర్పాట్లు చేయాలని యోగీ ఆదేశాలు ఇచ్చారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 65 ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 65 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,097కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,613 మంది కోలుకోగా 1579 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,905కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,794కి చేరగా, 80,21,148మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,968కి చేరింది.అందులో 68,33, 963మంది కోలుకున్నారు.71,941మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,615కి చేరింది.అందులో 40,48,239 మంది కోలుకున్నారు.40,357మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,594కి చేరింది. అందులో 35,72,501మంది కోలుకున్నారు. 38, 080మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45, 401మందికి కరోనా సోకింది. 21, 21,618మంది కోలుకున్నారు. 23,706మంది మర ణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,25, 394కి చేరింది.అందులో 21,03,722మంది కోలు కున్నారు. 21,552మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,40,770మందికి కరోనా సోకగా, అందులో 20,14,094మంది డిశ్చార్ అయ్యారు.

# అమెరికాలో నగరాలను కమ్మేస్తున్న కెనడా కార్చిచ్చు పొగ!

**వాషింగ్టన్, జూన్ 28:** కెనడాలో వ్యాపించిన కార్చిచ్చు అమెరికాలోని నగరాలకూ కష్టాలను తీసుకొచ్చింది. కెనడా నుంచి దట్టమైన పొగ అమెరికా నగరాలకు చేరుకొంది. దీంతో అక్కడ గాలి నాణ్యత గణనీయంగా పడిపోయింది. గ్రేట్ లేక్, మధ్య, తూర్పు అమెరికాల్లో ఈ పొగ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వాతావరణ రక్షణసంస్థ ఎయిర్‌నౌడాట్‌కామ్ ప్రకారం ఇల్లినాయిస్, లోయర్ మిషిగాన్, దక్షిణ విస్కన్సిన్‌లో గాలి నాణ్యత దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం షికాగో, డెట్రాయిట్, మిల్వాకీలో గాలి నాణ్యత అత్యల్పస్థాయికి చేరిందని



పేర్కొన్నారు. మిన్నెసోటలో 23వ సారి మంగళవారం గాలి నాణ్యత హెచ్చరికలను జారీచేశారు. బుధవారం రాత్రి వరకూ వాతావరణం ఇలానే ఉంది. ఇక మిన్నియాపోలీస్, సెయింట్ పాల్‌లో కూడా గగనత మార్గాలు మొత్తం ఇలానే ఉంటాయని మిషిగాన్ వాతావరణ శాఖ హెచ్చరించింది. పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని షికాగో ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. దీంతో చాలా వరకు డేకేర్ సెంటర్లు, క్రీడా ప్రాంగణాలు మూసివేశారు. సాధారణంగా అత్యవసర సేవలు అందించే ఫ్లైట్ ఫర్ లైఫ్' సంస్థ విస్కన్సిన్‌లో ఓ ప్రమాదం కాల్‌కు స్పందించలేదు. వైమానిక విభాగం నిబంధనల ప్రకారం కనీసం 3.2 కిలోమీటర్ల మేరకు మార్గం కనిపిస్తేనే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం 2.4 కిలోమీటర్ల మార్గం మాత్రమే కనిపిస్తోంది. కెనడాలో ప్రభుత్వ నివేదికల ప్రకారం 76,129 చదరపు కిలోమీటర్లలో అడవులు, ఇతర ప్రదేశాల్లో కాలిపోయాయి. ఈ అడవుల్లో కార్చిచ్చు జూన్ 1వ తేదీన మొదలైంది. 1989లో వచ్చిన కార్చిచ్చు కారణంగా రికార్డుస్థాయిలో 75,596 కిలోమీటర్ల మేరకు అడవి అగ్నికి ఆహుతైంది. ఈ సారి కార్చిచ్చు దానిని మించిపోయింది.

# ప్రజల దృష్టి మరల్చడానికే ఉమ్మడిశిక్షాస్మృతి ప్రస్తావన

## కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం

**న్యూఢిల్లీ, జూన్28:** దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలకు ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కూడా దీనిపై ఘాటుగా స్పందించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అల్లర్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే మోడీ యూసిసి ప్రస్తావించారని దుయ్యబట్టారు. దీన్ని బలవంతంగా ప్రజలపై రుద్దితే ప్రజల్లో వర్గ విభజనలు మరింతగా పెరుగుతాయన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అంటే ఓ సాధారణ ప్రయోగం అని ప్రధాని భావిస్తున్నారు. లా కమిషన్ నివేదికను ఆయన చదవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో యూసిసి సాధ్యం కాదని ఆ నివేదిక చెబుతోంది. బిజెపి నేతల మాటలు, చర్యల వల్ల దేశం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రజలపై యూసిసిని బలవంతంగా రుద్దడం వల్ల ప్రయోజనాలు ఉండవు అని చిదంబరం విమర్శించారు. ఉమ్మడి పౌరస్మృతి అనేది ఓ ఆశాజనిత లక్ష్యం లాంటిది అని ఆయన అభిప్రాయపడ్డారు.



# అగ్నివీర్‌గా బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రముఖ నటుడు, బిజెపి ఎంపి రవికిషన్ కుమార్తె ఇషితా శుక్లా సైన్యంలో చేరారు. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నిపథ్ పథకం కింద ఆమె అగ్నివీర్‌గా మారారు. ఈ విషయాన్ని రవికిషన్ సామాజిక మాధ్యమాల్లో వెల్లడిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ డైరెక్టరేట్‌కు చెందిన 7 గర్ల్ బెటాలియన్ లో ఆమె సభ్యురాలని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె వయసు 21 సంవత్సరాలు. రవికిషన్ చెప్పిన ఈ వార్తతో నెట్టింట్లో కామెంట్ల వర్షం కురిసింది. ఒక స్టార్ కూతురు అయిన ఆమె ఇలా భిన్నమైన కెరీర్ ఎంచుకోవడాన్ని అభినందించారు. ఆమె ప్రయాణం దేశ యువతకు స్ఫూర్తి అంటూ ఎంపి సహచరులు ప్రశంసించారు. సినిమా పరిశ్రమకు చెందిన నటీనటుల పిల్లల్లో కొందరైనా భిన్నమైన రంగాన్ని ఎంచుకుంటున్నందుకు సంతోషం. ఆమెకు అభినందనలు అని ఒకరు రాసుకొచ్చారు.

# సిపిఎం పోరుకేక పాదయాత్ర

## 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి

### భూమికి భూమి ఇవ్వాలి - ఉపాధి కల్పించాలి

### పోలవరం నిర్వాసితుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి

**పోలవరం 28 ప్రభాతవార్త** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇళ్ళు,భూములు సర్వం త్యాగం చేసిన నిర్వాసితులైన త్యాగమూర్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర





కార్యవర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై సిపిఎం అద్వర్యంలో పోలవరం నుండి విజయవాడ వరకు పోరుకేక ఉప పాదయాత్రను బుధవారం పోలవరం అంబేత్కర్ విగ్రహం దగ్గర నుండి ప్రారంభించారు.సిపిఎం కు మద్దుతుగా తెలుగుదేశం,కాంగ్రేష్ నాయుకులు మద్దతు ఇచ్చారు.ఈ సందర్బంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలకులకు గిరిజనుల ఓట్లు మాత్రమే కావాలి,వారి అభివృద్ది సంక్షేమం పట్టదా అని అన్నారు.పోలవరం ప్రాజెక్టు వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుదన్నారు.కానీ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన గిరిజన,గిరిజేతర నిర్వాసితుల జివితాలు ఎవరికి అంతు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలకే కాకుండా మండల కేంద్రమైన పోలవరం గ్రామం కూడా నష్టం జరుగుతుందన్నారు.నిర్వాసిత గ్రామాలన్నీ పునరావాస గ్రామాలకు తరలి వెళ్లడంతో పోలవరంలో సాగే వ్యాపారాలన్నీ కుంటు పడ్డాయన్నారు.రాష్ట్రంలో పాలక పార్టీలన్నీ నిర్వాసితుల సమస్యల కోసం మాట్లాడటం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు.నిర్వాసితు పునరావాస కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.పోలవరం మండలంలో ముంపుకు గురవుతున్న గ్రామాలన్ని ఖాళీ చేయించాని అయితే వారికి ఇస్తామన్న పరిహారం ఇవ్వలేదన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదన్నారు.పునరావాస కాలనీలలో కనీసం సౌకర్యాలు లేవని,ఉపాధి లేక చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొడ్డుకృష్ణ, గొంతువేణు, తామాముత్యాలమ్మ, గుడెల్లి వెంకట్రావు, బొరగం భూచంద్రరావు, సముద్రాల సాయికృష్ణ, కామ బాలరాజు, మిడియం గంగాదేవి కొమరం పోసీరత్నం భారీ సంఖ్యలో గిరిజనులు ఉన్నారు.

# వైభవంగా ఆలయాల కుంభాభిషేకాలు

## - అనుబంధ ఆలయాల పూర్వ వైభవానికి కృషి: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల పూర్వవైభవానికి ప్రణాళికలు సిద్దం చేసామని అమలు చేస్తున్నామని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.



కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి, తారక శ్రీనివాసులు

బుధవారం పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో వెలసిన చక్రేశ్వరస్వామి, పానగల్‌లో వెలసిన చల్లేశ్వరస్వామి ఆలయాల మహాకుంభాభిషేకం కార్యక్రమాలకు ఎంఎల్ఏ ముఖ్యఅతిధిగా వచ్చారు. కుంబాభిషేకం కార్యాక్రమాలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ఆలయాలున్నాయన్నారు. జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం శైవక్షేత్రంగా విరాలజిల్లుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాలను బాగు చేయించాలన్నది లక్ష్యంగా వివరించారు. ఇందుకు దేవస్థానం నుంచి ప్రత్యేక గ్రాంటును నిధిగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు ఇక్కడ బస చేసేందుకు వీలుగా కైలాసగిరుల్లో ఉన్న ఆలయాల సందర్శనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి వివరించారు.గతంలో పాలకులు ఆలయాల గురించి పట్టించుకోలేదన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ధర్మకర్తల మండలి చిన్న ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో శిధిలావస్థలో ఉన్న ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు ఆలయాలకు కుంభాభిషేకాలు జరపటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో పురాణ ప్రసిద్ది చెందిన అపురూప శిల్ప కళతో విరాలజిల్లుతున్న చల్లేశ్వరస్వామి ఆలయం శిధిలావస్తకు చేరుకుంది. దానికి రూ.30లక్షలతో ఆధునీకరించారు.ఆలయ జీర్ణోద్ధారణతో పాటు ఆలయం కనబడేటట్లు రూ.30లక్షలు వెచ్చించి సిమెంటు రోడ్డును నిర్మించారు.అలాగే ముత్యాలమ్మగుడి వీధిలోని జెట్టిపాళెంలో వెలసిన చక్రేశ్వరస్వామి ఆలయ ముఖమండపం,ముఖ ద్వారాలు రూ.20లక్షలతో ఆధునీకరించారు. వీటికి మూడు రోజుల పాటు సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. ఇక్కడ శివలింగం ఎదురుగా నంది విగ్రహం లేకపోవటంతో దానిని కూడా ఏర్పాటు చేసారు.

బుధవారం మహాకుంబాభిషేకం ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పర్యవేక్షణలో ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి, వేదపండితుల వేద మంత్రాలతో వేదోక్తంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన కలశాల జలాలతో మూలవిరాట్టులకు విశేషాభిషేకాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యాం, రమాప్రభ, కొండూరు సునీత, దేవస్థానం ఇఇ నూకా రత్నం, ఎఇఓ లోకేష్‌రెడ్డి,సూపరింటెండెంట్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సైకో జగన్ పోవాలి - చంద్రబాబు సిఎం కావాలి

## - యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కోట, జూన్ 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి పట్టిన దరిద్రం సైకో జగన్ పోవాలి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రావాలని రాష్ట్ర ప్రజలు




కోరుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లా కోట పట్టణంలో ఓపెన్ టాప్ వ్యాన్‌పై నుంచి లోకేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎంతో పవిత్రమైన ఈ ప్రాంతం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పనిచేశారని అన్నారు. కుప్పం నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర కోటకు చేరిందన్నారు. నా పాదయాత్రను అడ్డుకోవాలని సైకో జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు తిప్పికొట్టారన్నారు. పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్‌కు జ్వరం పట్టుకుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలంటే 25 మంది ఎంపిలు తనకు రావాలని జగన్ కోరారని, 22 మంది ఎంపిలు, తొమ్మిది రాజ్యసభ్యులు ఉన్నా ప్రత్యేక హోదా సాధించలేకపోయారని విమర్శించారు. సొంత చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేయించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో మరో ఎంపి ఇరుక్కున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కారని చెప్పారు. అధికారంలోకి రాగానే మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి నేడు అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వస్తే వారంరోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని, ఇప్పుడు జిపిఎస్ తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. భారతదేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు బిగించడానికి అధికారులు వస్తే మీటర్లను పగులగొట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్నదాతల కోసం ప్రతి సంవత్సరం రూ.20 వేలు పెట్టుబడి కింద అందజేస్తామని హామీ ఇచ్చారు. తల్లికి వందనం పేరుతో ఒక ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అందరికీ రూ.15 వేలు వంతున అందజేస్తామని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ఆర్టీసీ ఛార్జీలు మూడుసార్లు వైసీపీ ప్రభుత్వం పెంచిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కోర్టులో దొంగతనం చేసి ఇరుక్కున్నారని ఆరోపించారు. జగన్ పులివెందుల నియోజకవర్గం నుంచి కాదు మంగళగిరికి వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వంద కిలోమీటర్ల దూరంలోని ప్రజలకు జిల్లా కేంద్రమైన తిరుపతికి వెళ్లడం కష్టమని, నెల్లూరు సమీపంలోని ఉందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీలో అందరూ పేదలే అని, అధికారంలోకి రాగానే తమను గమనించాలని లోకేష్‌ను కోరారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఎల్‌సీ బాబు దళిత డ్రైవర్‌ను హత్య చేసి జైలు నుంచి వస్తే ఆ ఎంఎల్‌సికి పూలమాలలతో స్వాగతం పలికారని, ఇంత నీచమైన పాలన జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని విమర్శించారు. అనంతరం కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబునాయుడిని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పరసా రత్నం, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్,

పనబాక కృష్ణయ్య, తీగల సురేష్‌బాబు, మండల టిడిపి కన్వీనర్ సర్వోత్తమరెడ్డి, జలీల్ అహ్మద్, కోట పట్టణ టిడిపి అధ్యక్షుడు షంషుద్దిన్ తదితరులు ఉన్నారు.



# శంకరాపురంలో విచ్చలవిడిగా రంగు రాళ్ల తవ్వకాలు

## అడ్డొచ్చిన ఫారెస్టు అధికారులపై దాడులు

**దాచేపల్లి, జూన్ 28, ప్రభాతవార్త:** శంకరాపురంలో రంగురాళ్ళ తవ్వకాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది.రంగురాళ్ళ కోసం తవ్వకాలు చేస్తూ, లక్షల సంపాదనకు అలవాటుపడి అడ్డొచ్చిన ఫారెస్టు అధికారులపై దాడులకు సైతం తెడబడుతున్నారు. పచ్చని కొండలను గునపం పోట్లతో గుల్ల చేస్తున్నారు. .రంగురాళ్ళ తవ్వకాలను అటవీ, పోలీసుశాఖలు ఎన్ని అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా రంగురాళ్ళ మాఫియా వాటిని బెడిసికొడుతూ యధేచ్ఛగా రంగురాళ్ళ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. తాజాగా మంగళవారం రాత్రి ఫారెస్టు అధికారులపై దాడి చేయడం కలకలం రేపింది.ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లా ఫారెస్టు అధికారి ఆదేశాలమేరకు మాదినపాడు గేటులో పగలు ఇద్దరు, రాత్రి ఇద్దరు రెగ్యులర్ గా విధులు నిర్వహిస్తుంటారు. మంగళవారం రాత్రి మా బీట్ ఆఫీసర్,మాడుగల బీట్ ఆఫీసర్ ఇద్దరు విధులు నిర్వహిస్తుండగా రాత్రి 9గంటల సమయంలో రంగురాళ్ళ ఆటోలో వస్తున్నాయని సమాచారం మేరకు శంకరాపురం వైపు వెళ్ళగా అటుగా రంగురాళ్ళతో వస్తున్న ఆటోను ఆపబోగా ఆటో ఆపకుండా దాచేపల్లి వైపు వస్తుందగా వెంబడించటం జరిగిందని రంగురాళ్ల తరలిస్తున్నవారు శంకరాపురంలో వారికి తెలిసిన వాళ్ళ ఇండ్లలో వెళ్ళిపోయి మరలా మేము వారిని వెంబడించబోగా రంగురాళ్ళ మాఫియా మా బీట్ అధికారులపై దాడి చేయడం జరిగిందని ఈ విషయాన్ని నిన్న రాత్రి 11గంటల సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరించామని తెలపారు . ఇలా మాపై రంగురాళ్ళ మాఫియా దాడి చేస్తే విధులు నిర్వర్తించలేమని ఫిర్యాదు చేశామని దానికి పోలీసులు స్పందించి పగలు ,రాత్రి మాకు రక్షణ కల్పిస్తామని అన్నారని ఫారెస్టు రేంజ్ అధికారి మురళి తెలిపారు.

# కురబలకు సహాకరించిన పార్టీకే మద్దతు

## - కురుబ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 28 ప్రభాతవార్త:** రాయలసీమలోని 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ఉన్న కురుబ, కురుమ కులస్తులకు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఏ పార్టీ అయితే పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కురుబ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు

సహకారమందిస్తుందో 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ కురుబ,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన గత నెల మే 28న స్థానిక యూత్ హాస్టల్ నందు ఎన్నిక చేయబడిన తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులను మీడియాకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతిలో కనకదాస కూడలి ఏర్పాటు,కనకదాస భవన నిర్మాణం కోసం 3 ఎకరాల భూమి,తిరుమలలో కనకదాస సత్రం ఏర్పాటుకు,రాయలసీమలోని 4 జిల్లాల్లో జిల్లాకు ముగ్గురు ఎమ్మెల్యేలు,ఇద్దరు ఎమ్మెల్సీలు,ఒక ఎంపి సీటు కోసం ప్రయత్నం,రాయలసీమకు ఒక రాజ్యసభ సభ్యుడు,కురుబలను ఎస్టీ జాబితాలో చేర్చడం కోసం,టిటిడి పాలకమండలిలో ఒకరికి స్థానం కల్పించేలా కమిటీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కురుబ,కురుమ సంఘం తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షుడు కె.రెడ్డికుమార్, అధ్యక్షుడు మంగిరి రెడ్డెప్ప, కార్యనిర్వాహక అధ్యక్షుడు డి. పోతయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.రమేష్,కార్యదర్శి టి.రవి,కోశాధికారి జి. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బి.శంకరయ్య, ఎం. రఘురాం, పి.శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి వచ్చే ఎన్నికల్లో అనుకూల పరిస్థితులున్నాయి

# ఇప్పుడు వర్గపోరులు వద్దు: చంద్రబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో అంతర్గ ్గత పోరును సృష్టించే దిశలో కొన్ని నియోజవర్గ ్గల్లో నాయకులు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు.అటువంటి వారు తీరు మార్చుకోవాలన్నారు.రాష్ట్రంలో టీడీపీ విజయానికి అన్ని అనకూలపరిస్థితులున్నాయన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో అంతర్గత సమస్యలు వెలుగులోకి రాకుండా ప్రజలంతా సమన్వయంతో వ్యవహరించాలన్నారు.నియోజకవరా ్గల ఇన్‌చార్జీల నియామకం,ఆయా నియోజకవర్గంలో నాయకుల పనితీరుపై బుధవారం తెలుగుదేశం పార్టీ అధినేత సమీక్షించారు.నాయకుల మధ్య విభేదాల పరిష్కారం, పార్టీలో చేరికలు, భవిష యృత్తు గ్యారెంటీపై ప్రచార కార్యక్రమం వంటి అంశాలపై



చర్చించారు.వీటిని ప్రజల్లోకి బలీయంగా తీసుకుని వెళ్ళాలన్నారు.వర్గపోరు ఉన్న స్థానాలపై చంద్రబాబు ఈ సమీక్షా సమావేశంలో మాట్లాడారు.మనం గెలుస్తున్న తరుణంలో అందుకు కృషి చేయాలన్నారు.గోపాల పురం నియోజకవర్గంలో టీడీపీ నేతల మధ్య విబేధాలు ఆయన పరిష్కరించారు.నియోజకవర్గ ఇన్‌చార్జీప వెంకటరాజు, పార్టీనేత బాపిరాజులతో మాట్లాడి సరిచేసారు. శ్రీకాళహస్తీ మాజీ ఎంఎల్ఎ ఎస్‌సీవీ నాయుడు గురువారం టీడీపీలో చేరనున్నారు.ఆయనతో ఆ నియోజకవర్గ నాయకులు కలిసి పనిచేయాలన్నారు.భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. వచ్చే నెల మొదటి వారం/ రెండో వారం నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీపై చంద్రబాబు జిల్లాల్లో ప్రణాళికలు రూపొందించారు.యువగళం పాదయాత్ర ఒక వైపు, భవిష్యత్తుకు గ్యారెంటీపై చంద్రబాబు ప్రచార యాత్రలు మరో వైపు ఉండనున్నాయి.

# రాయలసీమ సాగు నీటి వ్యవస్థపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు దశరధరామిరెడ్డి


**తిరుపతి,జూన్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రాయల సీమ సాగునీటి వ్యవస్థ వాస్తవ పరిస్థితి, అభివృద్ధికి



చేపట్టాల్సిన ప్రాధాన్యత కార్యాచరణకు స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టి, శ్వేతపత్రం విడుదల చేయాలని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరధ రామిరెడ్డి డిమాండ్ చేశారు. సాగునీటి మౌళిక వసతుల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సాగునీటి వ్యవస్థపై వాస్తవ పరిస్థితులను సమగ్రసమాచారంతో గాడిలో పెట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 2022-23 వ సంవత్సరానికి నీటిసంవత్సరం తుంగభద్ర, కృష్ణానదుల పరవళ్లతో పునీతమైందని, రాయలసీమ నుంచి ఈ నదులు నిరంతరం నీరు ప్రవహించినా, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టులో సగానికి కూడా నీరందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ సాగునీటి వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యతతో నిర్ణయాలు ముఖ్యమంత్రి తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఇన్‌చార్జి అధ్యక్షుడుగా విజయబాబు

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబుకు మరో అదనపు బాధ్యతను అప్పగించింది.కేబినేట్ హోదాలో అధికార భాషా సంఘం అధ్యక్షునిగా ఉన్న పి.విజయబాబుకు ప్రభుత్వం తెలుగు భాషా అభివృద్ది ్ద ప్రాధికార సంస్థ ఇన్‌చార్జీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పదవిలో గతంలో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గతంలో వ్యవహరించారు.ఆయన ఈ పదవికి రాజీనామా చేయడంతో ప్రభుత్వం విజయవాబును నియమించింది.సుదీర్ఘకాలం పాత్రికేయ రంగంలో పనిచేసిన విజయబాబు మంచి రచయిత.సాహిత్యం పట్ల, పలు భాషల పట్ల అవగాహన కలిగిన



వారు.ఆంగ్లంలోను.తెలుగులోను ఆయనకు సమపట్టు ్ట ఉంది.తెలుగు భాషా సాహిత్య ఔనతి తగ్గకుండా పామరులు సైతం సులభంగా గ్రాహ్యం చేసుకునే విధంగా సరళీకృతం కావాలన్నది విజయబాబు ఆకాంక్ష.పాలన పర వ్యవహారాల్లో మాతృభాషా వినియోగానికి ఆయన గురిచేస్తున్నారు.న్యాయవాది కుడా అయిన విజయవాబు సమాచార శాఖ కమీషనర్‌గా వ్యవహరించారు.

# దుర్గమ్మకు భక్తుల ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూన్ 28, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొబ్బరికాయ కొట్టాలి అంటే ఇరవై రూపాయలు సమర్పించాల్సిందే. కాంట్రాక్టర్లు భక్తుల నుండి రూ.20 వసూలు చేస్తున్నారని ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా పలు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన మెసేజ్ మరియు వీడియో ప్రచారం అవాస్తవమని రూ.15 లు కొబ్బరికాయ కొని రూ.20 భక్తులు సమర్పించుకున్నట్లు భక్తులు ఎవరూ అంగీకరించలేదు. అలాగే ఆలయ సిసి టీవి కెమెరాలు పరిశీలించినా ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలని, ఇటువంటి అవాస్తవ విషయాలు ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.- నిత్యన్నదాన విరాళం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు బాపట్ల చిట్టివారిపాలెంకు చెందిన దాసరి కృష్ణమూర్తి, అంకాలమ్మ'లు రూ.1,01,120/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.- ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు బుధవారం జి.జనర్ధనరావు భక్త



బృందం 75 మంది, ఎస్ సత్యనారాయణ ఉండవల్లి భక్త బృందం 70 మంది, సాయిలలితా భజన, గొల్లపూడి వారి బృందం 60 మంది, నీరెళ్ల పద్మజ బృందం 60 మంది, విజయవాడ పోలీస్ క్వార్టర్స్ భక్తబృందం 55 మంది, వివిధ ప్రాంతాలకు చెందిన భక్త బృందాలు మొత్తం 900 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది.

- శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమ గిరి ప్రదక్షిణ ఆహ్వానం : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్ధం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నె (ప ూ బొ వ ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లి ఖార్జున మహా మండపమునకు చేరు కుంటుంది. గిరి ప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో దర్భ ముళ్ల భ్రమరాంబ తెలిపారు.

# ఆగస్టు వరకు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుతకల్లు రైల్వే, జూన్ 28 ప్రభాతవార్త** ఽంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ప్రస్తుతం నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు రైళ్లను ఆగస్టు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సుబేదార్ గంజ్ నుంచి సికింద్రాబాద్ బయల్దేరే నెంబర్ 04121 వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఆగస్టు 31 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచి సుబేదార్ గంజ్‌కు బయల్దేరే నెంబర్04122 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07446 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 వీక్లీఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు, ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 వీక్లీ ఎక్ ్స‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాథపురంకు వెళ్లే నెంబర్ 07695 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి శుక్రవారం రామానాథపురం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07696 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు ప్రతిశుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్07189 వీక్లీ ఎక్ ్స‌ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు, ప్రతి ఆదివారం ఈరోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 25 వరకు, ప్రతి ఆదివారం నాగర్‌కోయిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఆగస్టు 27 వరకు, ప్రతి సోమ, బుధవారాల్లో పాట్నా నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03253 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం హైదరాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 07255 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్07256 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ ఒకటి వరకు, ప్రతి గురువారం దాణాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 03225 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03226 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 13 వరకు, త్రపి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీఎ క్ ్స‌ప్రెస్‌ను ఆగస్టు 13 వరకు, ప్రతి శనివారం బరౌనీ నుంచి కోయంబత్తూరు బయల్దేరే నెంబర్ 03357 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెంబర్ 30 వరకు,కోయంబత్తూరు నుంచి బరౌనీకు బయల్దేరే వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ, గూడూరు, జోలార్ పేటో, క్రిష్ణరాజాపురం) పొడిగించామన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త









# సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మన్యం జిల్లా పార్వతీపురం కురుపాంలో జగనన్న అమ్మఒడి బటన్ నొక్కి కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా విశాఖ విమానాశ్రయంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన డిప్యూటీ సీఎం, ఐటీ శాఖ మంత్రి



11లో

## రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో భారీగా పెరిగిన ఐటీ ఎగుమతులు



### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఐటీ రంగానికి అందిస్తున్న ప్రోత్సాహం కారణంగా నాలుగేళ్ళలో ఐటీ ఎగుమతులు 34శాతం పెరిగాయిని రూ. 240 కోట్ల నుంచి రూ. 677 కోట్లకు చేరాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోతా ్సహంతో ఐటీ రంగం గణనీయమైన వృద్ధి సాదించిందని అన్నారు. పలు దిగ్గజ కంపెనీలు తమ కార్యాకాలాపాలను రాష్ట్రంలో విస్తరిస్తున్నాయని విశాఖతో పాటు ద్వితీయ శ్రేణి పట్టణాల పైనా దృష్టిసారిస్తున్నాయని ఆయన తెలిపారు.

**వికేంద్రీకరణతో రాష్ట్ర నలుమూలలా అభివృద్ధి:**

రాష్ట్ర నలుమూలలా అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నినాదమని ఈమేరకు మిగతా 11లో

## వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ

### తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను



11లో

## అమ్మఒడి ద్వారా అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 226,30,50,000 కోట్ల రూపాయలు జమ

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



11లో

## జగన్మోహనరెడ్డి ప్రతిపక్ష నాయకులనుద్దేశిస్తూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉంది

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



జగదాంబ, జూన్ 26,ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి కురుపాం పర్యటనలో ప్రతిపక్ష నాయకులను ఉద్దేశిస్తు మాట్లాడుతూ వారి నోటికి అడ్డు అదుపులేదని, ఆ రౌడీల మాదిరిగా మేము తొడకొట్టలేమని, బూతులు తిట్టలేమని వాఖ్యానించడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి గారు మరి మీరు ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డుమీద కాల్చి చంపాలి, చెప్పులతో కొట్టాలి. చీపుర్లు చూపించాలంటు స్వరాన్ని పెంచి మాట్లాడిన మీ మాటలు మర్చిపోయారా అని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు ప్రశ్నించారు. మీరు ఒక ముఖ్యమంత్రి హోదాలో మీస్థాయి మరిచిపోయి పబ్లిక్ మీటింగ్‌లో నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి మర్చిపోయారా అని గంటా గుర్తుచేసారు. ఈ రోజు మీ మాటలు వింటుంటే గులివింద గింజ సామెతను గర్తుకొను ంది జగన్మోహనరెడ్డిగారు అని గంటా విమర్శించారు.

## శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చిన జగన్నాథుడు



11లో


## విశాఖ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

### ఘనస్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు

11లో

















# గంగవరం చర్చలు వాయిదాతో ఉద్రిక్తత

### పోర్టును సందర్శించిన పోలీసు కమిషనర్

### - గంగవరంలో భారీగా పోలీసు బలగాలు

### - వజ్ర వాహనాలతో అదనపు బలగాలు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

గంగవరం పోర్టు పరిసర గ్రామాలను నగర పోలీసు కమిషనర్ బుధవారం సందర్శించారు. శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించారు. గంగవరం పోర్టు సమీప దిబ్బలపాలెం ప్రహారీని కూలదోచి నిర్వాసిత కార్మికులు జెట్టీలోకి ప్రవేశిస్తారని అందిన సమాచారం మేరకు గంగవరం త్రీవ ఉద్రిక్తంగా మారింది. గ్రామంలో అడుగడుగునా పోలీసు బలగాలను మోహరించారు వజ్ర వాహనాలను సిద్ధం చేశారు పోర్ట్ నిర్వాసిత కార్మికుల సమస్యలపై కార్మికుల సమస్యలపై కలెక్టర్ సమక్షంలో నిర్వహించాల్సి న చర్చలు రోజురోజూ వాయిదా పరుస్తూనేపథ్యంలో నిర్వాసిత కార్మికులు ఆందోళనకు సాగరం బాటపడ్తారని వస్తు ్న్న సమాచారం మేరకు పోలీసుల పహారను పెంచారు. గంగవరం గ్రామంతో పాటు పోర్టు పరిసర ప్రాంతాలను విశాఖ పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మ విశాఖ సిటీ -2 డిసిపి నాగన్న హార్బర్ సౌత్ వెస్ ్ట ఎసిపిలతో కలిసి పరిస్థితులను సమీక్షించారు. అలాగే నిషేధాజ్ఞలను అమలు చేస్తున్నారు. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనన్న ఘర్షణ వాతావరణం గంగవరం పోర్టు ప్రాంతంలో నెలకొంది. జిల్లా కలెక ్ట ర్ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులు యాజమాన్య ప్రతినిధులు మధ్య చర్యలు మూడురోజులు వాయిదాలు పర్తూ వస్తున్నాయి. చర్చలపై కార్మికులు సహనం కోల్పోతున్నారు గంగవరం పోర ్ట దిబ్బపాలెం వద్ద నిర్మించిన అడ్డుగోడను కూల్చి జెట్టిలోకి ప్రవేశించే అవకాశముందనన ముందస్తు సమాచారం మేరకు పోలీసులగాలు గ్రామాల్లో సయితం మోహరించారు. దీంతో ఇక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిరా ్వసిత పోర్టు కార్మికులు 530 మంది తమ హక్కుల కోసం పోరాటాన్ని సాగర మార్గానికి మళ్లించే అవకాశముందన్న సమాచారం అటు పోలీసుల్ని ఆందోళనకు గురిచేస్తుంది. గంగవరం గ్రామంలో 144వ సెక్షన్ విధించారు.

## అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కరణం ధర్మశ్రీ తొలగింపు



11లో

## టిడిపితోనే గిరి గ్రామాలు ప్రగతిబాట

- ప్రజల సంక్షేమం కోరుతూ మేనిఫెస్టో - 6 కిలోమీటర్ల బైక్ ర్యాలీ

టిడిపి అరకులోయ నియోజక వర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్‌కుమార్



10లో

## కిడారి అడుగుజాడల్లో నడుద్దాం

### - టిడిపిని గెలిపించుకుందాం

### తెలుగు, యువత నాయకుడు కిల్లో శ్యామ్



10లో

# సంపద కేంద్రాల పనితీరుపై

## అనకాపల్లి డిపిఓ శిరీషారాణి ఆకస్మిక తనిఖీ



నక్కపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

నక్కపల్లిమండలంలో సంపదకేంద్రాల పనితీరుపట్ల అనకాపల్లి డిపిఓ శిరీషారాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈకేంద్రాల పనితీరు సక్రమంగా ఉండాలని సంభందిత సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని ఉద్దండపురం, సిహెచ్అగ్రహారం గ్రామపంచాయితీల పరిధిలోగల సచివాలయాలలో సంపదతయారీకేంద్రాలను ఇఓపిఆర్డి వెంకటనారాయణతో కలసి పర్యవేక్షించారు. వీదుల్లో పేరుకుపోయిన చెత్తను సంపదతయారీ కేంద్రాలకు తరలించాలని తద్వారా వీదుల్లోకూడా పరిశుభ్రవాతావరణం నెలకొంటుందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పొడగట్లవెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు పాపారావు, కార్యదర్శి నాగరాజు సిబ్బంది ఉన్నారు.

# జగనన్న సురక్షా పథకం సద్వినియోగం దిశగా బాధ్యతగా పనిచేయాలి



నక్కపల్లి, జూన్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా చేపడుతున్న జగనన్న సురక్షా పథకం సద్వినియోగం దిశగా ఈపథకంనకు సంభందించిన అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని అనకాపల్లి డిపిఓ శిరీషారాణి తెలియచేసారు. నక్కపల్లి మండలంలో ఉద్దండపురం, సిహెచ్అగ్రహారం గ్రామాలలో ఇఓపిఆర్డి వెంకటనారాయణతో కలసి జూలై 1వతేదీనుండి అమలవుతున్న జగనన్న సురక్షాపథకం తీరుతెన్నులపట్ల పరిశీలించారు. వాలంటీర్లు, గృహసారదులు కన్వీనర్లు ముందుగా గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేకు సంభందించిన ముఖ్యాంశాలను అడిగితెలుసుకున్నారు. ప్రజలకు ముఖ్యమైన 11వివిధరకాల సేవలకు సంభందించి దృవపత్రాలను అందచేసే విషయంలో వారికి పూర్తిగా అవగాహన కలుగచేసి అవసరమైన దృవపత్రాలను అందించే విధంగా సంభందిత భాద్యులు కృషిచేయాలన్నారు. ఈపథకం నిర్వహణలో భాగంగా అందచేసే టోకెన్ జనరేషన్ ప్రక్రయలను వివరించారు. దృవపత్రాలకు సంభందించిన నమోదు కార్యక్రమాలపట్ల తెలియచేసారు. జూలై 1వ తేదీనుండి నెలాఖరు 27వతేదీవరకూ కొనసాగే జగనన్న సురక్షాపథకంలో అర్హులంతా ఈపథకం సద్వినియోగం దిశగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, గృహసారదులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూమికాలువ గట్టు పునరుద్దరణ గట్టువేయించిన ఇరిగేషన్ ఏఈలోకేష్

వార్త ప్రభావం






పాయకరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త

మండలంలో నామవరం రెవెన్యూపరిధిలోని పిఎల్పురం జాతీయరహదారి ఎదురుగా ఏర్పాటుఅవుతున్న లేఅవుట్‌లో రియల్ ఎస్టేట్‌వ్యాపారులు భూమికాలువగట్టు ఆక్రమించారని నామవరంగ్రామసర్పంచ్ కురందాసుశివ ఇరిగేషన్ అధికారులకు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఇరిగేషన్ ఏఈ లోకేష్ ఆరోపణలు వచ్చిన భూమికాలువ వద్దకు వెళ్ళి పోయిన గట్టును తిరిగి వేయించారు. అక్కడ లేఅవుట్ వేస్తున్న కొంతమంది వ్యాపారులతో ఏఈలోకేష్ గట్టు తొలగింపుపై మాట్లాడినట్లు చెప్పారు. అయితే వ్యాపారులు అక్కడ గట్టు తొలగించినట్లు ఉన్నప్పటికీ తాము తొలగించలేదని కాలువ వరకూ తమస్థలం ఉన్నట్లు చెప్పారు. అయితే లోకేష్ వార్త దినపత్రికలో గట్టుతొలగించినట్లుగా వచ్చిన ఫోటోలు చూసి అక్కడ కొద్దిమేర గట్టువేయించారు. ఈమొత్తం స్థలం సర్వేచేయించమని తహసిల్దార్‌కు చెప్పామని సర్వేఅనంతరం భూమికాలువగట్టు భాగం నిర్ధారించి పటిష్టంగా గట్టువేయనున్నట్లు ఏఈలోకేష్ ఈసందర్భంగా తెలియచేసారు.

# టాప్‌రేట్‌లో టమోటా...కిలో రూ100- కాయకూరల ధరలకు కూడా రెక్కలు

పాయకరావుపేటరూరల్, జూన్ 28 ప్రభాతవార్త



దిగుబడి తగ్గడంతో టయోటా ధరలకు రెక్కలొచ్చాయి. క్రిందటివారంలో కిలో 20నుంచి 30అలాగే 40గా పెరిగి ఉన్నట్టుండి ఒక్కసారిగా కిలో రూ100కి చేరాయి. హోల్‌సేల్ మార్కెట్‌లలో కిలోరూ100 ఉండగా రిటైల్ మార్కెట్‌లో కాస్తఎక్కువగానే ధరలు పలుకుతున్నాయి. నిత్యం వంటకాలలో టమోటా కీలకపాత్ర పోషిస్తుంటాదన్న విషయం తెలిసిందే. కూరల్లోనూ చట్నీలలో అధికంగా వినియోగించే టమోటా కిలో రూ100కి చేరడంతో కొనుగోలుదారులు కొనేందుకు పెదవివిరుస్తున్నారు. కిలోటమోటాలు తూకంలో సుమారుగా ఒకమోస్తరుగా ఉన్నవి 10 తూగుతుంటాయి. దీన్ని బట్టిచూస్తే ఒక్కొక్క టమోటా రూ10గా ప్రస్తుత ధర ఉంది. రెండువారాల క్రితం కిలో రూ10గా ఉండే టమోటాలు ప్రస్తుతం గిరాకీతో 10రుపాయలకు ఒక్కటిగా పెరిగిన ధరగా ఉంది. కాయకూరలుకూడా టమోటాధరకు మేం ఏమాత్రం తీసిపోమన్నట్లుగా పెరిగిపోయాయి. గతంలో రూ20గా ఉండే వంకాయలు ప్రస్తుత ధర రూ50గా ఉంది. కిలోల వంతున బెండకాయలు 40, క్యాప్సికం80, అల్లం 300, పచ్చిమిర్చి 100 క్యారెట్50, బీట్‌రూట్ 50 గతంలో రూ10గా ఉండే ఆనభకాయ ప్రస్తుతం చిన్నసైజు రూ30గా ఉన్నాయి. ఆకుకూరలైన తోటకూర, గుంగూర, బచ్చలికూర, పాలకూరలు వీటిధరలు మాత్రం ఫరవాలేదనిపిస్తున్నాయి. ఒకమోస్తరు కట్ట రూ10లకు విక్రయిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్లే దిగుబడులు తగ్గడంతో కూయకూరల ధరలు విపరీతంగా పెరిగినట్లు తెలియచేస్తున్నారు. ఉల్లిపాయల ధరలు మాత్రం కిలో రూ12లకు సామాన్యులకు సైతం అందుబాటులో ఉన్నాయి.

# కిరణ్ కంటి వైద్యాలయం ద్వారా ఉచిత వైద్యం



గొలుగొండ జూన్ 28, ప్రభాతవార్త

కంటి శుక్లాలతో భాదపడే రోగులకు బుదవారం ఎఎల్ పురంలో కిరణ్ కంటి వైద్యాలయం ద్వారా ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. స్థానిక వినాయకుడి వద్ద ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరంలో రోగులకు కాకినాడ కిరణ్ అనుపత్రి వైద్య బృదం పరిక్షలు నిర్వహించారు. వైద్య పరిక్షలతో పాటు ఉంచి కంటి అఫరేషన్లు కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసామ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల మాస్కరనాయుడు మాట్లాడుతూ ఏజెన్సీకి ముఖద్వారంగా ఉన్న ఎఎల్ పురం కేంద్రంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరిక్షల్లో చుట్టుప్రక్కల గ్రమాల నుండి రోగులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. అలాగే ఏక్కవగా కంటి జబ్బులతో భాదపడే వారికి, ముసలివారికి,పేదలకు అందుబాటులో ఉండేలా ఈ శిభిరం ఏర్పాటు చేసామన్నారు. సద్వినియెగం చేసుకోని తగిన వైద్యం పోందాలన్నారు. రోగులకు అవసరమైన కంటి పరిక్షలతో పాటు, ఉచింగా అఫరేషన్ చేసి మరలా ఇక్కడకే చేర్చుతారని అన్నారు. మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేయడం జరగుతుందిన వైద్య సిబ్బంది తెలిపారు. వైద్య పరిక్షలు అనతరం కంటి అపరేషన్ కోరకు తీసుకోని వెళతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, సర్పంచ్, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, స్దానికి పెద్దలు, కంటి రోగులు పాల్గోన్నారు.

# అనుమతులు లేని హేచరీలపై చర్యలు తీసుకోండి

నక్కపల్లి, జూన్ 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం నెల్లిపూడి రెవెన్యూపరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా హేచరీ నడువుతున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని జాతీయమత్స్యకారసంఘం అనకాపల్లిజిల్లా అధ్యక్షులు కొవిరివెంకటేష్ అన్నారు. నెల్లిపూడి రెవెన్యూపరిధిలో హేచరీ కోస్టల్ ఆథారిటీద్వారా ఎటువంటి రిజిష్ట్రేషన్లు చేసుకుని ఉండలేదని హేచరీకి చుట్టుప్రక్కల రైతులనుండి కనీసం ఎన్‌ఓసి తీసుకోకుండా నడుపుతున్నారని ఆరోపించారు. హేచరీయాజమాన్యం పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఢిపార్టుమెంటునుండి ఎటువంటి అనుమతి పొందలేదని తెలిపారు. మెరైన్‌ప్రోడక్ట్సు ఢవలప్మెంటు ఆథారిటీ ద్వారాకానీ మత్స్యశాఖ ఢిపార్టుమెంటునుండి గాని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా హేచరీ నడుపుతున్నారని తెలిపారు. దీనిపై మత్స్యశాఖ ఎడిషినల్ డైరెక్టర్ నక్కపల్లి మండలతహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చానని అన్నారు. అనుమతులు లేని హేచరీ యాజమాన్యానికి విద్యుత్ కనెక్షన్ ఏవిధంగా ఇచ్చారో తెలియదని విచారణ చెయ్యాలని కోరారు.

# సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు : జగన్నన సురక్షపై విస్త్రతంగా తెలుపండి

## యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల చెరుకుంపాలెం, తంటికొండ సచివాలయాలను యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు బుధవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. చెరుకుంపాలెం సచివాలయంలో కార్యదర్శి షేక్ నాగూర్‌వల్లీ అధ్యక్షతన వలంటీర్లుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ జగన్నన సురక్షపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉండి పథకం అందలేదని ఒక్క పిర్యాదు కూడా తన దృష్టికి రాకూడదన్నారు. చెరుకుంపాలెం ప్రారంబోత్సవానికి సిద్దమైన సచివాలయం, రైతుబరోసా కేంద్రం, హెల్త్‌క్లినిక్ నూతన భవనాలను యంపిడిఓ పరిశీలించారు. తంటికొండ సచివాలయాన్ని కూడా తనిఖీ చేసారు. ఈకార్యక్రమంలో షేక్ నాగూర్‌వల్లీ, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్యశ, పశువైద్యసహాయకులు సుబ్బరాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీని సన్మానించిన గ్రామ వార్డు జిల్లా కమిటీ సభ్యులు

రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ (అనంతబాబు)ను గ్రామ వార్డు అసోసియేషన్ అల్లూరి జిల్లా కమిటీ నేతలు 27తేదీన అడ్డతీగల మండలం ఎల్లవరంలో వారి నివాసంలో కలిసి ఎమ్మెల్సీ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కా రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోముల కిషోర్‌కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొట్టబోయిన శ్రీనివాసుదొర, జిల్లా ఎగ్జిగ్యూటివ్ మెంబరు దొరబాబు, మండల ప్రెసిడెంట్ సుమ్మర్ల రాంబాబు, సింహాద్రి, దుర్గాప్రసాద్, బేబి, వెంకటేశ్వర్లు, సూర్య పాల్గొన్నారు.

# ఆకస్మిక అగ్నిప్రమాదంలో తాటాకుయిల్లు దగ్ధం : కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం



రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త

బుధవారం సాయంత్రం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ జమ్మిచావిడి గ్రామానికి చెందిన వేమా పార్వతి అనే గిరిజన మహిళకు చెందిన తాటాకు ఇల్లు ఆకస్మిక అగ్నిప్రమాదంలో కాలిపోయింది. ఇంటిలో పొయ్యి అంటించే ప్రయత్నంలో ఈప్రమాదం జరిగి కట్టుబట్టలతో మిగిలారు. సుమారు రూ.1లక్ష ఆస్థినష్టం జరిగిఉంటుందని సర్పంచ్ కొంగర మురళీకృష్ణ తెలిపారు. బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ వివరాలను అదికారులు దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు.

# ఆజాద్ అమృత్ మహోత్సవ్ భద్రతా వారోత్సవం

పాయకరావుపేటరూరల్, జూన్ 28 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఆజాద్ అమృత్‌మహోత్సవ్ భద్రతావారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌శాఖ వాహనంతో పాటుగా టోల్ అలాగే ఐఎంటి వాహనాలతో ర్యాలీనిర్వహించి ఆటోడ్రైవర్లకు అవగాహనా సమావేశం నిర్వహించారు. ట్రాఫిక్ సిగ్నల్సు, రూల్సు, నోడ్రింక్ డ్రైవ్, స్పీడ్, వాహనాలలో ప్రయాణికుల పరిమితి అలాగే ఎన్‌హెచ్‌ఎఐలో ప్రమాదాలను ఏవిధంగా తగ్గించాలనే ఇందుకు సంభందించిన అనేక విషయాలపట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హైవేఅధికారులు పిఎంరజనీకాంత్, ఎజిఎం శ్రీనివాసరావు, ఎస్ఎం ఆశోక్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్, టోల్ మేనేజర్ క్రిష్ణ, ఐఎంటి మేనేజర్ సత్యనారాయణ, ఐఎంఓ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై మ్యాన్‌హోల్సు

## మట్టిదిగిపోతూ గోతులు మయం అవుతున్న రోడ్డు - ఈ సమస్య ఎవరు పరిష్కరిస్థారు



పాయకరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త

ఏపీరిలయన్సుఫైబర్ స్థానిక లక్ష్మీథియేటర్ ప్రక్కన రోడ్డు మార్జిన్‌కు 5అడుగుల రోడ్డు మీద వేసిన మ్యాన్‌హోల్‌పై ప్రజలకు ఇబ్బంది వస్తున్నట్లు ప్రభాతవార్తలో ఒకశీర్షికన ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై పంచాయితీ ఈవో చంద్రశేఖర్ స్పందించి ఏపీఫైబర్ నెట్‌వర్కు ఇంజనీరింగ్‌శాఖ అధికారులతో మాట్లాడారు. దీనివల్ల రోడ్డుమీద ప్రయాణించే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ఒకవేళ ఇబ్బందులు వస్తే మేము చూసుకుంటామని చెప్పారు. అందుకు పంచాయితీ అంగీకరించి ప్రభాతవార్తలో వచ్చిన వార్తకథనాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కాగా ఈరోజు మ్యాన్‌హోల్ దగ్గర వాటర్ దిగిపోయి గొయ్యిపడింది. ఈగొయ్యిపడి పదిరోజులైనా ఇటు రిలయన్సుఫైబర్ సిబ్బంది గాని అటు పంచాయితీగాని పట్టించుకోలేదు. పగటిపూట ప్రయాణికులు రోడ్డుగొయ్యి తప్పించుకుని వెళ్తున్నారు. రాత్రిపూట ఈగొయ్యి కనిపించక అనేకమంది పడిపోతున్నారు. కారువెళ్ళాలంటే అసలే ఇరుగ్గాఉన్న ఈరోడ్డుమీద ఇబ్బందికరంగా ఉంటుంది. ఈమ్యాన్‌హోల్‌తో పాటు రిలయన్సుకు సంభందించిన అనేక పైపులు ఈరోడ్డు అంతా తవ్విపెట్టి రోడ్డుపూడ్చి వేసారు. రేపు రిలయన్సులో ఎలాంటి ప్రాబ్లం వచ్చినా ఈరోడ్డు అంతా తవ్విపైపులు తీయాల్సిందే. అప్పుడు ఈరోడ్డుమీద ప్రయాణం చేయడానికి ప్రయాణికులకు వీలుపడదు. వాస్తవానికి రిలయన్సుయాజమాన్యం ఈపైపులన్నీ పెట్టుకునేందుకు ఒకస్థలం అద్దెకు తీసుకుని ఆస్థలంలో ఈపైపులు ఏర్పాటుచేయాలి. కానీ రిలయన్సుయాజమాన్యం డబ్బుఖర్చులేకుండా అతితెలివి ప్రదర్శించి రోడ్డును తవ్వి ఈపైపులైనుల ఏర్పాటుచేసి ప్రజలను ఇబ్బందిపెట్టే పనికి పూనుకున్నారు. దీనికి పంచాయితీ అధికారులు వత్తాసు పలికారు. వాస్తవానికి రిలయన్సుసంస్థ పైపులైన్లు వేసుకునేందుకు టవర్లు పెట్టుకునేందుకు సెంట్రల్‌గవర్నమెంటు అమోదం పొందుతుంది. సెంట్రల్ గవర్నమెంటు కూడా ప్రజలు ఇబ్బందిపడకుండా పైపులైన్లుగాని టవర్లుగాని వేయాలని చెపుతోంది. కానీ రిలయన్సు యాజమాన్యం అది పాటించకుండా ప్రజలను ఇబ్బందిపెట్టే ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. అధికారులు కూడా ఇలాంటి సంస్థలకు వత్తాసు పలికి ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలకు నడుం బిగిస్తుంది. తక్షణమే లక్ష్మీదియేటర్ ప్రక్కన మ్యాన్‌హోల్ వద్ద దిగిపోయిన గొయ్యి పూడ్చడంతో పాటు మేన్‌హోల్ రోడ్డుమధ్యలో వేసిన పైపులైన్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆర్‌బికేల ద్వారా వరివిత్తనాలు పంపిణీ ప్రారంభం

గొలుగొండ జూన్ 28, ప్రభాతవార్త



రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్దం చేసిదని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, సుర్ల వెంకట గిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. ఎఎల్ పురం, చీడిగుమ్మల, జోగంపేట, చోద్యం, రావణాపల్లి, గుండుపాల అర్‌బికే వద్ద బుదవారం రైతులకు విత్తనాలను రైతులకు అందజేసారు. ప్రభుత్వం వ్యవసాయానికి చేయూతగా నిలుస్తు సకాలంలో విత్తనాలను రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసిదన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాలల్లో విత్తనాలు సిద్దంగా ఉంచామని ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ తెలిపారు. అర్‌జిఎల్, సాంభామసూరి, 1064తో పాటు గట్లు వెంట జల్లేందకు కందులు, రాగులు సఫరా చేస్తున్నారు. వీటితో పాటు ఏరువులు,పురుగుమందులు అర్‌బికేల్లో సిద్దంగా ఏన్నాయని తెలిపారు. ఎఎల్‌పురంలో సర్పంచ్,జిల్లా వైఎస్అర్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, వైస్‌ఎంపిపిలు సుర్ల అదినారాయణ, జక్కు నాగమణి, జువ్వల దేముడు,పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, చీడిగుమ్మల సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపిటీసి లెక్కల అప్పలనాయుడు, అయా సచివాలయాల వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గోన్నారు.

# వర్షాలు ప్రారంభంలోనే పూడికతీత పనులు



గొలుగొండ జూన్ 28,ప్రభాతవార్త

వర్షాలు ప్రారంభంలోనే పంచాయితీలో అన్ని గ్రామాల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు పాతమల్లంపేట సర్పంచ్ మామిడి అధిలక్ష్మీ తెలిపారు. పంచాయితీ హేమ్లెట్ గ్రామాలు ద్వారాకానగరం, హుగ్గంపేట, నిమ్మగెడ్డ, భీమనిపట్నం, కోత్తపాలెంతో పాటు శివరారు గ్రామాల్లో కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తోగించి పారిశుధ్యం పనులు చేపట్టామన్నారు. వర్షాలు ప్రారంభంలోనే ఈ పనులు పూర్తిచేస్తే రోగాలు నివారనకు దోహదపడుతుని, గ్రామలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిశరాల పరిశుభ్రత పాటించాలని పంచాయితీ నుండి అన్ని విదాల సహకారం గ్రామాలకు ఉంటుదన్నారు. ఈపనులను తమ మామ గెడ్డం నానాజీ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# బక్రీద్ పండుగ ఏర్పాట్లపై పోలీసుల సమావేశం

రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త



ఈనెల 29 తేదీన జరుగనున్న బక్రీద్ పండుగ ఏర్పాట్లపై రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌లు ముస్లిం పెద్ధలుతో సమావేశాన్ని నిర్వహించారు. బక్రీద్ పండుగ నిర్వహణ వివరాలను సిఐ పెద్ధలను అడిగి తెలుసుకున్నారు. పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, మసీద్ కమిటీ అద్యక్షులు యూసఫ్‌బాజీ, ముతపల్లి మహ్మద్ ఆలీ,ఉపాధ్యక్షులు దావూద్,సుల్తాన్, సెక్రటరీలు లతీఫ్, శ్రీను, పకీర్ మసీద్ ఇమామ్, మునవర్ హుస్సేన్ పాల్గొన్నారు.

**ఆటో డ్రైవర్లు నిబంధనలను పాటించాలి : ఎస్ఐ కె.షరీఫ్**

ఆటోడ్రైవర్లు నిబంధనలను పాటించాలని జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆటో డ్రైవర్లతో జరిగిన పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, డ్రెస్ కోడ్ పాటించాలని, వేగంకన్నా ప్రాణం మిన్న అని ఎస్ఐ పలు అంశాలను వివరించారు. వాహనాల నడిపేటప్పుడు ప్రమాద ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# 3,557 మంది అమ్మఒడికి అర్హూలు : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో 3,713 మంది అమ్మఒడి పథకానికి అర్జీలను చేసుకోగా వాటిలో 3,557 మంది అర్హత పొందారని యంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. సచివాలయాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్ 157 మంది, బడదనాంపల్లి 177 మంది, చెరుకుంపాలెం 187 మంది, చికిలింత 236 మంది, దూసరపాము..187 మంది, గడుఒకుర్తి 149 మంది, జెడ్డంగి 237 మంది, కింద్ర 259 మంది, లబ్బర్తి..281 మంది, లొదొడ్డి..120 మంది, రాజవొమ్మంగి..1 సచివాలయం పరిధిలో 403 మంది, రాజవొమ్మంగి 2 సచివాలయం 284 మంది, శరభవరం..178 మంది, తంటికొండ 211 మంది, వంచంగి 292 మంది, వాతంగి 199 మంది అమ్మఒడికి ఎంపికయ్యారని అన్నారు.

# కారు ఢీ కొని యువకుడు దుర్మరణం

సింహచలం ప్రభాతవార్త 28జూన్

ద్విచక్ర వాహనము కారు ఢీ కోనడంతో ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన సింహచలం గ్రామం ఆరోగ్య కేంద్రం చోటు చేసుకుంది. పోలీషులు వివరాలు ప్రకారము ఎస్. రాయవరపు మండలము ఇందిరా కోలని చెందిన ఎమ్. మనోహర్ సింహచలం ఎస్.సి కోలనీ బంధువులకు ఇంటికి 3 రోజుల క్రితం వచ్చిన తిరుగు ప్రయాణంలో గ్రామికా కేంద్రం వద్ద గోశాల నుండి వస్తున్న కార్‌ని ఢీకోనడంతో పైకి ఎగిరి రోడ్డు మీద పడడంతో ఆక్కడ ఆక్కడకే మృతి చెందాడు. పోలీషులు కేసు నమోరు చేసి గోపాలపట్నం సి.ఐ. నరసింహం ఆధ్వర్యంలో ఎస్.ఐ. రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు విత్తనాల పంపిణీ చేసిన మంత్రి అమర్నాద్

కశింకోట జూన్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట వ్యవసాయ కేంద్రం వద్ద రాష్ట్రా మంత్రి గుడివాడ అమర్నాద్ చేతుల మీదుగా భుదవారం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతులకు పక్షపాతి అని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు.ప్రతి రేతుకు రైతు భరోస కింద నగదు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కశింకోట అనకాపల్లి ఎంపీపీలు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,గోర్లి సూరిబాబు కశింకోట మండల జడ్పిటీసి దంతులూరి శ్రీధర్ రాజు,వైస్ ఎంపీపీ జిల్లా అధికారి ప్రతినిధి మల్ల బుల్లిబబు వ్యవసాయ కేంద్ర అధికారిని స్వప్న ఎంపీడీవో వి.వి.రవికుమార్ తహసిల్ధార్ జి.సత్యనారాయణ టి.డి.కే సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదు

## పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత బయ్యవరం గ్రామానికి టీడీపి కోర్ కమిటీ ఏర్పాటు

## బయ్యవరం గ్రామ టీడీపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న-మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



కశింకోట,జూన్ 28 ప్రభాతవార్త

క్రమశిక్షణఖు మారుపేరు టీడీపీ అని పార్టీలో గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని మాజి శాసనసభులు నియోజికవర్గ టీడీపి ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పార్టీలో కష్టపడే వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. బుధవారం కశింకోట మండలం, బయ్యవరం గ్రామ టీడీపి విస్తృత స్థాయి సమావేశం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపి ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గోన్నారు. ఈ సంధర్భంగా పార్టీలోకి జాయిన్ మహిళా నాయుకులను ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా బయ్యవరం గ్రామ టీడీపికి కోర్ కమిటీని నియమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో వైకాప చేస్తున్న అవినీతిని అవినీతిని బయటపెట్టాలని, టీడిపి హయంలో జరిగిన అభ్రుద్ధిని ప్రజలకు వివరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి, రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, రాష్ట్ర రైతు కర్యదర్శి గోంతిన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు షేక్ బాబర్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, చిది రెడ్డి ప్రాసాద్, సూర్యనారాయణ, శ్రీనివాసరావు చామంతుల శ్రీనివాసరావు, గొల్లవిల్లి ప్రవీణ్, అప్పల నాయుడు, కలగా సన్యాసి నాయుడు, నానాజీ, బయ్యవరం గ్రామ టీడీపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కశింకోట నూరి మసీదు నూతన కమిటీ ఎన్నిక

కశింకోట జూన్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట నూరి మసీదు నూతన కమిటీ ఎన్నిక రాష్ట్ర ఒక్ భూ బోర్డు ఆదేశాలు మేరకు మండల కేంద్రమైన కేంద్రమైన కశింకోట నూరి మసీదు నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షనిగా సయ్యద్ రహమతుల్లా, ఉపాధ్యక్షులుగా జిల్లా మైనార్టీ సెల అధ్యక్షులు ఎండి కరిముల్ రెహమాన్ ఆలియాన్ బాబర్, మరో ఉపాధ్యక్షుడు ఎస్ ఎం అలీ, కోశాధికారిగా అబ్దుల్ రబ్బాని, సయ్యద్ రహమతుల్లా బొకారి, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ రషీద్ ఖాన్, మహమ్మద్ రహమద్ హుస్సేన్, నయ్యద్ యహమ్మద్ మహబూబ్ సుభాని,షేక్ పీర్ సాహెబ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాలకు నియమింపబడ్డారు.

# అందరి సహకారంతో ప్రేమసమాజం అభివృద్ధి

## -అధ్యక్షులుగా ఎన్నికవ్వడం నా పూర్వజన్మసుకృతం

జగదాంబ, జూన్28, ప్రభాతవార్త



అందరి సహకారంతో మరింతగా ప్రేమసమాజం అభివృద్ధి చెందడానికి కృషిచేస్తానని నూత అధ్యక్షులు బుద్ధశివాజీ తెలిపారు. ప్రేమ సమాజం నూతన కమిటీ పదవి భాధ్యతలను చేపట్టిన కార్యక్రమం బుధవారంఉదయం ప్రేమసమాజం సమావేశ మందిరంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయగా, ప్రముఖ కవైద్యులు డాక్టర్ విశ్వేశ్వరరావు వారందరికి నియామక పత్రాలను అందచేసారు. అనంతరం జరిగిన సమావేశంలో బుద్ద శివాజీ ప్రసంగిస్తూ ప్రేమసమాజం స్థాపించి 93వ సంవత్సరంలోకి అడుగిడుతుందన్నారు.తాను గతంలో ఉపాధ్యక్షులుగా చేసానని, ఇప్పుడు ఏకగ్రీవంగా ఎన్నికల్లో సమాజానికి అధ్యక్షుడిగా ఎన్నికకావడం ఆనందంగా ఉందని, ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఎన్నికైన కమిటీలోని వారంతా సైనికుల్లా ప్రేమసమాజం అభివృద్ధికి పనిచేయాలని పిలుపునిచ్చారు. కంచర్లరామబ్రహ్మ కుటుంబ సభ్యుల సేవలు ప్రేమసమాజానికి మరువలేనివని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.ప్రేమసమాజంలో నిరాశ్రయులు,అనాధలు సుమారు 300 మంది వరకు ఉన్నారని,కోవిడ్‌సమయంలో ఒక్కరు కూడా చనిపోలేదని, అదే ప్రేమ సమాజం గొప్పతనం అన్నారు. గోశాల నిర్వహణ చేపడుతున్నామన్నారు. అనాధ బాలలను, పేదవారిని అట్టడుగు వర్గాల వారిని, పిల్లలు చూడలేని తల్లిదండ్రులను ప్రేమసమాజంలో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. రాగద్వేషాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రేమసమాజం నడుస్తుందన్నారు. ప్రేమసమాజంలో భాధ్యతలు నిర్వహించిన వారు ధన్యులని తెలిపారు. అందరి సహకారంతో మరింతగా ప్రేమసమాజం అభివృద్ధి చేస్తానని ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఉపాధ్యక్షులు మట్టపల్లి హనుమంతరావు, కేశప్రగడ నరసింహామూర్తి, గౌరవ కార్యదర్శి కె.హరిమోహన్‌రావు, గౌరవ కోశాధికారి ఎంవివికె గుప్తా, సంయుక్త కార్యదర్శులు వి.మోహన్‌రావు, వికె సురేష్‌కుమార్, ఎస్.గౌరీ ప్రసాదరావు కోఆప్టడ్ సభ్యులు ఎం.రాంజీ, డివిబాలజీకుమార్, వి.మోహన్‌రావు,జె.మహేష్‌చంద్ర, ఎస్.అప్పలరాజు పాల్గొన్నారు. మాజీ అధ్యక్షులు కంచర్ల రామబ్రహ్మం,వేగి సత్యనారాయణ, బొడ్డేటితాతారావు, ఉప్పల భాస్కరరరావు, శరగడం సత్యనారాయణ, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌కి గ్యారెంటీ చైతన్య బస్సుయాత్రకు విశేష స్పందన



జగదాంబ,జూన్26,ప్రభాతవార్త

'భవిష్యత్‌కి గ్యారెంటీ' చైతన్య బస్సుయాత్ర పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో శ్రీహరిపురంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి పేద, బడుగు, బలహీనవర్గాల ఎదుగుదలకు కారణమయ్యారన్నారు. అంతేకాకుండా పేదలకు అందుబాటులో టిడ్కో ఇళ్లను ఏర్పాటు చేయడంలో విశేష కృషిచేసారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, అధిక సంఖ్యలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జగన్నాథస్వామి రథోత్సవాల్లో ఆర్యవైశ్యుల ప్రసాదం పంపిణీ

జగదాంబ,జూన్26,ప్రభాతవార్త



విశాఖ నగరంలో జరుగుతున్న జగన్నాథస్వామి రథోత్సవాల సందర్బంగా ఆర్యవైశ్య యువజన సంగం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యంతో తయారుచేసిన పులిహోర ప్రసాదం భక్తులకు పంపిణి చేసారు. బుధవారం ఉదయం 9గంటలకు టర్నర్ చౌల్ట్రీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాదులు ఎంకె శ్రీనివాస్, ఎంకె.వెంకటేష్‌లు ప్రారంభించిన అనంతరం జగన్నాథస్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజగోపాల్‌రెడ్డి పాల్గొని భక్తులకు ప్రసాదం వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నల్లూరి నూకరాజు, కార్యదర్శి పూసర్ల సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా భక్తులకు ప్రసాదం పంపిణి కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగన్నాథస్వామి ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్యసంఘం వారు భక్తులకు ప్రసాదవితరణ కార్యక్రమం చేపట్టడం ముదావహం అన్నారు. కార్యక్రమ చైర్మన్ కందుల సురేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు స్వచ్ఛందంగా విరాళ రూపంలో అందించిన పచారీ సరుకులు,నగదు మొత్తంతో 100 కేజీల బియ్యంతో తయారుచేసిన పులిహోరను భక్తులకు పంపిణిచేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి గ్రంధి దుర్గాప్రసాద్, కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు ఆరిశెట్టిదినకర్, సభ్యులు సుగ్గుశివకుమార్, కె.వి.రమణయ్య, పూసర్లసంజీవరావు, కంకటాల సతీష్, విశ్వేశ్వరరావు,పిఆర్ఓ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చంద్రమోహన్ చిత్రగీతాలు

జగదాంబ, జూన్ 28, ప్రభాతవార్త



విశ్రాంత పోలీస్ అధికారి, గాయకుడు మహమ్మద్‌ఖాన్ స్థాపించిన 'గీత్-సంగీత్' ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అలనాటి కథానాయకుడు చంద్రమోహన్ నటించిన చిత్రగీతాలతో ఝుమ్మంది నాదం శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. అమ్మాజీరావు, కళ్యాణి పాడిన చిలిపి నవ్వుల నిన్ను చూడగానే, మహమ్మద్‌ఖాన్, శైలజా మీరజ్ పాడిన నీలి మేఘమా జాలి చూపుమా,భయ్యా శ్రీనివాస్,డా.కృష్ణహారిక పాడిన సీతాలు సింగారం, డా.కెఎల్‌రావు, శ్రీదేవి పాడిన చిటికేయవే చినదాన, పి.రాంబాబు,డా.నీహారిక పాడిన కంచికి పోతావా కృష్ణమ్మా, రమేష్‌పట్నాయక్ పాడిన చేతికి గాజుల్లా, నాగు, లయ పాడిన నీ చూపులు గారడి చేసెను వంటి గీతాలు ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసారు. తొలుత బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెబ్బిల్లి రవికుమార్‌తో సినీ నటులు ఎస్.కె.మిశ్రో, విశాఖ సంగీతకళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు కలిసి జ్యోతిప్రజ్వలన చేసారు. భీశెట్టి వెంకటేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సన్‌మూర్తి, కళాసంస్థల ప్రతినిధులు కెవి సత్యనారాయణ, వర్రెనాంచారయ్య, విజయరమణి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతమ్మ బాగున్నావా తల్లి

## -జగనన్న పలకరింపు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో అమ్మఒడి 4న విడత పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ నవ యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్సార్సీపీ మహిళ జోనల్ ఇన్‌చార్జి బెందాళం పద్మావతి కలిసిన సందర్భంలో అదే అనురాగం అదే ఆప్యాయత తో పద్మావతమ్మ బాగున్నావా తల్లి అని పలకరించారని ఆమె తెలిపారు. ఈసందర్భంగా చరిత్రలో మరువలేని మరుపురాని ప్రజాసంకల్పయాత్ర జ్ఞాపకులను నెమరు వేసుకుని ఆయన నన్ను అభినందించడం ఎంతో సంతోషం ఆనందదాయకంగా ఉందని పద్మావతి అన్నారు.

# ఢిల్లీలో ఘనంగా పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమాలు

## భారతదేశపు పూర్వపు ప్రధాని పి వి నరసింహారావు 102వ జయంతి

విశాఖపట్నం జూన్ 28, ప్రభాతవార్త



భారతదేశు పూర్వపు ప్రధాని పి వి నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఢిల్లీలో పీవీ నరసింహారావు ఘాట్ వద్ద పీవీ నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి సుధాకర్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాదనాయుడు జాతీయ బీసీ నేతలు ఘనంగా పీవీ నరసింహారావు కి నివాళులర్పించారు. అనంతరం పోతుల ప్రసాద్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు హయాంలో అనేక రకమైన సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆంధ్రప్రదేశ్ కే వన్నెతెచ్చినటువంటి తెలుగు బిడ్డని బహు భాషా కోవిడి అనేక రకమైన ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన నేతని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనర్జీ ఆఫ్ ఇండియాగా ఇండియన్ ఆయిల్ ఖ్యాతి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త




ఇండియన్ ఆయిల్ చమురు, గ్యాస్ , పెట్రోకెమికల్స్ ప్రత్యామ్నాయ ఇంధన వనరలు సహా దాదాపు అన్నింటిలో కార్యకలాపాలు నిర్వహిస్తూ ఎనర్జీ ఆఫ్ ఇండియా గా ఖ్యాతి గడించిందని ఇండియన్ ఆయిల్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ తెలంగాణ, ఏపీ స్టేట్ హెడ్ బీ అనిల్‌కుమార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ 500కంపెనీల జాబితాలో 142వ స్థానంలో ఉందన్నారు. ప్రతిరోజూ సుమారు 30మిలియన్ల మంది భారతీయల కలలు, ఆకాంక్షలకు తోడ్పాటు అందిస్తూ 36268 5రిటైల్ అవుట్‌లెట్ ల నెట్‌వర్క్ ద్వారా ఇండియన్ ఆయిల్ విలువైన పెట్రోలియం ఇంధనాలను దేశంలోని ప్రతి మూలకు చేరుస్తుందన్నారు. సంస్థకు 132ఏవియేషన్ ఇంధన కేంద్రాలు 108ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్లు 14.6కోట్ల వినియోగదారులతో సహా కస్టమర్‌లకు ప్రతిరోజు దాదాపు 27లక్షల సిలిండర్‌లను అందజేస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా పీవోఎల్ ఉత్పత్తులను నిల్వ చేయడానికి పంపిణీచేయడానికి కంపెనీ 120డిపోలు, టెర్మినల్ భ్వారీ నెట్‌వర్క్‌ను కలిగి ఉందన్నారు. ఛోటు అండ్ మున్నా ఛోటూ 5కేజీల మినీ వంట గ్యాస్ సిలిండర్ 2కేజీల మున్నా... నగరాలు పట్టణాలకు వలస పోతుండటంతో పాటు స్థానిక చిరునామా లేని వ్యక్తులు అతి తక్కువగా గ్యాస్ వనియోగించేవారికి అనువుగా ఉంటుదన్నారు. మిస్డ్ కాల్ సదుపాయం ఇండేన్ రీఫిల్ డెలివరీ కోసం కొత్తది పొందడం కోసం మిస్డ్ కాల్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ చాలా సౌకర్యవంతంగా ఉండేలా జనవరి 2021లో కనెక్షన్ ప్రారంభించబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సీజీఎం సీసీ ఎస్ఆర్ వీ వెట్రి సెల్వకుమార్, సీజీఎం ప్లానింగ్ కోఆర్డినేషన్ వీ బాలసుబ్రహ్మణ్యం సీజీఎం రిటైల్ సేల్స్ సుబ్రాత్‌రాత్, ఎల్పిజీ జీఎం యోగార్ని సురేష్ పాల్గొన్నారు.

# స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్‌కి కేవీబీ విరాళం

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



కరూర్ వైశ్యా బ్యాంక్, తన సిఎస్ఆర్ చొరవలో భాగంగా విశాఖలోని ఇంటిగ్రేటెడ్ గెరియట్రిక్ అండ్ పల్లియేటివ్ కేర్ కేంద్రానికి మద్దతుని ఇస్తోంది వయోవృద్ధులు అనారోగ్యంతో అంతిమదశలో వున్న రోగులకి సంరక్షణ అందిండానికి గాను ఒక బ్లాక్ నిర్మాణం కోసం స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారికి రూ. 1.60కోట్లు మంజూరు చేసింది. ఈమేరకు కేవీబీ డైరెక్టర్ బిరమేష్‌బాబు రూ. 50లక్షల డిమాండ్ డ్రాఫ్ట్‌ని స్నేహ సంధ్య ట్రస్టీలకి అందజేసేరు ఆ ఫౌండేషన్ కి ఇది రెండో విడతగా విడుదల చేసిన నిధులను ఆ సందర్భంగా చెప్పారు. వయోవృద్ధులకి తీవ్ర అనారోగ్యంతో వున్న రోగులకి సంరక్షణ, స్వాంతన అవసరమైన కాలంలో వారికి ఆశ్రయం అందిస్తున్న కాలంలో వారికి ఆశ్రయం అందిస్తున్న సంస్థలు కొన్ని వున్నాయని స్నేహ సంధ్య ఏజ్‌కేర్ ఈ కే ంద్రాల ద్వారా సాహాయం చేస్తున్నందుకు తమకు సంతోషంగా వుందన్నారు. ఫౌండేషన్ ట్రస్టీలు వైద్యులు సిబ్బంది చేస్తు్న కృషికి అభినందిస్తున్నాను అన్నారు.

# గవర కులస్తులు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

## వైకాపా నాయకుల కోసమే నవరత్నాలు -వైకాపా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తాం

## రాష్ట్ర బీసీ సాధికార గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు మేరకు అనకాపల్లి పట్టణం గవరపాలెంలోని స్థానిక దిబ్బ వీధి, నాగేంద్ర స్వామి గుడి యళ్లపు వారి వీధి ప్రాంతంల్లో రాష్ట్ర బీసీ సాధికార గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర బదీసీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి వైకాపా నిరుంశ పాలనను ప్రజలకు వివరించారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే గవర కులస్తులందరికీ న్యాయం జరుగుతుందని గవర కులస్తుల్ని గుర్తించింది. తెలుగుదేశ పార్టీ అని, గవర కులస్తులందరూ ఐక్యంగా ఉండి వచ్చే ఎన్నికల్లో మళ్లీ నారా చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పీలా రామారావు యల్లపు జగన్నాధరావు పీలా శ్రీనివాసరావు పొలిమేర సన్యాసినాయుడు సిలపర్శెట్టి శ్రీనివాసరావు పొలిమేర సన్యాసినాయుడు, సిలపర్శెట్టి శ్రీనివాసరావు శివాజీ వేగి కృష్ణా కాండ్రేగుల రాము పీలా రమణారావు, శరగడం సంతారం, పెంటకోట శ్రీనివాస్ గోల్డ్ వాసు ఆల్ల జగన్, కర్రి మహాలక్ష్మినాయుడు హరి యల్లపు త్రినాధరావు పెంటకోట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పండగలా వ్యవసాయం ..రైతులకు కొరతలేని సాయం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, జూన్ 28, ప్రభాతవార్త



వ్యవసాయం పండగని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరూపించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కానీ వ్యవసాయం దండగ అని చంద్రబాబునాయుడు అంటే.. కాదు వ్యవసాయం పండుగ అని సీఎం అన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినాణ్యమైన పంటలు పండించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి జగన్మోహన్‌రెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులకు రాయితీపై మంజూరు చేసిన విత్తనాలను అందజేసిన అనంతరం అనకాపల్లి మండలం గొల్లపేట భూపతి పాలెం గ్రామాలలో మంత్రి బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గొల్లపేట గ్రామంలో సుమారు 7లక్షల రూపాయలు పథకాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న రామాలయంవద్ద మండప నిర్మణానికి మూడు లక్షల రూపాయలు ఇదే గ్రామంలో ఉన్న ఆంజనేయసా ్వమి గుడి అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు మంత్రి అమర్నాథ్ కేటాయించారు. ఈ గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అనుకున్న లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ లబ్ధి పత్రాలను అందజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. వ్యవసాయం దేశానికి వెన్నెముఖ అని నమ్మిన జగన్మోహన్‌రెడ్డి పంట దిగుబడి పెరిగేందుకు ఎరువులు విత్తనాలను రాయితీపై అందించడమే కాకుండా ఆయా పంటలపై వ్యవసాయ శాఖఅధికారుల నిరంతరం పర్యవేక్షణ ఉండేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. అనకాపల్లి ప్రాంతం కాబట్టి రైతలుకు ఎటువంటి సాహాయం గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు సమస్యలు పరిష్కారానికి శ్రీకారం - గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం అంటున్న అవంతి

## -భీమిలి నియోజకవర్గం నగరపాలెం



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మదురవాడ జోన్ 2 నగరప్పాలెం బుధవారం జరిగిన గపడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొని నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం జగనన్న అందించిన సంక్షేమ పథకాలు అమలు కోసం జగనన్న సురక్ష కార్యక్రమం కోసం (6కాస్టర్ లలో ) 436ఇళ్ళు గడపగడపకు వెళ్ళి ప్రజలు తో మాట్లాడి వివరించిన భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మహిళతో అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఉన్నోడికి కొమ్ము అయి ప్రతి పద మధ్య తరగతి వాడి కళ్ళల్లో ఆనందమే చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని మహిళలకు అన్ని విధాలా పెద్దపీట వేసిందని మీరంతా ఆయన పక్షాన నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ని గెలిపించి మరింత మంచి పాలన అందించడానికి తోడ్పాటు ఇవ్వాలని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా బుడుగు బలహీనుల వర్గాల వారి కోసం తండ్రి ఒక అడుగు వేస్తే జగనన్న పది అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని గత ప్రభుత్వ పాలనలో నేడు ఉన్నవాడు ఏడుస్తున్నాడు అని భావితరాలు పది కాలాలు చెప్పుకునేలా నూతన సంస్కరణలు తో పాలన అందిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపును అడ్డుకోవడం ఎవరి తరం కాదని మాట్లాడారు. నాలుగేళ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అవంతి గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు తో అవినీతికి పాలనకు పరాకాష్ట అయితే వాలంటీర్లు తో వివక్ష చూపని పాలనకు జగనన్న పాలన ప్రజలు అభిప్రాయం అవంతి గత ప్రభుత్వం పాలనలో పేదోడు ఏడిస్తే జగనన్న పాలనలో నేడు ఉన్నవాడు ఏడుస్తున్నాడు అని భావితరాలు పది కాలాలు చెప్పుకునేలా నూతన సంస్కరణలుతో పాలన అందిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపును అడ్డుకోవడం ఎవరి తరం కాదని మాట్లాడారు. నాలుగేళ ్ళ పాలనపై ప్రజలు అభిప్రాయం అవంతి గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు తో అవినీతి కి పాలనకు పరాకాష్ట అయితే వాలంటీర్లు తో విపక్ష చూపని పాలనకు జగనన్న పాలన నిదర్శనం మహిళలు అంటూ జై జగన్ జై అవంతి అటూ నినాదాలతో హోరెత్తించారు. కాలనీలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయో అని ప్రజలు ను అవంతి అడగగా బాపూజీ నగర్ ఆదిత్యనగర్ గోపి వీధి, అంగన్వాడి వీధిలలో అవంతి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు బాపూజీ నగర్‌లో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదిత్య నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని గోపి వీధి అంగన్వాడీ వీధిలలో డ్రైనేజీ పై పలకలతో మినీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ సమస్యలు పరిష్కారం కి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతోషం తో ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వం అధికారులు వార్డు వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్ లు గృహసారధులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పిసిఎల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం అయిన ఆడారి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



విశాఖ హెచ్పిసిఎల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఏపిఎంఎస్ఎంఈడిసి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం తరపున ఉపాధి అవకాశాలు సమన్వయం చేయుట కొరకు నియమించిన పుర్రె సురేష్ నియామకాన్ని ఆడారి ఆనంద్‌కుమార్ తెలియజేసారు. ఈసమావేశంలో నియోజకవర్గం పరిధిలో గల నిరుద్యోగ యువతకు అర్హులైన అభ్యర్ధులకు ఉపాది అవకాశాలు కల్పించవలసిందిగా తెలుపుతూ ఆ ఉపాధి కల్పించే



విషయాలలో సమన్వయం కొరకు గాను విశాఖ పశ్చిమ నియోజకవర్గం సురేష్ యాదవ్ ని నియమించినట్లు ఇక నుంచి కల్పించవోవు ఏ ఉపాధి అవకాశాలైనా సరే పుర్రె సురేష్ ద్వారా చేవట్టవలసిందిగా తెలిపారు. తద్వారా పశ్చిమ నియోజకవర్గం లో పారిశ్రామిక ప్రాంతం యువకులకు మంచి భవిష్యత్తు యువకులకు మచి భవిష్యత్తు కల్పిస్తారని తెలియపరిచారు ఈకార్యక్రమంలో విశాఖ విజయనగరం, అనకాపల్లి జిల్లాల ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు జిఎల్ వి నరేష్ డిపో సత్యనారాయణ, ఆడారి హరీస్, హెచ్పిసిఎల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మోడీ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు

## -ముఖ్యఅతిధి మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్



జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

9సంవత్సరాల మోడీ సుపరిపాలన పురస్కరించుకుంటు గృహ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా 18 వా వార్డు ఎంవిపిలో గత 9 సంవత్సరాలుగా మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధికార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పివిఎన్‌మాధవ్ బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ, దామోదర్‌యాదవ్ విశాఖజిల్లాజనరల్ సెక్రటరీ, విశాఖ ఈస్ట్ కన్వీనర్ మురళీకృష్ణంరాజు, సాయిసుదర్శన్, దిలీప్, స్పందన, కిషోర్‌యాదవ్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకు కొత్తవలస బ్రాంచ్ ప్రారంభం



జగదాంబ, జూన్ 26, ప్రభాతవార్త

పంజాబ్ నేషనల్ బ్యాంకు విశాఖపట్నం సర్కిల్ పరిధిలో, తమ 66వ శాఖను కొత్తవలసలో బుధవారం బ్యాంక్ జోనల్ మేనేజర్, హైదరాబాద్ దీపక్ కుమార్ శ్రీవత్సవ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం బ్యాంక్ సర్కిల్ హెడ్, డిజిఎం వి.నీలిమ, బ్రాంచ్ మేనేజర్ ఎస్.చైతన్య పాల్గొన్నారు. ఈ బ్రాంచ్‌లో అన్ని రకాల లోన్లు అనగా బంగారు రుణాలు, ఇంటి రుణాలు, కారు రుణాలు, ఎంఎస్ఎంఇ తదితర రుణాలు అందిస్తామని తెలిపారు.

# భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర



గాజువాక, జూన్ 28, ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రాబాబు నాయుడు ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర బుధవారం పశ్చిమనియోజకవర్గంలో శ్రీహరిపురం మెయిన్ రోడ్ సాయిబాబా గుడి పక్కన బహిరంగ సభ ఎమ్మెల్యే గణబాబు అధ్యక్షతన జరిగింది. భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, పోలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, సీనియర్ నాయకులు గండా బాబ్జీ, మాజీ ఎమ్మెల్యే కోలా లలితకుమారి, భీమిలి ఇంచార్జి కోరాడ రాజబాబు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వార్డు ప్రెసిడెంట్, సెక్రటరీ, క్లస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా అవసరాలకు మాత్రమే అమ్మఒడి డబ్బులు వినియోగించాలి: కలెక్టర్ మల్లికార్జున్‌రావు





గాజువాక, జూన్28, ప్రభాతవార్త

జగనన్న అమ్మఒడి ద్వారా వచ్చిన నగదును విద్యార్ధినీ, విద్యార్థులు విద్య అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్‌రావు తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడుపూరు నందు జగనన్న అమ్మఒడి జిల్లా స్థాయి నాల్గవ విడత కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రుపాయలు విద్యా సంభందిత పథకాలకు వినియోగిస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. నడుపూరు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుధి కళ్యాణి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్లు, ఎస్ఎస్ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు 24వ మహాజన సభ ఖాతాదారుల ఆదరణతో మరింత ముందుకు

## - చైర్మన్ కె.రాంబాబు



విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ది కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ 24వ మహాజన సభ బుధవారం అట్టహాసంగా జరిగింది. మద్దిలపాలెం సమీపంలోని ఎమ్ఆర్‌సీ కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో బ్యాంకు అధ్యక్షులు కొమ్మారెడ్డి రాంబాబు అధ్యక్షత వహించారు. బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరు రఘునాధరావు మాట్లాడుతూ బ్యాంకు స్థాపించినప్పటి నుంచి 24 ఏళ్లుగా తనకు సహకరించిన విధంగా నూతనంగా వచ్చిన అధ్యక్షులకు కూడా సహకరించాలని సభ్యులను కోరారు. అనంతరం నూతన అధ్యక్షులు కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ దేశార్థికవ్యవస్థకు అనుగుణంగా బ్యాంకు కార్యకలాపాలు సాగిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ మెరుగైన ఫలితములను సాధించిందని సభ్యులకు వివరించారు. ఖాతాదారుల ఆధారాభిమానాలతో ఇప్పటికి రాష్ట్రంలోని పలు జిల్లాలో 25 శాఖలను నెలకొల్పామని, రానున్న కాలంలో మరిన్ని శాఖలను ఏర్పాటు చేయనున్నట్టు అధ్యక్షులు సభ్యులకు తెలియజేశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను సభ్యులకు అధ్యక్షులు ఈ సందర్భంగా పరిచయం చేశారు. అనంతరం బ్యాంకు ముఖ్య నిరా ్వహణాధికారి కె.శ్యామ్‌కిశోర్ మహాసభ చర్చనీయాంశములు సభ్యులకు చదివి వినిపించారు. 2022-23 సంవత్సరమునకు బ్యాంకు 24వ పరిపాలనా నివేదిక, ఆడిటురిపోర్టు, బడ్జెట్‌కు మించి అయిన అదనపు వ్యయం, ఆడిట్ రిపోర్టు ప్రకారం 2022-23 సంవత్సరంలో బ్యాంకు సాధించిన నికరలాభము బైలానెం.44ను అనుసరించి పాలకవర్గము వారి సిఫారసుల మేరకు కేటాయింపులు చేయుట, 2023-24 సంవత్సరమునకు పాలకవర్గము వారి సిఫారసుల ప్రకారం బ్యాంకు బడ్జెటును, 2023-24 సంవత్సరమునకు సంబంధించిన బ్యాంకు లెక్కలను ఆడిటు చేయుటకుగాను గార్టర్డ్ ఎకౌంటెంటును ఆడిటరుగా నియమించుట వంటి అంశాలను సభ్యులచే ఆమోదింపచేశారు. 2022-23 సంవత్సరంలో నిర్వహించిన బ్యాంకు ఆడిటర్లు బ్యాంకును 'ఏ' గ్రేడుగా శ్రేణికరించారని సభ్యులకు తెలుపుతూ, షేర్ హోల్డర్‌లకు 13శాతం డివిడెండ్‌ను అధ్యక్షులు వారు ప్రకటించడంతో సభ్యులంతా హర్షద్వానాలతో సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంకు రూ. 773 కోట్ల డిపాజిట్లను కలిగి, రూ.469 కోట్లు రుణాలను మంజూరు చేసి, రూ.9.32 కోట్ల నిఖర లాభంతో ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన సభ్యుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు ఎం.రాఘువేంద్రరావు, బి.నాగేశ్వరరావు, ఆర్.వెంకటేశ్వరరావు, సి.పి.రామారావు, ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు, డాక్టర్ వై.రమేష్, సిహెచ్. శ్రీనాథవెంకటేశ్వరరావు, డాక్టర్ మోటూరి శ్రీరామకృష్ణ, రేవు రత్నకుమారి, పి.హారీష్, కేసీఎస్. గురుప్రసాద్, బి.పుల్లయ్య, పి.సత్య నారాయణలు పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **SIMBORU LAKSHMI** D/o **SIMBOTHI APPARAO** R/o Kasireddi palem, Rolugunta, Anaka palli changing my name from Simboru Lakshmi to Simbothi Lakshmi D/o Simbothi Appa Rao henceforth being called as **SIMBOTHI LAKSHMI** for all purposes.

(Ro.No. 14169)

★ I, **CHEKURI PRASANNA** W/o **CHEKURI ATCHUTA RAMARAJU** R/o 14-12-15, Bhanoji Thota, Gajuwaka, Vizag changing my name from Chekuri Prasanna to Pericharla Prasanna W/o Chekuri Atchuta Rama Raju henceforth being called as **PERICHARLA PRASANNA** for all purposes.

(Ro.No. 14194)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## గడ్డి మందు త్రాగి గృహిణి మృతి

ఎస్.రాయవరం, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలోని గెడ్డపాలెం గ్రామానికి చెందిన గృహిణి గడ్డి మందు త్రాగి మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ఇచ్చిన సమాచారం మేరకు గెడ్డపాలెం గ్రామానికి చెందిన మాదేపల్లి అమలావతి (39) తన భర్త అయిన మాణిక్యం ఈ నెల 26వ తేదీ రాత్రి కూర బాగా వండలేదని కోప్పడగా అదే రాత్రి 11గం.ల సమయంలో గడ్డి మందు త్రాగినట్లు ఫిర్యాదు అందిందన్నారు. తన భర్తను భయ పెట్టేందుకు గడ్డిమందు తాగినట్లు తన కుమార్తె తలపు సంధ్యకు తెలిపిందన్నారు. మరుసటి రోజు ఉదయం 9గం.ల సమయంలో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కెజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం మరణించినట్లు తెలిపారు. అమలావతి కుమార్తె సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రాణం చాలా విలువైనది : నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు

### ఘనంగా ఆజాద్ అమృత్ మహోత్సవం -విద్యార్థులతో ముఖాముఖి







నక్కపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

ప్రాణం చాలా విలువైనదని అటువంటి ప్రాణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.నారాయణరావు పిలుపునిచ్చారు. ఆజాద్ అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు- కాగిత టోల్‌ప్లాజా యాజమాన్యం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండలంలోని ఉద్దండపురం ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతపై సిఐ నారాయణరావు గ్రామస్తులతోని, విద్యార్థులతోని ముఖాముఖి నిర్వహించారు. ముందుగా రోడ్డు భద్రతపై తీసుకోవలసిన ముఖ్య విషయాలపై విద్యార్థులకు సీఐ నారాయణరావు, టోల్ ప్లాజా మేనేజర్ దారపు రెడ్డికృష్ణలు కలిసి ఒక డిబేట్ నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఒక కుటుంబ వ్యవస్థలో ఏ ఒక్కరికి ఏం జరిగినా ఆ కుటుంబం మొత్తం అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా వాహనాలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎడమవైపు కుడివైపు పరిశీలనతో పాటు ప్రధానంగా ఇరువైపులా అప్రమత్తంగా వాహనం నడపాలని, అలా నడిపినప్పుడే సురక్షితంగా అనుకున్న గమ్యస్థానానికి చేరుకోగలుగుతాం అని అన్నారు. వాహనం నడిపే వాళ్ళు త్రాగి నడపడం మంచిది కాదని దానితోపాటు వేగవంతమైన ప్రయాణం ఎంచుకోవడం కూడా మంచిది కాదని సూచించారు. చిన్నారులు వాహనాలు నడపరాదని తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించవద్దని చెప్పారు. వాహనం నడిపే వాళ్ళు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల చాలా కుటుంబాలు నష్టపోతున్నాయని తద్వారా చిందరవందరగా మారుతున్నాయని అన్నారు. సేఫ్టీ విభాగం నిర్వహించే అనేక భద్రత కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు నడుచుకుంటే ఏ కుటుంబం నష్టపోదు తద్వారా ఎవరికి నష్టం కలగదు అనుకున్న గమ్యానికి చేరుకోగలుగుతామని ,ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం టోల్ ప్లాజా మేనేజర్ దారపు రెడ్డి కృష్ణ, ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్, ఏజీఎం శ్రీనివాస్, ఎస్ఎం.అశోక్, సేఫ్టీ అధికారి అజయ్, ఐఎంటి మేనేజర్ సత్యనారాయణ, ఐఎంటి అధికారి ప్రేమ్ కుమార్, శివ నాగరాజులు ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై స్లైడ్స్ వేసి అవగాహన కల్పించడంతోపాటు సీఐ నారాయణరావు, ఎస్సై శిరీషల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, మహిళా పోలీస్ తుమ్మ లోనిక, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పలు ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## మరం, చొక్కా కుటుంబాలను పరామర్శించిన కొప్పిశెట్టి



నక్కపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

టిడిపి సీనియర్ కార్యకర్త మరం సూర్యనారాయణ, మరో నాయకుడు చొక్కా రాజేష్‌లను మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ బుధవారం పరామర్శించారు. మండలంలోని రాజయ్యపేట, బోయపాడు గ్రామంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకుడు మరం సూర్యనారాయణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇది ఇలా ఐటిడిపి ఇన్‌చార్జి చొక్కా హరీష్, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డంతో వారిని కూడా పరామర్శించారు. ఆయనతోపాటు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, బోయపాడు మత్స్యకారు నాయకులు, టిడిపి మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపల్లె అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ కొండలరావు, మటం శ్రీనివాసరావు, పిక్కి అప్పలరాజు, వాసుపల్లి శివాజీ, పిక్కి కాశి, వాసుపల్లి రాము, సూదుల శ్రీను, వాసుపల్లి ఏసు, చోడిపల్లి కోదండరావు, సిరిపల్లి సురేష్, గరికిన జయకృష్ణ, పిక్కి నాగేశ్వరరావు, వాసుపల్లి బుజ్జి, సిరిపల్లి అప్పారావు, పిక్కి శివాజీ, మరం అప్పారావు, సిరిపిల్లి సూరి తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం



నక్కపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

విజయవాడలోని ఉన్న దుర్గాదేవి ఆలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు బుధవారం దర్శించుకున్నారు. వీరితోపాటు వీసం రామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు.



## రిజిస్ట్రేషన్ సేవలు ఇక సులభతరం

### ఈ స్టాంపింగ్ సేవలు ప్రారంభం : మదర్ మీ సేవ నిర్వాహకురాలు సత్యవతి

చింతపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ సేవలు ఇక సులభతరం కానున్నాయని, ఈ స్టాంపింగ్ సేవలు కూడా ప్రారంభం అయ్యాయని స్థానిక మదర్ మీ సేవ నిర్వాహకురాలు కే.సత్యవతి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ స్థానిక సాయిరాం హోటల్ ఎదురుగా రెండు (పై అంతస్తు) ఉన్న మదర్ మీ సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్, ఈ స్టాంపింగ్ సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందని, ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేయబడునని తెలిపారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని పదేళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి తమ వద్ద స్టేట్ బ్యాంక్ అకౌంట్ చేయబడునని, స్టేట్ బ్యాంక్ ఎకౌంట్ కలిగినవారు తమ వద్ద డిపాజిట్, విత్ డ్రాలతోపాటు, ఏటీఎం యాక్టివేషన్ సేవలు పొందవచ్చునని, ఏటీఎం యాక్టివేషన్ చేయించుకుని లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ సదుపాయం పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడుని పరామర్శించిన మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జూన్ 28,ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చోడవరంలో చేరుకుని శెట్టి లక్ష్మణుడుని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం సమస్యలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు మీరు త్వరగా కోలుకొని తెలుగుదేశం పార్టీ గెలుపుకు సహకరించాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని మీకు తోడుగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారని ఆరోగ్యం జాగ్రత్తగా ఉంచుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడుతుల మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పేదల దినోత్సవం



భీమునిపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

మనిషి తీసుకునే పౌష్టికాహారం ఆధారంగా పేదరికాన్ని గుర్తించ వచ్చని రోజుకు 2,250 కేలరీల ఆహారాన్ని తీసుకోని వారిని పేదలుగా ప్రభుత్వం గుర్తించిందని పౌష్టికాహారం అందని వారిని పేదలుగా గుర్తించినట్లయితే మన దేశంలో కోట్లాది మంది పేదలు ఉన్నట్లు నిర్ధారించవచ్చునని అంతర్జాతీయ పేదల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్టను సందర్శించిన భీమునిపట్నం డైట్ అధ్యాపకులు సారిపల్లి త్రినాధరావు ఉదయం పాఠశాల అసెంబ్లీ సమయంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండడంతో ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఉపాధ్యాయులు, ఛాత్రోపాధ్యాయులు పాఠాలు చెబుతుండగా పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. టీచింగ్ డైరీ ఎలా రాయాలో ఉదహరించారు. విద్యార్థులకు పాఠం చెప్పి వారిచే చక్కగా సమాధానాలు రాబట్టారు. బోధనాభ్యసన సామగ్రిని ఎలా వినియోగించాలో ఛాత్రోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కామన్వెల్త్ కామన్ హంగర్ అనే సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సరైన తిండి, పౌష్టికాహారం లభించని కారణంగా బరువు తక్కువగా పుడుతున్న పిల్లల్లో అత్యధిక శాతం భారత్‌లోనే ఉన్నట్లు తేలిందని దేశంలోని పిల్లల్లో 43శాతం బరువు తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని తెలియజేశారు. విద్యార్థులు, ఛాత్రోపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యసన సామగ్రిని ప్రదర్శించారు. బాగా తయారు చేసి ప్రదర్శించిన విద్యార్థులను, ఛాత్రోపాధ్యాయులను సారిపల్లి త్రినాధరావు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తరళ్ జిల్లా సమన్వయకర్త జె. శంకర్, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, ఛాత్రోపాధ్యాయులు కీర్తి, శ్రావణి, సోనియా తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ ప్రభుత్వ 9 ఏళ్ళ పరిపాలనలో మున్సిపల్ అభివృద్ధి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, జూన్ 28,ప్రభాతవార్త

విశాఖజిల్లా తూర్పు నియోజకవర్గ మున్సిపల్ 12వ వార్డ్‌లో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ మురళీమోహన్ రాజు ఆధ్వర్యంలో నరేంద్రమోదీ ప్రభుత్వ 9 ఏళ్ళ పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇచ్చిన నిధులు, సంస్థలు వివరాలు కరపత్రాలు ఇంటింటికీ ఇచ్చి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమనకి ముఖ్యతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌ను మంజూరు చేసినాది నరేంద్ర మోదీ ప్రభుత్వమని అలాగే విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ మధ్య, సికింద్రాబాద్ నుండి తిరుపతి మధ్య రెండు వందే భారత్ ట్రైన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం మోదీదేనని ఇంకా విశాఖపట్నం నగర అభివృద్ధికి, 62 ప్రాజెక్టులకు రూ.2077.23 కోట్లు నిధులు మంజూరు చేశారని కురుసా తెలిపారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి మురళీమోహన్ రాజు, కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు జైతి ప్రభాకర్, 12వ వార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ప్రదీప్, బీజేపీ చేనేత సెల్ కన్వీనర్ తెడ్లపు అప్పారావు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి లంక శ్రీరామ్, టిఏస్ఏస్ ప్రసాద్, జిల్లా నాయకులు రాజు, పెద్దారెడ్డిల పద్మ, జిల్లా వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా ఫలాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. చదువుకుంటేనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుండి జగనన్న అమ్మఒడి నిధుల విడుదలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు అమ్మ ఒడి ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక కాఫీ హౌస్ నుండి తిలకించారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష 1 వెయ్యి 170 మంది విద్యార్థులకు రూ.151 కోట్ల 75 లక్షల 50వేలను ప్రభుత్వం జమ చేసిందన్నారు. అమ్మ ఒడిని సద్వినియోగం చేసుకుని చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఇంటర్మీడియట్ తరువాత విద్యార్థులు బయట ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలని స్పష్టం చేశారు. ఏజెన్సీ నుండి బయటకు వెళితే పోటీ ప్రపంచంపై అవగాహన వస్తుందన్నారు. జిల్లాలో 5.50 లక్షల మహిళా పాపులేషన్ ఉందని మహిళలు చదువుతో సమాజం రూపు రేఖలు మారిపోతాయన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యా ప్రమాణాలు మరింత మెరుగు పడాలని అన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగు పరిచి నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. విద్యా రంగానికి రూ.62వేల కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించారని పేర్కొన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, బూట్లు, టై విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు విద్యాదీవెన, వసతి దీవెన ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నతంగా చదివించే బాధ్యతలు ముఖ్యమంత్రి జగనన్న చేపట్టారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నారని చెప్పారు. పిల్లలను పాఠశాలలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ శతక బుల్లిబాబు, జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పాడేరు ఎంపిపి ఎస్.రత్నకుమారి, కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు, పాడేరు పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



భీమునిపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో బుధవారం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జిల్లా జోన్ ఆధ్వర్యంలో వేములవలస గ్రామం శ్రీ వెంకటేశ్వర స్కూల్‌లో ఉచితనేత్ర వైద్య శిబిరం జరిగినది. విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ పెద్దవాల్తేర్ విశాఖపట్నం సహాయ సహకారాలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కె.అప్పలస్వామి నాయుడు, మాజీ సర్పంచ్ వేములవలస, ఎ.గణేష్ కరెస్పాండెంట్ వెంకటేశ్వర స్కూల్, ఎం.వి.సత్య సాయికుమార్ విశాఖపట్నం జిల్లా జోన్ కో-ఆర్డినేటర్ ఇ.సాయి కృష్ణ, విశాఖ ఐ హాస్పిటల్ కో-ఆర్డినేటర్, కె.తమ్ము నాయుడు, కన్వీనర్ గొట్టుపల్లి భజన మండలి, డి.శరత్ కుమార్, జోనల్ యూత్ కో-ఆర్డినేటర్, కె.గోపి మెడికల్ షాప్ ఓనర్, కె.లక్ష్మణమూర్తి, పి.వీరబ్రహ్మం ఆనందపురం సేవలో పాల్గొన్నారు. ఓ.పి.90 మంది, ఆపరేషన్ పదినవారు 10మంది, మిగిలిన వారికి బిపి, షుగర్ పరీక్షలు చేయడం జరిగింది, కంటికి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.

## టీడీపీతోనే గిరి గ్రామాలు ప్రగతి బాట

### ప్రజల సంక్షేమం కోరుతూ మేనిఫెస్టో - 6కిలోమీటర్ల బైక్ ర్యాలీ

### -టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, జూన్ 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ విజయంతోనే గిరిజన గ్రామాలు ప్రగతి బాట పడతాయని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్ చార్జి, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చినలబుడు పంచాయితీ పరిధిలోకి వచ్చే హట్టగూడ గ్రామంలో ఆ పార్టీ నియోజకవర్గం తెలుగు యువత సీనియర్ నాయకుడు కిలో శ్యామ్ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు సభాధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయం తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమని చెప్పారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గిరిజన ప్రాంతం లో కనిపిస్తుందన్నారు. వైసిపి పార్టీ పాలనలో గిరిజన అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే తాగునీరు, రోడ్లు, వైద్యం వంటి సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయంతో మన్యంలో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. వైసిపి పార్టీకి దమ్ముంటే జీవో నెం.3ను తిరిగి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాక్షస పాలనను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రజలందరూ వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను విమర్శిస్తున్నారని చెప్పారు. అనంతరం ప్రజలకు భవిష్యత్తు, టీడీపీ మినీ మేనిఫెస్టోకి ఆకార్షితులై పంచాయితీ పరిధిలోని ఏడు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు టీడీపీలోకి చేరారు. వారికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ టిడిపి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో నాయకులు మాట్లాడుతూ గతంలో టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి మేలు చేసే విధంగా ఉండటంతో తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు వారు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా చినల బుడులో నెలకొన్న తాగునీటి సమస్యను సొంత నిధులతో పరిష్కరిస్తానని మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు. దీంతో గిరిజనులు చప్పట్లతో కిడారిని అభినందించారు. అంతకు ముందు స్థానిక సినిమా హాలు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు అతిథి గృహం నుండి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, ఇతర నాయకులు యువతతో కలిసి ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించి, హట్టగుడ గ్రామంలో ఏర్పాటు చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. టిడిపి అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు, మండల మాజీ వైస్ ఎంపీపీ పొద్దు, అమ్మన్న హుకుంపేట అధ్యక్షులు కొర్ర తులసిరావు దుంబ్రిగుడ అధ్యక్షులు తుడుము సుబ్బారావు, అనంతగిరి అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు, పెదబయలు ప్రధాన కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు, హుకుంపేట ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, నరేంద్ర, బిడ్డా లక్ష్మణ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, టీడీపీ సీనియర్ నాయకులు త్రినాధ్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, పిట్ట గుండన్న, సిహెచ్ అప్పలరాజు, సివేరి ఇచ్చావతి, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు ఎన్.ప్రసాద్, సుందర్ రావు, అరకు పార్ల మెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కె సుబ్బారావు, కె భాస్కరరావు, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దన్నాయి రమేష్, మాజీ సర్పంచ్ సిహెచ్ వెంకటరావు, సుబ్బారావు, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శులు ఎల్‌బి కళావతి, కిల్లో సన్యాసమ్మ, కిముడు మహేశ్వరీ, బొరి బొరి లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షురాలు ద్రౌపతి, ఆర్తి, టిడిపి నియోజకవర్గం అధికార పార్టీ ప్రతినిధి కొర్రా నీరజ లక్ష్మీ కుమారి, నూకరత్నం, 6 మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని తెరిచి గిరిజనులకు ఇవ్వాలి : జెడ్పీటిసి బాలయ్య



చింతపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

చింతపల్లిలో గల ఆధార్ సెంటర్ మూసి వేయడం వలన ఈ మండల గిరిజనులు చాలా ఇబ్బంది పడుతున్నారని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆధార్ సెంటర్ లో అవకతవకలు జరిగినట్లు తెలిసి కలెక్టర్ ఆధార్ సెంటర్ మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఆధార్ సెంటర్ మూసి వేయడం వలన ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని కావున కలెక్టర్ వెంటనే ఆధార్ సెంటర్ పునఃప్రారం భం చేసి అర్హులైన ఈ ప్రాంత గిరిజన అభ్యర్థికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కలెక్టర్ వెంటనే స్పందించి చింత పల్లిలోని ఆధార్ సెంటర్ పునఃప్రారంభంచి ఒక గిరిజన నిరుద్యోగికి అవకాశం కల్పించాలని ఈసందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాంగి గణబాబు, యూత్ నాయకుడు పాల్గొన్నారు.

## కిడారి అడుగుజాడల్లో నడుద్దాం...టిడిపిని గెలిపించుకుందాం

### తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్



అరకులోయ, జూన్ 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అడుగుజాడల్లో నడుచుకుంటూ టిడిపి విజయానికి కృషి చేద్దామని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గ తెలుగు యువత సీనియర్ నాయకుడు కిల్లో శ్యామ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చినలబుడు పంచాయతీ పరిధిలోకి వచ్చే హట్టగూడ గ్రామంలో టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అరకులోయ నియోజకవర్గం తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి తెలుగు యువత తరఫున కృషి చేస్తానని చెప్పారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ బలోపేతం చేస్తామన్నారు. భవిష్యత్ విజయం తెలుగుదేశం పార్టీ దేనని ఆకాంక్షించారు. తమ పంచాయితీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిడిపి విజయంతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తెలుగు యువత తరపున యువత అందరూ కలిసి పార్టీ అఖండ విజయానికి తీవ్రంగా కృషి జరుపుతామని చెప్పారు. స్థానిక సినిమా హాలు సమీపంలో ఉన్న ఓ అతిథి గృహం నుండి కిడారి శ్రావణ్ కుమార్‌తో కలిసి బైక్ ర్యాలీగా హట్టగుడ గ్రామం చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకులోయ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో ప్రతిభ చాటిన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



పాడేరు, జూన్ 28,ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిన్న జరిగిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో పాడేరు డిగ్రీ కళాశాల విద్యార్థుల వివిధ సాంస్కృతిక పోటీల లో ప్రతిభ సాధించారు. జానపద నృత్యాలలో థింసాకు బి పవన్ అండ్ టీంకు ద్వితీయ బహుమతి పి.జగన్ అండ్ టీంకు దేశభక్తి గ్రూప్ డాన్స్‌కు తృతీయ బహుమతినీ సాధించారు. అలాగే వకృత్వ పోటీలలో డి.దివ్యభారతి థర్డ్ బిఎస్సి బిజెడ్‌హెచ్ ద్వితీయ బహుమతి సురేఖ సెకండ్ సిబిజెడ్ తృతీయ బహుమతి సాధించారు. పెయింటింగ్ విభాగంలో ప్రథమ బహుమతిగా కే జీవన్ సెకండ్ సిబిజెడ్ ద్వితీయ బహుమతిగా జే.లావణ్య సెకండ్ బిజెడ్‌హెచ్ తృతీయ బహు మతిగా పి.మధు బాబు థర్డ్ బిఎస్ స్పెషల్ ఇంగ్లీష్ సాధించారు. యంగ్ రైటర్స్ పాయింట్ విభాగములో ఎల్.అజయ్ కుమార్ నాయుడు ప్రథమ బహుమతిని సాధించాడు. ఈ జిల్లా యువజన ఉత్సవాల్లో పాల్గొని వివిధ బహుమతులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వానుము చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్ రసూల్, కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు కళాశాల సీనియర్ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ కుమార్ కుమారి సిహెచ్ అనిత జి గౌరీ శంకర్రావు కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## టిడిపి మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ.. గ్రామాల్లో ప్రచారం



పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గం పాడేరులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జీసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మహానాడులో ప్రకటించిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గంలోని అన్ని పంచాయితీల్లో మేనిఫెస్టో అంశాలను గిరిజన ప్రజలకు విపులంగా అర్థమయ్యేలా తెలియజేసి, ప్రతి గ్రామంలో పర్యటించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గంలో గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలంలో అన్ని పంచాయితీలను సోమవారం నుంచి రోజుకు రెండు పంచాయతీలు చొప్పున పర్యటిస్తామని కార్యాచరణ రూపొందించమని వారు తెలియజేశారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో గిరిజనులకు ఏ కార్యక్రమాన్ని చేపట్టక పోగా ప్రత్యేకంగా ఉన్న గిరిజన పథకాలను తీసివేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాజీ మంత్రి మణికుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి రామారావు, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ, ఆర్‌బికే భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటవురట్ల, జూన్ 28, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో కైలాసపట్నంలో రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, అలాగే రూ.21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని దృఢ సంకల్పంతో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలోని నిర్మిస్తున్నారన్నారు. ప్రజలకు రైతులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడమే ధ్యేయంగా ఈ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఇది రైతు ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు. విపక్షాలు అందరు ఏకమై రాబోయే రోజుల్లోవైసీపీ ప్రభుత్వాన్ని దించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, వారి కుట్రలను ప్రజల అడ్డుకొని మరల వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జెడ్పిటిసి సిద్దాబత్తుల ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు, ఎంపిటిసి రమణ, సర్పంచ్ నూక రత్నం, వైస్ ప్రెసిడెంట్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు, వైసిపి నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, మండల నాయకులు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆశీర్వదించండి...

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



కోటవురట్ల,జూన్ 28, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కలిసి పట్నం గ్రామంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగనన్నను ఆశీర్వదించండి గంప గుత్తగా ఓట్లు వేయండి అంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ప్రజలను అభ్యర్థించారు. జిజిఎంపి కార్యక్రమంలో భాగంగా మండలంలో కైలాసపట్నం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి పథకాలపై ఆరా తీశారు. ఇందులో పాల్గొన్న జడ్పిటిసి ఉమాదేవి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు గ్రామ సర్పంచ్ నూకరత్నం, ఉప సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావులకు మహిళలు హారతులు ఇచ్చి పూలు జల్లి స్వాగతం పలికారు. కొంతమంది మహిళలు మాట్లాడుతూ తాము ప్రభుత్వ పథకాలతో పిల్లలు చదివించుకుంటున్నామని నిరుపేదలమైన తాము జగనన్న అందించే పథకాలతో ఎంతో లబ్ధి పొందామంటూ ఎమ్మెల్యే బాబురావు ఎదుట తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసి సేనాపతి రమణ, వైసీపీ నాయకులు బాబీ, శ్రీపతిరాజు, మండల అధికారులు సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తల ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం

పీఎం పాలెం, జూన్ 28, ప్రభాతవార్త

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు జిల్లాలో పని చేయుచున్న ఆశా కార్యకర్తల ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం (8రోజులు) నందు వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ చర్యలలో ఆశ కార్యకర్తల పాత్ర ముఖ్యమని మాతృ, శిశు మరణాలు సంభవించకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతి ఆశా కార్యకర్త గ్రామ, వార్డు సచివాలయంలో గృహ సందర్శనలు చేయవలెనని, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలుగజేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై, డెంగ్యు నిర్ధారిత గ్రామ, వార్డు సచివాలయంలో అవగాహన కలుగజేయాలని ఆదేశించారు. ఈ-ఆశా యాప్ నందు ఇ.సిల వివరములు, హెచ్‌బిఎన్‌సి, హెచ్‌బివైసీ, ఐరన్ సిరప్, విటమిన్ ఎల వివరాలు ఈ-ఆశ యాప్ నందు నమోదు చేయవలెనని ఆదేశించారు. ఆశాకార్యకర్తలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు డిఎంహెచ్ఓ డా.పి.జగదీశ్వరరావు, డిపిఎంఓ డా.రామిరెడ్డి, డిఈఎంఓ నాగేశ్వరరావు, డిపిహెచ్ఎన్ఓ మనోరమ, హెఈఈఓ ధర్మేంద్ర, డిసిఎం మణికుమారి, సిహెచ్ఓ స్వర్ణలత, పిహెచ్ఎన్ ఎలామాదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## చిప్పాడ విలేజ్ హెల్త్‌క్లినిక్‌ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, జూన్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం ఆర్.తాళ్ళవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల చిప్పాడ విలేజ్ హెల్త్‌క్లినిక్ (కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం డా.పి.జగదీశ్వర రావు సందర్శించి వైద్యులను ఆరోగ్య సిబ్బందిని సమీక్ష చేశారు. డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బందికి వైద్యులు ఎఎన్ఎం, ఆశా వారికి సమీక్ష నిర్వహించి ఎన్‌సిడి-సిడి సర్వే, డిశ్చార్జ్ ఫీడ్ బ్యాక్, ఆర్‌సిహెచ్, అభా ఐడిస్ మొదలైన వాటి గురించి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్‌చే చికిత్స పొందవలెనని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఎఎన్ఎంఎస్ అందరూ ఎన్‌సిడి-సిడి సర్వేసెంట్ పెర్సెంట్ అప్లోడ్ చేయాలని ఈ-ఆశ యాప్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన డిప్యూటీ సీఎం, ఐటీ శాఖ మంత్రి

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మన్యం జిల్లాలో అమ్మఒడి నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొనందుకు ప్రత్యేక విమానంలో బుధవారం ఉదయం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్వాగతం పలికారు. మన్యం జిల్లా ఇన్‌చర్జి మంత్రిగా వ్యవహరిస్తున్న అమర్నాథ్ ముఖ్యమంత్రితో కలిసి చాపర్‌లో మన్యం జిల్లా చేరుకుని అక్కడ జరిగినసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి అమర్నాథ్ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖకు చేరుకున్నారు.

# శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చిన జగన్నాథుడు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

స్థానిక టౌన్ కొత్త రోడ్డు దరి విశాఖలో వేంచేసిన శ్రీ జగన్నాథ స్వామి రధయాత్రలో భాగంగా బలబద్ర, సుభద్రా దేవి సమేత శ్రీ జగన్నాథ స్వామి బుధవారం శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాదస్వరం, నిత్యపూజ, లలిత సహస్ర నామార్చన మేలుకొలుపు వంటి ప్రత్యేక అలంకరణ గావించారు. మధ్యాహ్నం 1500 భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది కళాకారులకు ప్రశంసాపత్రాలను సమర్పించారు. ఫెస్టివల్ ఆఫీసర్ శిరీస పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి టి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకుడు జగన్నాథదాచారు ్యలు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో భారీగా పెరిగిన ఐటీ ఎగుమతులు

5వ పేజీ తరువాయి

ఆయన తలపెట్టి చేపట్టిన వికేంద్రీకరణతోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి సాధ్యపడుతుందని విజయసాయిరెడ్డి అన్నారు. మూలపేట పోర్టు కాకినాడ పోర్టు మచిలీపట్నం పోర్టు రామాయపట్నం, పోర్టులతో రాష్ట్రంలో అన్ని నలుమూలలా అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.

**వరుసగా నాలుగోసారి జగనన్న అమ్మఒడి:**

విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలస్తోందని ఈమేరకు అమ్మఒడి పథకం కింద తల్లుల కాతాల్లో వరుసగా నాలుగో ఏడాది కూడా నగదు జమచేశారని విజయసాయిరెడ్డి అన్నారు. 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,393 కోట్లు జమచేశారని అన్నారు. ఇప్పటివరకు ఒక్క అమ్మఒడి పథకం కిందే రూ. 26068 కోట్లు ఖర్చు చేశారని నాలుగేళ్లలో విద్యారంగంపై 66,722 కోట్లు ఖర్చు చేశారని వివరించారు.

**విపక్షానిది బురద రాజకీయం :**

ఇంట్లో భార్యభర్తలు పోట్లాడుకున్నా వీధిలో కుక్క మొరిగిన మరుగు కాలువలో పందిపొర్లినా వాటిని వైఎస్సార్సీపీకి అంటగట్టి విపక్షం ఓ వర్గం మీడియా సహకారంతో నేరాంధ్రని అంటూ బురద రాజకీయ చేస్తోందని విజయసాయిరెడ్డి మండిపడ్డారు. అందుకే ఏపీలో ప్రతిపక్షం టీవీ స్టూడియోల్లో తప్ప ప్రజల్లో కనిపించడం లేదని అన్నారు.

# వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ

## - తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను

జగదాంబ, జూన్ 26,ప్రభాతవార్త

ఎంపిలు, ఎమ్మెల్యేలు సలహాలు, సూచనలు తీసుకుంటూ కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు సమన్వయకర్తలు, సహకార సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేందుకు తన వంతు కృషిచేస్తానని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సిపి నూతన అధ్యక్షులు,రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. బుధవారం విజయవాడలో టిటిడి ఛైర్మన్, ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జి చిక్కాల రామారావు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా కరణం ధర్మశ్రీ తొలగింపు

విశాఖపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం సమీకరణలు మారుతున్నాయి. ఈనేపథ్యంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిని మారుస్తూ వైసీపీ కీలక నిర్ణయం తీసుకుంది ఈ పదవిలో ఉన్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని తొలగించి ఆయన స్థానంలో బొడ్డే ప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించింది. వైసీపీ కేంద్ర కార్యాలయం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రసాద్ 2014లోనూ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్నారు. పార్టీలో పలు పదవులు నిర్వర్తించారు. ఈ అనకాపల్లి రెస్కో ఛైర్మన్‌గా రెండు సార్లు అరుకు పార్లమెంట్ ఇన్‌చార్జి యలమంచిలి కోఆర్డినేటర్‌గా పనిచేశారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం తాజగా బొడ్డేడకు అనకాపల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. అందరి సమన్వయంతో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని బొడ్డేడ ప్రసాద్ అన్నారు. ఈసందర్భంగా ఆయన పార్టీ పలువురుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మఒడి ద్వారా అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా రూ. 226,30,50,000 కోట్ల రూపాయలు జమ

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అనకాపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

ఏ తల్లి ఆర్థిక ఇబ్బందులు వల్లన తన బిడ్డలను బడికి పంపకుండా ఒండకూడదనే ఒక గొప్ప సంకల్పంతో బడికి పిల్లలు పంపే ప్రతి తల్లికి ఏటా పదిహేను వేల రూపాయలు సీఎం జగన్ ఇస్తున్న నవరత్నాలు సీఎం జగన్ ఇస్తున్న నవరత్నాల్లోని ఓ గొప్ప రత్నం అని డిప్యూటీ సీఎం అన్నారు. పేద కుటుంబాలకు చెందిన తల్లి లేదా సంరక్షకుడికి ఆర్థిక సహాయం అందించడం ఆంధ్రప్రదేశ్ అమ్మఒడి పథకం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అనకాపల్లి జిల్లా కలెక్ ్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన అమ్మఒడి నాలుగో విడత కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు పిల్లలందరూ బడిబాట పట్టి చక్కని విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిస్తుందని ఒక వ్యక్తి తరగతి మతం, విశ్వాసం ఇతర సంబంధాలను పరిగణంలోకి తీసుకోకుండా ఈ ఆర్థిక సహాయం అందించబడుతుందని కలెక్టర్ రవి పటాన్ శెట్టి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల సహా ఆమోదించబడిన ప్రభుత్వం ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులు ఈ ప్రయోజనాన్ని పొందుతున్నారని తద్వారా అక్షరాశ్యత రేటు పెరుగుతుందని అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అమ్మఒడి 2022-23 సంవత్సరం గాను నాలుగో విడత 1,50,870 మంది తల్లుల ఖాతాల్లో రూ.226,3,50 కోట్లు జమ చేశామని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. అనంతరం సంబంధిత చెక్కను ఉపముఖ్యమంత్రి బూడి ముతా ్యలనాయుడు కలెక్ ్టర్ రవి పట్టన్ శెట్టి కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శిరీష, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి మంజుల వాని పలువురు విద్యార్థులు వారి తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## ఘనస్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు

విశాఖపట్నం, జూన్ 28, (ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్వతీపురం-మన్యం జిల్లా, కురుపాం పర్యటనలో భాగంగా అమ్మఒడి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన బుధవారం ఉదయం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖ విమానాశ్రయానికి ఉదయం 9.10 నిమిషాలకు చేరుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖమాత్యులు బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు, ఐటీ కమ్యూనికేషన్ శాఖమాత్యులు గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీలు విజయసాయిరెడ్డి, ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ జె.సుభద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ, జీవిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ యాదవ్, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, అదీప్‌రాజు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు.

# నేడు తొలిఏకాదశి.. శయన ఏకాదశి.. చాతుర్మాస దీక్షలు ప్రారంభం

మాడుగుల, జూన్ 28, ప్రభాతవార్త



ఆషాడ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. గురువారం ప్రతి ఒక్కరు తొలి ఏకాదశి జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే రోజు జగన్నాథ స్వామి మారు రథయాత్రలో తిరిగి దేవాలయానికి చేరుకుంటారు. నేటి నుంచే చాతుర్మాస దీక్షలు కూడా ప్రారంభమవుతున్నాయి. ఇక తొలి ఏకాదశి గురించి చర్చించు కుంటే. సంవత్సరం మొత్తం మీద వచ్చే 24 ఏకాదశులు (ప్రతీ నెల కృష్ణ పక్షంలో ఒకటి, శుక్ల పక్షంలో ఒకటి మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి.) ఏదో ఒక ప్రత్యేకత సంతరించుకుంటాయి. ఏకాదశి అంటే పదకొండు అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రి యాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు. ఈ పదకొండు ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశి.

### తొలి ఏకాదశి -విశిష్టత

ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా (ఆషాఢ శుద్ధ ఏకాదశిగా) జరుపుకుంటారు. దీనినే శయన ఏకాదశి, ప్రథమ ఏకాదశి, హరివాసరం అని కూడా అంటారు. ఈ రోజు నుంచీ శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధి యందు శేషపాన్పు పైన శయనిస్తాడు. కనుక దీన్ని శయన ఏకాదశి అంటారు. నిజానికి ఒకరకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాలు పరస్పర సంబంధాన్నీ, వాటి గమనాన్ని బట్టి) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు (సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు, ఈ రోజు నుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది). అంతేగాక చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభమౌతుంది. ఇదే రోజున గోపద్మ వ్రతమును ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఈ రోజు మొదలుకొని, కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ధి ద్వాదశి వరకు ఆచరించవలెనని పురాణాలు చెబుతున్నాయి.

### తొలి ఏకాదశి జరుపుకొను విధానం, నియమాలు

మహిమాన్వితమైన ఈ ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే సూర్యచంద్ర గ్రహణములలో భూమి దానాలిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వీ సతీ సక్కుభాయి ఈ వ్రతాన్నే ఆచరించి మోక్ష సిద్ధి పొందటం జరిగింది.

### వ్రతంలోని ప్రధాన నియమాలు... ఉపవాస ఫలితాలు...

ఈ వ్రతాన్ని ఆచరించదలచినవారు దశమి నాడు రాత్రి నిహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. అసత్యమాడరాదు. స్త్రీ సాంగత్యం పనికి రాదు. కాని పనులు, దుష్ట ఆలోచనలు చేయకూడదు. ఈ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశి నాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి. అన్నదానం చేయడం చాలా మంచిది. ఏకాదశి వ్రతమాచరించేవారు ఇవి తినరాదు. ఆషాఢమాస తొలి ఏకాదశి రోజున సూర్యోదయానికి ముందే లేచి, శుచిగా స్నానమాచరించి, శ్రీహరి నిష్ఠ నియమాలతో పూజించాలి. పూజ గదిని శుభ్రం చేసుకుని విష్ణుమూర్తి ప్రతిమకు లేదా పటానికి పసుపు, కుంకుమలు పెట్టి పుష్పాలతో అలంకరించుకోవాలి. తర్వాత చక్కెర పొంగలిని నైవేద్యంగా పెట్టి కర్పూర హారతివ్వాలి. ఏకాదశి వ్రతమాచరించే వారు కాల్చి వండినవి, మాంసాహారం, పుచ్చకాయ, గుమ్మడి కాయ, చింతపండు, ఉసిరి, ఉలవలు, మినుములు తీసుకోకూడదు. అదేవిధంగా మంచంపై శయనించడం చేయకూడదని పురాణాలు చెబుతున్నాయి. ఈ ఏకాదశి విశిష్టతను గురించి పద్మ పురాణంలో వివరించారు. అష్టకష్టాలతో తల మునుకలౌతున్న మానవజాతిని ఉద్ధరించటానికి సాక్షాత్ శ్రీహరే ఈ ఏకాదశిని ఏర్పాటు చేసాడనీ, ఈ వ్రతాన్ని నియమనిష్టలతో ఆచరించిన వారు సమస్త వ్యధల నుంచీ విముక్తి పొందగలరనీ, మరణానంతరం వైకుంఠ ప్రాప్తి లభిస్తుందనీ పద్మ పురాణంలో పేర్కొన్నారని చెప్తుంటారు. ఈరోజు నుండి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు చాతుర్మాస్య వ్రతం అవలంభిస్తారు. శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది, ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి, మర్నాడు పారణ చేసి, ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు. ఇది ముఖ్యంగా రైతుల పండుగ. ఏరువాక లాగే తొలి ఏకాదశిని వేడుక చేసుకుంటారు. అతివృష్టి, అనావృష్టి లాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకోకూడదని, పైరుకు ఏ రకమైన తెగుళ్ళు సోకకూడదని, ఇతరత్రా ఏ సమస్యలూ ఎదురవకూడదని దణ్ణం పెట్టుకుంటారు. తొలి ఏకాదశి పండుగ నాడు మొక్కజొన్న పేలాలను మెత్తటి పొడిగా దంచి, అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి, ప్రసాదంగా తీసుకుంటారు. తొలి ఏకాదశినాడు ఈ పేలపిండిని తప్పకుండా తినాలని విశ్వసిస్తారు.

### తొలి ఏకాదశి రోజున శేషసాయిని పూజిస్తే..

ప్రతినెలా వచ్చే ఏకాదశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటున్నారు. ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారు.

### ప్రాశస్త్యం...

ముఖ్యంగా ఆషాఢమాసం వచ్చే తొలి ఏకాదశి రోజున ఒంటి పూట భోంచేసి, శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. ఆషాఢమాసము శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలిఏకాదశిగా పరిగణిస్తారు. స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళన మవుతాయని నమ్మకం. ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడంటారు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారు. ఆ తర్వాత రోజు వచ్చే ద్వాదశినే క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఈ నాలుగు నెలల కాలాన్నీ పవిత్రంగా పరిగణించి అందరూ చాతుర్మాస్యదీక్ష చేస్తారు.

### ఏకాదశి నియమాలు..

దశమి నాడు రాత్రి నిరాహారులై ఉండి ఏకాదశి నాడు సూర్యోదయానికి ముందుగా కాల కృత్యాలు తీర్చుకుని శ్రీహరిని పూజించాలి. ఆ రోజు మొత్తం ఉపవాసం ఉండాలి.అసత్య మాడరాదు. కాని పనులు, దుష్ట ఆలోచనలు చేయకూడదు. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. మర్నాడు అనగా ద్వాదశినాడు ఉదయాన్నే కాలకృత్యాదుల అనంతరం శ్రీహరిని పూజించి నైవేద్య తాంబూలాలు సమర్పించి భోజనం చేయాలి. అన్నదానం చేయడం చాలా మంచిది. ఈ వ్రతం చేసుకున్నవారికి సూర్య చంద్ర గ్రహణములలో భూరి దానాలిచ్చినంత, అశ్వమేధ యాగం చేసినంత, అరవై వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం లభిస్తుందని ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి మన పురాణాలు వివరిస్తున్నాయి.

# గిరిజనుల గడప గడపలో డిప్యూటీ సీఎం





మాడుగుల, జూన్ 28, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాడుల మండలంలో గల గిరిజన గడపలో అడుగుపెట్టి గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి తాటిపర్తి సచివాలయం పరిధిలోని శివారు గ్రామలైన కుర్మానాధపురం, చినకుర్మానాధపురంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వడ్డాది ఆర్ అండ్ బి రోడ్డు నుండి చిన్నకూర్మనాధపురం వరకు నిర్మించిన తారురోడ్డును అదేవిధంగా వడ్డాది పాడేరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఓకే శ్రీరాంపురం వరకు రూ.60 లక్షలతో నిర్మించిన మరో తారు రోడ్డును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం కూర్మనాధపురంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.8.70 లక్షలతో ఆధునీకరించిన నాడు-నేడు అభివృద్ధి పనుల శిలఫలకాన్ని ఆవిష్కరించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మహిళలకు సాముహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వంటి కార్యక్రమాల్లో పాల్గొని నూతన అంగన్వాడి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేయమని అధికారులకు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఘన నివాళులర్పించారు. తదుపరి ఎస్సీ కాలనీలో సామాజిక భవన నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వంతల సౌజన్య (10) అనే మానసిక వికలాంగురాలిని పలకరించి ప్రభుత్వం ద్వారా తనకు కావలసిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగున్ని పలకరించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోరి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో సహాయం అందజేస్తున్నారని అటువంటి వ్యక్తికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టీవీ రాజారాం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్ కొండలరావు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి, సర్పంచ్ అల్లంకి గౌరీదేవి సంజీవరావు, మాడుగుల ఎం కోడూరు సర్పంచులు ఎడ్ల కళావతి, జి.సంజీవరావు, పడాల అప్పలనాయుడు ఎంపీడీవో పిఎస్ఎల్వీ మీనా కుమారి, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళ జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థ్రైటిస్(కీళ్ళ వాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈ కీళ్ళ వాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది.

అద్భుతమైన రక్షణ వ్యవస్థ: మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుంది వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్ధంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల అటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్థ్రైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే.

ఇది ఎలావస్తుంది: ఇది మనకీళ్ళలో ఎముకలమధ్య ఉండే మృధువైన సైనోవియం పొరను చూసి, దాన్ని హానికారక శత్రువుగా పొరబడి, దానిపై దాడిచేసి దెబ్బతీయటం అరంభిస్తుంది. దీంతో కీళ్ళు ఎర్రగా వాచిపోవటం, నొప్పులువంటి బాధలన్నీ అరంభమవుతాయి. అయితే ఇది ఎందుకిలా ప్రవర్తిస్తోందో, ఎవరిలో ఇటువంటి సమస్యలు తెచ్చిపెడుతుందో చెప్పటంకష్టం. ఇప్పుడిప్పుడే దీనివెనుక ఉన్న జన్యుపరమైన, జీవనశైలిపరమైన కారణాలను అర్థంచేసుకుంటున్నారు. మొత్తానికి దీన్ని ఎంత త్వరగా, వీలైతే ఇంకాముందుగానే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభిస్తే కీళ్ళు దెబ్బతినకుండా రక్షించుకోవటం, సాధారణ జీవితంగడపటం సాధ్యమవుతుంది. నిర్ధారణ ఎలా: రుమటాయిడ్ అర్థ్రైటిస్ విషయంలో రక్తపరీక్షలు వంటివాటి కంటే కూడా వైద్యులు విచక్షణకి ప్రాధాన్యత ఎక్కువ.లక్షణాలతీరు, కొన్ని పరీక్షల సహాయంతో వైద్యులు ఖచ్చితంగా నిర్ధారిస్తారు. కీళ్ళవాతం లక్షణాలు: కీళ్ళ వాతం లక్షణాలు చాలా రూపాలలో కనిపిస్తాయి. జాయింట్లు ఎర్రగా వాచిపోయి నొప్పి కలిగి ఉండడం, వాటిని ముట్టుకుని చూస్తే వేడిగా ఉండడం,కీలు కదలికలు కష్టంగా తయారవటం, ఉదయం లేస్తూనే కీళ్ళ కదలికలు బాధాకరంగా ఉండడం, వాపు,నొప్పి తీవ్రత ఎపుడూ పెరుగుతూ, తగ్గుతూ ఉండడం ప్రధానమైనవి. ఇవేకాక చాలామందిలో రక్తహీనత, అకలి సరిగా లేకపోవడం, నిస్సత్తువ, బరువు తగ్గిపోతుండడం, బాధలు ఉన్నపుడు కొద్దిపాటి జ్వరం, మోచేయి,మణికట్టు ప్రాంతములో చిన్న బుడిపెలు(వీటినే రుమటాయిడ్ నాడ్యూల్స్ అంటారు)ఉండొచ్చు. ఇవి ఉన్నవారిలో వ్యాధితీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ కీళ్ళు వాయడం, రెండువైపులా ఒకేరకం కీళ్ల ప్రభావితం కావటం, నొప్పి తదితర లక్షణాలు 6వారాలుకన్నా ఎక్కువ కాలం ఉంటే దాన్ని కీళ్ళవాతంగా భావించవచ్చు.

సకాలంలో స్పందించాలి: కీళ్ళవాతాన్ని అరుదైన సమస్యగా భావిస్తుంటారుగాని ఇది చాలామందిలో కనిపిస్తుంది. మన జనాభాలో సుమారు ఒకశాతం మంది దీనితో బాధపడుతున్నట్లుగా వైద్యనిపుణులు చెబుతున్నారు. కాని చాలామంది దీన్ని కీళ్ళవాతంగా గుర్తించలేక ఏదో మామూలు కీళ్ళనొప్పులేనని భావిస్తూ, సమస్య ముదిరిపోయే వరకు తాత్సారం చేస్తున్నారు.

# శబ్దకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు అరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు అగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శబ్దకాలుష్యాల బారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు పలు అరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ



అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న అరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అయితే అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన, బహిరంగసభల వలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, అటోమోబైల్ షాపులవలన ఈ శబ్బకాలుష్యం ఉండేది. ఈ నేపధ్యంలో ప్రభుత్వాలుకూడా అయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా అటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన ఆటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్‌ల స్థాయిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హరన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువగా వినవల్సివస్తుంది. పెళ్ళి ఉన్నా, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్ధనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడు తున్నారు. ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు. వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న అందోళనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు అరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్‌లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు అటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.

### శబ్దకాలుష్యం వలన కలిగే అరోగ్యపరమైన అనర్థాలు

శబ్దకాలుష్యం వలన పలు అరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నితమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది. ఈ శబ్దాల ఒత్తిడి మరింతగా పెరిగితే తలలోని నరాలు చిట్లి రక్తస్రావంతోపాటు, మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా శబ్దాల తీవ్రత పెరిగేకొలది గుండె స్పంన పెరిగి గుండెపోటుకు, మరణానికి దారితీమవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా శబ్దాల ఒత్తిడివలన రక్తంలోని కొలస్ట్రాల్ శాతం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రక్తప్రసరణ వేగం తగ్గిపోయే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అదేవిధంగా గుండెలో నొప్పి ప్రారంభమై, గుండెపోటుకు దారితీసే ప్రమాదంకూడా ఉందంటున్నారు.

ఈ రక్తప్రసరణలో మార్పు రావడంతో కళ్ళకు అందాల్సిన రక్తం అందక కంటిచూపుపై రాత్రి సమయాలలో ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కండరాలపై కూడా ప్రభావం చూపే అవకాశంకూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. నిద్రలేమికి కూడా దారి తీసే అవకాశముం దంటున్నారు. ఈ నేపధ్యంలో అందరూ ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకొని, వారి గృహాలలో గోడగడియారాలు, టెలిఫోను, కాలింగ్ బెల్ శబ్ద తరంగాలపై కూడా శ్రద్ద తీసుకుని, వాటి శబ్దాల పరిమితి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

## విద్యుత్ బిల్లులు రేపు చెల్లించవచ్చు

పీఎం పాలెం, జూన్ 28, ప్రభాతవార్త

జోన్-3 డివిజన్ (మధురవాడ) పరిధిలో గల అన్నీ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు వసూళ కౌంటర్లు 29న బక్రీద్ రోజున కూడా పని చేస్తాయని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖ తెలిపారు.

## పెద్దిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

పీఎం పాలెం, జూన్ 28, ప్రభాతవార్త

30న శుక్రవారం 33/11కెవి ఆనందపురం లైన్ మెయింటెనెన్స్ కొరకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు పెద్దిపాలెం, పల్లిపేట, మచ్చవానిపాలెం, బీ.పీ.కల్లులు, పొడుగుపాలెం, చందాక, గొట్టిపల్లి, వెంకటాపురం, జగన్నాధాపురం, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## 3న లబ్ధిదారులకు టిడ్కో గృహ సముదాయం

యలమంచిలి, జూన్ 28, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని ఎర్రవరం దగ్గర నిర్మాణం పూర్తయిన టిడ్కో గృహ సముదా యాన్ని జూలై మూడో తారీఖున లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ శాఖ మంత్రి జిల్లా మంత్రులు జిల్లా ఇన్‌చార్జి మంత్రులు స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తామని ఎస్ఈ డిఎన్ మూర్తి తెలిపారు. బుధవారం టిడ్కో గృహ సముదాయాన్ని పరిశీలించి జూలై మూడో తారీఖున జరగబోవు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ కమిషనర్ వీరయ్యతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఈ డిఎన్ఆర్ సుధాకర్, టాటా ఎమ్మోస్కార్, సంగన్ కనస్ట్రక్షన్ ప్రతినిధులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఆర్ఎస్ఆర్ గణపతిరావు బాధ్యతలు స్వీకరణ



యలమంచిలి, జూన్ 28, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఆర్ఎస్ఆర్ గణపతిరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గణపతిరావు మున్సిపల్ కమిషనర్ వీరయ్యను కలిసి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. గణపతి రావు విశాఖపట్నం జీవీఎంసీ నుండి బదిలీపై యలమంచిలి వచ్చారు.

## సీజ్ చేసిన బియ్యం వేలం...



యలమంచిలి, జూన్ 28, ప్రభాతవార్త

యలమంచిలి సివిల్ సప్లై కూడా వద్ద 6ఏ కేసులో సీజ్ చేసిన సుమారు 41 క్వింటాళ్ల బియ్యాన్ని అధికా రుల ఆదేశాల మేరకు వేలంపాట నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ రాణి అమ్మాజీ సిఎస్‌డిటి ఈశ్వర రావు సమక్షంలో నిర్వహించిన ఈ వేలంపాటలో సుమారు 18 మంది పాల్గొనగా అందులో బోద్దపు దొర వేలంపాటదారులు కేజీ రూ.30.10 పైసలు చొప్పున 41.222 క్వింటాళ్ల బియ్యాన్ని వేలంపాటలో పాడుకున్నారు. ఈ వేలంపాట ద్వారా ప్రభుత్వానికి సుమారు 12 లక్షల 40వేల 78 రూపాయల 20 పైసలు వచ్చినట్లు సిఎస్‌డిటి తెలిపారు. ఈ కార్యక్రమం లో కొల్లి త్రినాథ్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

యలమంచిలి, జూన్ 28, ప్రభాతవార్త



యలమంచిలి మునిసిపాలిటీ ఎర్రవరం రెవెన్యూ పరిధిలోని గొర్రె కొండ అనుకుని పోలవరం ప్రాజెక్టు పక్కన ఉన్న ప్రదేశం లో గ్రావె ల్ను అక్రమంగా పిఎన్ఆర్ పేట పురుషోత్తపురం, పరిసర ప్రాంతా లకు తరలిస్తున్నారని గ్రావెల్ తవ్వుతున్న ప్రదేశంలో స్థానికులు అక్కడ జనసేన పార్టీ నాయకులు అక్కడకు చేరుకుని కాలువ కంటే లోతు తవ్వుతున్న రాబోయే రోజుల్లో అక్కడ కాలువ గండి పడితే ఎలమంచిలి మొత్తం జలమయం అవుతుందని ప్రమాదం ఉందని బుధవారం ఉదయం ఐదు గంటల సమయంలో గ్రావెల్ లోడు చేసే ప్రదేశం నుండి లారీలను ఫాలో అవ్వగా లారీలు కులపర్తిలో గ్రామంలో ముందు లారీలను ఆపి డ్రైవర్లను బిల్లులు అడగగా వారు మూడు ట్రిప్పు బిల్లులను చూపించారని అందులో ఒక లారీ యలమంచిలి బ్రిడ్జ్‌కు అని వ్రాసి ఉన్నదని మిగిలిన వారి వద్ద ఎటువంటి బిల్లులు కూడా లేవని వెంటనే స్థానికులు వీఆర్వో తెలియపరచగా అక్కడ వీఆర్వో వచ్చి ఆ లారీలను వారికి అప్పగించగా వారు ఎవరికి అప్పగించారు అన్నది తెలియలేదని వెంటనే అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లారీలను అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు బొద్దపు శీను జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



యలమంచిలి, జూన్ 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్థానిక పివి కాంప్లెక్స్ సమీపంలో ఉన్న పీవీ నరసింహారావు విగ్రహం వద్ద పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహా రావు విగ్రహానికి ఎంపీపీ బోధపు గోవింద్ పూల మాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త, నాగేశ్వరరావు, పట్టణ వైసిపి అధ్యక్షులు దొర, గర్ల్స్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షుడు సోమేశ్వరరావు, పట్టాభి, మూర్తి, పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే -గొడిచింత రహదారిలో ప్రయాణం నరకమే

### అత్యవసర సమయాలలో రాకపోకలకు తీవ్ర అంతరాయం -రహదారి పనులు పునరుద్ధరించాలంటున్న గ్రామస్తులు



గూడెంకొత్తవీధి, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలో గొడిచింత గ్రామంలో రహదారి కష్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. చినుకు పడితే చాలు రహదారంతా చిత్తడిగా బురద మాయంగా మారి అత్యవసర సమ యాలలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. 76సం.ల స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు మారుతున్న మా గిరిజన ప్రాంతాలలో రహదారి కష్టాలు తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య పరిస్థితులలో సకాలంలో ఆసుపత్రు లకు చేరడంలో మండల కేంద్రంలో సచివాలయ సంబంధిత పనులకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతి లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. రహదారి మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మెటల్ వేసి వదిలేసారని సంబంధిత అధికారులు చొరవచూపి పనులను తిరిగి పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు.

## ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆపరేషన్ పరివర్తన కార్యక్రమం

### గంజాయి పంట నిర్మూలన మనందరి బాధ్యత : సీఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, జూన్ 28, ప్రభాతవార్త

మన్యంలో గంజాయి పంట నిర్మూలన మనందరి బాధ్యతని సీఐ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జీకేవీధి కేంద్రంగా ప్రజాపరిషత్ కార్యాలయం వేదికగా అధికారులు, ప్రజాప్రతి నిధులతో ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి గంజాయి పంట ధ్వంసం చేయడం జరుగుతుందని ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమం లో భాగంగా గంజాయి పంటల పండించకుండా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో గత సంవత్సరం పంటలు చాలా వరకు నిర్మూలించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్స రం కూడా అందరూ సహకరించి పంటలు గంజాయి పంటలు పండించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సంవత్సరం నుండి ఎవరైనా పంట వేస్తే వారిపైన కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని సాంప్రదాయ పంటలైనటువంటి రాజ్మ చిక్కుళ్ళు విత్తనాలు, ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా ఉద్యానవన పంటలు పండించేందుకు జీకేవీధి మండలంలోని సుమారు 1400 ఎకరాల కు ఎస్టిమేట్ చేసి అందించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి, తహశీ ల్దార్, ఇఓపి ఆర్డీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపిటీసీలు, గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభం ప్రమాదాలకు నిలువెత్తు నిదర్శనం

### ఏ క్షణం ఎవరి ఇంటి మీద పడుతుందో భయం భయం.. రింతాడ పంచాయితీలో పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలపై ఏఈకి వినతి పత్రం అందజేసిన ఉప సర్పంచ్



గూడెంకొత్తవీధి, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలో రింతాడ గ్రామ పంచాయితీలో పలు గ్రామాలలో కరెంటు స్తంభాలు ప్రమాదాలకు నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తున్నాయి. ఏ క్షణం ఎవరింటి మీద పడి ఎవరిని బలి తీసుకుంటుందో అనే భయంతో బిక్కుబిక్కు మంటూ గ్రామస్తులు కాలాన్ని వెలదీస్తున్నారు. తమ పంచాయితీల సమస్యలు తెలుసుకోవడానికి నడుం బిగించిన రింతాడ ఉపసర్పంచ్ పెద్దపాడు, జంగంపాడు, ఊబపాలం, నేలపాడు గ్రామాలలో సందర్శించి కరెంట్ స్తంభాలు పూర్తి శిథిలా వ్యవస్థకు గురైన సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి వివిధ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు బుధవారం చింతపల్లి విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారి ఏఈని కలిసి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామగ్రామాన సందర్శించిన ఉప సర్పంచ్ ఆ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను గుర్తించిన వాటిని వివరించారు. గ్రామాలలో ఐరన్ స్తంభాలు పూర్తిగా మరమ్మతులకు గురైన విద్యుత్ స్తంభాలు పడిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని ప్రజల నివాస గృహాల ఆవరణలో ఉండటం వలన గాలి వర్షాలకు పడిపోయే ప్రమాదం ఉందని వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారి ఏఈ పంచాయితీ పరిధిలో అన్ని గ్రామాలకు సర్వే చేసి మరమ్మతులకు గురైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు పునరుద్ధరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## పేదవాడి చిరునవ్వే జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనం : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, జూన్ 28, ప్రభాతవార్త

పేదవాడి చిరునవ్వే ముఖ్యమంత్రి సంక్షేమ పాలనకు నిదర్శనమని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం అరకు లోయలో రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల చిరునవ్వే వైసిపి పాలనపై వాళ్లకున్న అభిమానాన్ని తెలియజేస్తుందని చెప్పారు. వైసిపి పాలనను పేద ప్రజలు నమ్ముతున్నారని, వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి పక్ష, విపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే 250 గడపకు ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అమలు తీరు, వీధి, వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకుంటూ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలుపుతూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. శాసన సభ్యులతో పాటు అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజారమేష్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఎల్‌బి భీమరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సేల్ అధ్యక్షుడు గెద్దం నరసింగరావు, వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణారావు, అరకులోయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గురు, వార్డు సభ్యులు శివ, నాయకులు నాగేష్, సంత్యనందం, పెట్టెలి సుక్ర, నాయక్, సుందర్ రావు, గెమ్మెలి బాబురావు, మహిళ విభాగం నాయకులు దివ్య పాల్గొన్నారు.

## సీతం కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మీకి రెడ్ క్రాస్ సొసైటీ వారిచే పురస్కారం

మాధవధార, జూన్ 28, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మీకి రెడ్‌క్రాస్ సొసైటీ విజయనగరం వారు బ్లడ్ డోనర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ సన్మానించారు. ఆమె చేసిన సేవలకు గాను ప్రశంసా పత్రంతో అభినందిం చారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ మా కళాశాల ఎన్‌సిసి బృందం అన్ని సామాజిక సేవలలోను, తరచుగా బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ నిర్వహించటం వలన ఇటువంటి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ వరలక్ష్మీని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సి.హెచ్.వెంకటలక్ష్మి, గ్రంథాలయ అధికారిణి డా.లెంక సత్యవతి, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి తమ అభినందనలు తెలిపారు.

## పెదగంట్యాడ తదితర ప్రాంతాల్లో ఆర్ఐవి కలెక్షన్స్ సెంటర్స్ ప్రారంభం

మాధవధార, జూన్ 28, ప్రభాతవార్త

బక్రీద్ సందర్భంగా 29న ఉదయం 10గం. నుంచి సాయంత్రం 5గం. వరకు ఈఆర్వో ఆఫీస్, గాజువాక, పెదగంట్యాడ, కంచరపాలెం, ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్ ఆఫీస్ ఏపీఈపీడిసిఎల్, మాధవధార వుడా కాలనీ వద్ద ఆర్ఐవి కలెక్షన్స్ సెంటర్స్‌ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## 30న మాధవధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, జూన్ 28, ప్రభాతవార్త

ఎన్ఎస్‌టిఎల్ 11 కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తు పనులు నిర్వహించడం వలన 30న ఉదయం 9గం. నుంచి 1గం. వరకు 11 కెవి మాధవధార -1 విద్యుత్ ఫీడర్లో మాధవధార వుడా కాలనీ, 11కెవి మాధవధార -2 ఫీడర్‌లో కనకమహాలక్ష్మి టెంపుల్ రోడ్డు, శ్రీ శాంతి ల్యాండ్ మార్క్ ఏరియా, విజేత మార్ట్ ఏరియ, మాధవధార, అంబేద్కర్ కాలనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏరియా, 11 కెవి తెన్నేటి నగర్ ఫీడర్‌లో కనక దుర్గ ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రి విద్యా మందిర్ రోడ్డు, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గూడౌన్ జంక్షన్, 11కెవి కలింగ నగర్ ఫీడర్‌లో మాధవస్వామి టెంపుల్ రోడ్డు, కలింగ నగర్, 11కెవి సీతన్న గార్డెన్స్ ఫీడర్‌లో ఎంఎన్ఆర్ పార్క్ రోడ్డు, సాయిరాం పార్లర్ జంక్షన్ నుంచి వాటర్ ట్యాంక్ రోడ్డు, 11 కెవి ల్యాన్సం గ్రీన్ ఫీడర్‌లో ల్యాన్సం గ్రీన్ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడిసిఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శించిన టీడీపీ నాయకులు

దేవీపట్నం, జూన్ 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఉప్పయ్య పాలెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాస్ దొర తల్లి మడకం బాపనమ్మ ఈ నెల 15న మరణించారు. 28న జరిగిన పెద్ద కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగాపు బాబురావు, మాజీ సర్పంచ్ తుర్రం వెంకన్న దొర, రైతు నాయకులు కరణం సత్యనారాయణ, బీసీ నాయకులు పూడి రాజు, వారి బంధువులు అభిమానులు హాజరయ్యి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గొల్లలతాళ్లవలస తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

ఈనెల 29న ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు 33/11కేవీ చిట్టివలస సబ్ స్టేషన్ నందు గల 11కేవీ తాళ్లవలస టౌన్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడునని చిట్టివలస ఎ.ఈ. తెలిపారు. రాజుల తాళ్లవలస, లెజెండ్ లేఅవుట్, గొల్లలతాళ్లవలస, ఎన్.ఆర్.ఐ.డబల్ రోడ్డు, సుఖీభవ కాలనీ, తిరుమల స్కూల్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు. కావున వినియోగదారులు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నారు.

## అంబులెన్సులు ప్రారంభించిన రాయపు రెడ్డి



మాడుగుల, జూన్ 28, ప్రభాతవార్త

మాడుగుల నియోజక వర్గంలో రోగుల అవస్థలు చూసి చలించి పోయిన నియోజక వర్గ జనసెన నాయకుడు రాయాపురెడ్డి కృష్ణ రోగులు సౌకర్యార్థం రెండు అంబులెన్సులు ఏర్పాటు చేశారు. మాడుగుల, చీడికాడ మండలాని కి సంబంధించి మాడుగుల ప్రభుత్వా ఆసుపత్రిలో ఒకటి, దేవరపల్లి, కే.కోటపాడు మండలాలకు సంబంధించి కే.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో మరొక అంబులెన్సులను ఏర్పాటు చేశారు. వాటిని బుధవారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో జనసేన లీగల్ సెల్ ప్రతినిధి కరణం కళావతి ప్రారంభించారు. జనసేన నాయకులు కార్యకర్తలు రాయపురెడ్డి కృష్ణను అభినందించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఒక అంబు లెన్స్‌ను మాడుగుల ప్రభుత్వాసుపత్రికి అప్పగించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారి రవాణా సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో అనారోగ్యాలు ఎదురైనప్పుడు గిరిజనులు పడుతున్న అవసరం చూసి చలించిపోయానని అందుకే జననేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజవర్గంలో రోగులకు సేవలు అందించాలని ఉద్దేశంతో రెండు అంబులెన్సును సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు కృష్ణ తెలిపారు. అవసరమైన రోగులంతా ఈ అంబులెన్సును సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రతినిధులు రొబ్బా మహేష్, దాసరి అచ్యుతరావు మాడుగుల నియోజకవర్గంలో గల పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి పిల్లల చదువులకు ఆర్థిక చేయూత అమ్మ ఒడి అంటున్న అవంతి



భీమునిపట్నం, జూన్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న అమ్మ ఒడి 4వ విడత కార్యక్రమం బుధవారం ఆనందపురం మండలం శొంఠ్యాం హైస్కూల్‌లో ముఖ్యమంత్రి ఆదేశాలతో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల అనినా ప్రభుత్వ పాఠశాలలలో విద్యా బోధన సదుపాయాలు అనినా ప్రతీ ఒక్కరికీ చిన్న చూపు ఉండేదని వీటిలో చదువుకోవడానికి ఎవరూ ఎలాంటి ఆసక్తి చూపని పరిస్థితి ఉండేది అలాంటి ది నేడు వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు-నేడులో తీసుకువచ్చిన నూతన పథకాల సంస్కరణలతో విద్యార్థులకు ఇచ్చిన ప్రోత్సాహంతో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు కార్పోరేట్ స్కూల్‌తో పోటో పడేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని గత ప్రభుత్వాలు పిల్లలకు ఓట్లు లేవని వారి పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే నేను వారిలా కాదు రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ బాగుండాలి వ్యవస్థ బాగుండాలి అప్పుడే అంతా బాగుంటుంది అనే ఆలోచన కలిగి పేదవారు పేదరికం వలన తమ పిల్లలను పనికి పంపే విధానం నుంచి బడికి పంపి పుస్తకం పట్టెలా చేసిన ఘనత జగనన్నకే దక్కిందని ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్నకు ఉందని విద్యా విధానంలో ఆయన తీసుకువచ్చిన నూతన ఒరవడితో బడులు స్థితిగతులు మారాయని విద్యా విధానంలో కొత్త అధ్యాయంకి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువుకోలేము అనుకునే ప్రతీ ఒక్కరి జీవితాల్లో కుటుంబంలో మాకు మా జగన్ మామ ఉన్నాడు భవిష్యత్తుకు తిరుగులేదు అనే ధైర్యం నేడు ఉందంటే అది కేవలం వైసిపి ప్రభుత్వ పాలన జగనన్న ఆలోచనతో కూడిన ఆచరణ విధానం అని జగనన్న అమ్మ ఒడిలో భాగంగా ఆనందపురం మండలంలో అర్హత కలిగిన వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తీర్ణత శాతం పెరిగి విద్యార్థులకు ప్రవేశాలకి అవకాశం లేని పరిస్థితి నెలకొంది విద్యలో పలు సంస్కరణలతో పాటు డిజిటల్ విద్యను అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న విద్యలో పథకాలు ఉచితంగా అందించేది మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని కనుక దీనిని ఏ విద్యార్థి మరవకూడదని ఉపాధ్యాయులే కాకుండా ఇంట్లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పట్ల బాధ్యత తీసుకోవాలని మాట్లాడారు. విద్యా విధానంలో జగనన్న అందిస్తున్న పలు పథకాలు కోసం విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జగనన్న 4వ విడత లో భాగంగా ఆనందపురం మండలంలో 6263 మంది విద్యార్థుల తల్లులకు 8కోట్ల 14 లక్షల 18 వేల చెక్కును అవంతి చేతులు మీదుగా అందించారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ బృందం ఆనందపురం మండలం నాయకులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోతుగూడెంలో గంజాయి పట్టివేత

మోతుగూడెం, జూన్ 28 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంలో అక్రమంగా తరలిస్తున్న 12 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై గోపాలరావు తెలిపారు. లక్కవరం జంక్షన్ వద్ద తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీలో డిక్కిలో పెట్టి తరలిస్తున్న 12 కేజిల గంజాయి పట్టుబడిందన్నారు. దాని విలువ సుమారు 40 వేలు వుంటుందన్నారు. స్కూటిని సీజ్ చేశామన్నారు. తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు. రంపచోడవరం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ గంజాయిని సింధువాడ నుండి చెన్నైకి తరలిస్తున్నారు. దీని విలువ 40,000 ఉంటుందని, వాహనాలను సీజ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రంపచోడవరం కోర్టుకు తరలించామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై పట్టాభి రామయ్య హెడ్ కానిస్టేబుల్ మురళి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఈశ్వర్ ప్రసాద్



నక్కపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నక్కపల్లి ఆసుపత్రిలో ఈఎన్‌టి వైద్యులు ఈశ్వర్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ జనార్దన్ రావు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఈశ్వర ప్రసాదు బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని స్థానిక విలేఖర్లకు తెలిపారు. ఆయనతోపాటు ఫార్మసిస్ట్ ఇమామ్ ఉన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రికి డెంటల్ డా.శిరీష



నక్కపల్లి, జూన్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి డెంటల్ డాక్టర్‌గా శిరీష బుధవారం విధుల్లో చేరారు. అందరికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



ఎస్.రాయవరం, జూన్ 28, ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం జాతీయరహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్ఐ ప్రసాద రావు తెలిపారు. ఈ వ్యక్తి వివరాలు కనుక్కునే క్రమంలో పులపర్తి తదితర గ్రామాల వద్ద బిక్షాటన చేసుకుంటూ మతిస్థిమితం లేకుండా సంచరించేవాడని తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానికులు రోడ్డు పక్కన ఉన్న మృతదేహం చూసి సమాచారం అందించారని, కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలుసుకున్న ధర్మశ్రీ



చోడవరం, జూన్ 28, ప్రభాతవార్త

పార్వతిపురం మన్యం జిల్లా కురుపం పట్టణంలో అమ్మబడి నాలుగో విడత కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉదయం ట్రాన్సిస్ట్ హాల్ట్ నిమిత్తం విశాఖపట్నం విమానాశ్రయంలో ఆగినప్పుడు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాటిపర్తి ఆశ్రమ పాఠశాలలో స్ప్రేయింగ్ పిచికారి



మాడుగుల, జూన్ 28, ప్రభాతవార్త

మాడుగుల మండలం తాటిపర్తి గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి కే.వరహాలు దొర, సబ్ డివిజన్ అధికారి ఎస్.వీ.రమణ ఆధ్వర్యంలో దోమల నివారణకు మందులు పిచికారి చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వసతి గృహాల్లో దోమలు చేరకుండా ముందు జాగ్రత్త చర్యగా దోమలు నివారణ కు జరాలు రాకుండా స్ప్రేయింగ్ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా డిఎంఓ వరహాలు దోమలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందు జాగ్రత్తగా చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకి సిబ్బందికి ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ జ్వరం రాకుండా మొత్తం అన్ని వసతి గృహాల్లోనూ కూడా దోమలన్న వారిని స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరికైనా జ్వరాలు సంభవిస్తే ముందు జాగ్రత్త దృష్ట్యా మందులను అందుబాటులో ఉంచినట్టు చెప్పారు.

## రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

మాడుగుల, జూన్ 28, ప్రభాతవార్త



మాడుగుల రైతు భరోసా కేంద్రంలో బుధవారం రాయితీపై రైతులకు వరి విత్తనాలు అందజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవ రావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పీ.విజయలక్ష్మి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ప్రస్తుతం కేంద్రంలో సాంబమసూరి సోనామసూరి స్వర్ణ మసూరి, శ్రీకాకుళం సన్నాలు, ఇంద్ర, అమర్ అనే ఆరు రకాల విత్తనాలు 109.80 క్వింటాలు సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఏవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్బిక చైర్మన్ కే.శ్రీధర్, ఎంపీటీసీ కే.మహేశ్వరి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు డి.సత్యనారాయణ బి.జగన్నాథరావు ఆర్బిక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు యధాతనంగా చెల్లించవచ్చు

పాడేరు, జూన్ 28, ప్రభాతవార్త

పాడేరు డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులు బక్రీద్ రోజున కూడా తమ విద్యుత్ బిల్లులు యధాతథంగా చెల్లించుకోవచ్చునని సి అండ్ ఓ పాడేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవిఎన్ ఎం. అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బక్రీదు రోజున సెలవు ఉన్నప్పటికీ విద్యుత్ వినియోగదారుల మాత్రం తమ బిల్లులను యధావిధిగా చెల్లించుకోవచ్చును అన్నారు. ప్రజల సౌకర్యార్థం బక్రీద్ రోజున కూడా బిల్లులు చెల్లించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమ్మఒడి పథకానికి బటన్ నొక్కిన ముఖ్యమంత్రి

## - తల్లుల ఖాతాలో నేరుగా అమౌంట్ జమ - కురుపాంలో మెడికల్ కాలేజీకి సీఎం హామీ









**కురుపాం, జూన్ 28 ప్రభాతవార్త :**

నాల్గవదఫా అమ్మఒడి పథకానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో బటన్ నొక్కారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా విశాఖపట్నం నుంచి హెలికాప్టర్‌పై చిన్న మేరంగిలో గల పాలిటెక్నికల్ కాలేజీలో దిగి రోడ్డు పై కురుపాంలో ఏర్పాటు చేసిన సభా వేదికకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి తన ధ్యేయమని అందుకనే తాను మామూలు ప్రాంతమైన కురుపాంలో ఈ కార్యక్రమం తలపెట్టానని ఆయన అన్నారు. ప్రతీ పేద విద్యార్ధి ప్రపంచంతో పోటీపడే స్థాయికి విద్యా ప్రమాణాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే విద్య కు అధిక ప్రాధాన్యత మన ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దేశంలో 28 రాష్ట్రాలలో మరెక్కడా అమలు కాని అమ్మఒడి పథకం మన రాష్ట్రంలోనే అమలవుతుందని అన్నారు. నాడు కార్పోరేట్ పాఠశాలలు స్టేట్ ఫస్ట్.. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మొదట వరసలో ఉండటం అది మన ఘనత అని అన్నారు.అమ్మఒడి కార్యక్రమం 83,15,341 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, వీరి తల్లుల ఖాతాల్లో 6392 కోట్ల 10రోజులు పండుగ వాతావరణం లో వారి ఖాతాలో జమ అవుతుందని అన్నారు. ఇందులో మధ్య వర్తులు గాని ఏవిధమైన లంచాలు గాని లేకుండా నేరుగా తల్లులు ఖాతా లో జమ అవుందని అన్నారు.

**కురుపాంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు హామీ :**

కురుపాం లో మెడికల్ కళాశాల తోరలో ఏర్పాటుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో నాలుగు మిడిల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు అందులో కురుపాంలో ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇప్పటికే కురుపాం లో గిరిజన ఇంజరింగ్ కాలేజ్ ఏర్పాటు చేశామని తుది రూపానికి చేరుకుందన్నారు. దీనితో సభ ప్రాంగణం హర్ష త్వానిలతో మారుమోగిపోయింది. గిరిజనులు పట్ల తనకు ఉన్న అభిమానం తో గిరిజన అభివృద్ధిధ్యయంగా పనిచేస్తున్నామని అన్నారు. మొదటగా ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన బిడ్డ నా చెల్లమ్మ డిప్యూటీ సీఎం గా ఇవ్వటం జరిగిందని, అదే బాటలో ప్రస్తుతం కూడ రాజన్న దొరకు డిప్యూటీ సీఎం గా వుంటున్నారని అన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేపత్తుతుంటే ప్రతిపక్షం నకు చెడుగా కనిపిస్తుందని, వారి వంకర బుద్ధికి మంచి కనిపించిందని జగన్మోహన్ రెడ్డి అన్నారు. మొదటగా కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గ లో ఒక మహిళ ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గంలో అమ్మ ఒడి పథకం ప్రారంభించడం తనకు గర్వంగా ఉందని అన్నారు. దేశం లోని కాదు, ఏ రాష్ట్రంలో కూడ ఇటువంటి కార్యక్రమం అమలు చేయటం లేదని అన్నారు. తనకు30 ఏళ్ళు రాజకీయం ఉందని చెప్పుకొనే చంద్ర బాబు నాయుడు ఎప్పుడైనా ఎటువంటి పేద ప్రజలకు ఉపాయగా పడే పథకాలు కోసం ఆలోచన చేసారా అని ప్రశ్నించారు. తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతగానో ప్రభుత్వం తొడబడు తుందన్నారు. ఎంతోకాలంగా గుమ్మిడుగుడా కాలువ ప్రజల వంచని దీనిని నిర్మిస్తే మూడు మండల రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది ని అన్నారు. అలాగే కురుపాం గుమ్మలక్ష్మీ పురం, జియ్యమ్మవలస మండలాల్లో జీడీ పంట అత్యాధికంగా పండుతుందని కనుకా గుమ్మలక్ష్మిపురం జీడీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల్లో గల సాగునీటి ప్రాజెక్టులు మరమ్మత్తులు చేస్తే చివర భూమిలకు నీరు అందుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ మన్యం జిల్లా ఏర్పాటు అయ్యే మొదటగా ముఖ్యమంత్రి వచ్చి అమ్మఒడి కార్యక్రమం ప్రారంభించడం ఈ ప్రాంత అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు జి. మాధవి, బెల్లాన చంద్ర శేఖర్ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి, అలజంగి జోగారావు, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, శంబంగి చినప్పలనాయుడు, బడుకొండ అప్పల నాయుడు, జిసిసి ఛైర్మన్ స్వాతిరాణి, డిప్యూటీ మేయర్ కె.శ్రావణి, మాజీ పార్లమెంటు సభ్యులు, డివిజి శంకరరావు, పాలవలస రాజశేఖర్, హైమావతి, జయమణి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

గురువారం, 29 జూన్ 2023

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం





**పార్వతీపురం, జూన్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి హెలీప్యాడ్ వద్ద జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు జి.మాధవి, బెల్లాన చంద్రశేఖర్, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలుపాముల పుష్పశ్రీవాణి, అలజంగి జోగారావు, విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, శంబంగి చినప్పలనాయుడు, బడుకొండ అప్పలనాయుడు, జిసిసి ఛైర్మన్ స్వాతిరాణి, డిప్యూటీ మేయర్ కె.శ్రావణి, మాజీ పార్లమెంటు సభ్యులు, డివిజి శంకరరావు, పాలవలస రాజశేఖర్, హైమావతి, జయమణి తదితరులు పాల్గొన్నారు.

**ఇంగ్లీషులో స్పీచ్ ఇచ్చిన చిన్నారి :** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో నిర్వహించిన అమ్మ ఒడి నాలుగో విడత నిధులు జమ కార్యక్రమంలో కురుపాం ఆదర్శ పాఠశాల విద్యార్థి చిన్నారి సుచరిత చౌదరి ఇంగ్లీషులో చక్కగా ప్రసంగించింది. చిన్నారి సుచరిత మాటలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మురిసిపోయారు సుచరిత జి ఎం వలస మండలం చిన మేరంగి గ్రామానికి చెందిన విద్యార్థిని జగన్ సభలో సుచరిత చౌదరి నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి విద్యారంగంపై ప్రభుత్వం చేస్తున్న కృషి అమ్మ ఒడి పథకం ద్వారా కలుగుతున్న ప్రయోజనాలపై ఇంగ్లీషులో తెలుగులో చక్కగా



వివరించింది. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న సుచరిత చౌదరి ప్రసంగంపై సీఎం జగన్మోహన్ రెడ్డి అభినందించారు సీఎంతో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సుచరితను అభినందించారు.

### పశు గణాభివృద్ధి సంస్థ

## నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### సభ్యులను అభినందించిన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్



**విజయనగరం, జూన్28 (ప్రభాత వార్త) :**

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బుధవారం జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎల్‌డిఎ ఛైర్మన్ బెల్లా బంగారునాయుడు, కార్యవర్గ సభ్యులు కేతవీరన్న, జి.లక్ష్మణ, వెంకట లక్ష్మీ, పైడితల్లి, మెరుపుల గోపాలం, బుగత రమణ, ఇతర సభ్యులు కొల్లి శ్రీను, సింహాచలం, గౌరమ్మ వెంకట సత్యవతి, చిట్టినాయుడు, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు డాక్టర్ ఎన్.దామోదర రావు పాల్గొన్నారు. వీరికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ అభినందిస్తూ, పాడి పశువులు, పాల ఉత్పత్తిలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## 'జగనన్న సురక్ష'ను ప్రజలు సద్వియోగం చేసుకోవాలి

### - నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ రామారావు



**నెల్లిమర్ల, జూన్ 28 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో జూలై ఒకటో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయితీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి జరజాపుపేటలో బుధవారం ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారి సమస్యలను తెలుసుకుని ఇందుకు సంబంధించిన పత్రాలను సేకరించాలని సచివాలయ సిబ్బందికి, వలంటీర్లకు సూచించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 11 రకాల సేవలను జగనన్న సురక్ష కార్యక్రమంలో అందించనున్నట్లు వివరించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే ధృవపత్రాల జారీ జరుగుతుందని వివరించారు. ప్రధానంగా బర్త్, డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిపికేట్, ఆధార్ కార్డులో దిద్దుబాట్లు తదితర 11 రకాల సేవలను అందించనున్నట్లు చెప్పారు.సర్టిఫికేట్‌లు కావాల్సిన వారు ముందుగానే తమ వద్దకు వచ్చే వలంటీర్లుకు వివరాలను అందజేయాలని సూచించారు. సచివాలయ పరిధిలో ఒక రోజు పూర్తిగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి ధృవపత్రాల జారీ,పంపిణీ కార్యక్రమాలను చేపడతారని అన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని రామారావు సూచించారు.

## మద్యం బెల్టు షాపుపై పోలీసులు దాడి


### - మహిళ అరెస్ట్



**వేపాడ, జూన్ 28 ప్రభాతవార్త :**

మద్యం బెల్ట్ షాపుపై వల్లంపూడి పోలీసులు బుధవారం ఆకస్మిక దాడి చేసి మహిళను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ కోనేటి రాజేష్ విలేకరులకు తెలిపారు వివరాలిలా ఉన్నాయి. వేపాడ మండలం ఆకుల సీతంపేట గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నారన్న సమా చారంతో పగడ్బందీగా వ్యూహం పన్ని షాపుపై దాడి చేసినట్లు తెలిపారు. 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అక్రమంగా షాపు నిర్వహిస్తున్న మహిళ కనకమహాలక్ష్మిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపినా,బెల్టు షాపులు నిర్వహించినా, చట్టవ్యతిరేక కార్యకలా పాలకు ఎవరు పాల్పడినా తనకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## అమ్మఒడి సాయం పిల్లల చదువుకే వినియోగించండి




**గరివిడి, జూన్ 28 ప్రభాతవార్త :**

చదివే పిల్లలకు అమ్మఒడి వరంలా నిలుస్తుందని, అమ్మఒడి సాయాన్ని పిల్లలు చదువుకే వినియోగించి వారి భవిష్యత్‌కి బంగారుబాట వేయాలని కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీరాములు నాయుడు అన్నారు. అమ్మఒడి తల్లుల ఖాతాల్లో జమ అయిన సందర్భాన్ని పురస్కరించుకుని కాపుశంభాం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో శ్రీరాములునాయుడు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్‌కి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారన్నారు. చదువే మన పిల్లలకు ఇవ్వగలిగే ఆస్తి అన్నారు. పిల్లల భవిష్యత్‌కి పెట్టుబడిదారీగా ఉన్న జగన్మోహన్‌రెడ్డికి విద్యార్థులు తల్లిదండ్రులంతా అండగా ఉండాలని ఆశీస్సులు అలందివాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు అమ్మఒడి సాయం ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాదేశిక సభ్యుడు టొంపల సంజీవరావు, సర్పంచ్ లెంక సుశీల, కాపుశంభాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము పాల్గొని ప్రసంగించారు.

## ఘనంగా పి.వి.నరసింహారావు జయంతి



**విజయనగరం, జూన్ 28 (ప్రభాత వార్త) :**

మాజీ ప్రధాని పివీ నరసింహారావు చిరస్మరణీయులని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు. పీవీ నరసింహారావు 102వ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. జిల్లా బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అశోక్‌గజపతిరాజు పాల్గొని పి.వి.నరసింహారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత శంకర్ నీలు రచించిన పి.వి.నరసింహారావు ఆత్మకథ పుస్తకాన్ని అశోక గజపతిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ బహు భాషా కోవిదులని, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. మన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా చేశారన్నారు. దేశ ప్రధాని మంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ద్వారా నియామకమై, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన తరుణంలో ఏకగ్రీవంగా ఆయనను పార్లమెంట్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పేరి రామయ్య పంతులు, సిటీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ద్వాదశి వేణు, రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడు ఇనుగంటి రాకేష్ శర్మ, ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు చల్లాపిళ్ళ విశ్వేశ్వర శాస్త్రి,జిల్లా ప్రదాన కార్యదర్శి మర్ల రవికుమార్, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు రాజకామేశ్వరరావు, నందగిరి శ్రీనివాసరావు, చెంచల రవీంద్ర, యడవల్లి గోవిందు, మండలేముల సన్యాసిరావు, పుత్రేవు సిద్దు, తాతా నాగేశ్వరరావు, సుదర్శనం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడప కార్యక్రమం

### ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



**గంట్యాడ, జూన్ 28 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఎమ్మెల్సీ సురేష్ బాబులు అన్నారు. బుధవారం పెదవేమలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అర్హులందరకూ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని వైయస్సార్ ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పి.హైమావతి జిల్లా ఎస్.ఎస్.ఎల్ అధ్యక్షులు పి.జైహింద్ కుమార్ జడ్పీటీసీ వి.నరసింహమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ వి.ముత్యాలనాయుడు, సర్పంచ్ పాపు నాయుడు, ఎంపీటీసీ భవాని, అధికారులు, వైఎస్సార్‌సిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోనికి పలువురు చేరిక

### ఇద్దరు మాజీ సర్పంచ్‌లతో సహా 50 కుటుంబాలు



**భోగాపురం, జూన్ 28 (ప్రభాత వార్త) :**

మండలంలోని తూడెం గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్ లతో పాటు వార్డు మెంబర్లు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ గ్రామంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు సమక్షంలో ఆ గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. టిడిపిలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు రీసు నర్సయ్యమ్మ, పూడి రామయ్యమ్మలతో పాటు రీసు అప్పారావు,పూడి రమణ, రీసు బంగారప్పడు, చిన్నారావు, నీలాపు రాములమ్మ తదితరులు ఉన్నారు. వీరికి బంగార్రాజు, సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, కోరాడ తాతారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు రీసు రమణ, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కోలా రామసూరి, మండల తెలుగుయువత అధ్యక్షుడు సరగడ తోగుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా తారు రోడ్డు పనులు



**దత్తిరాజేరు, జూన్ 28 ప్రభాతవార్త :**

మండలంలోని పెదకాద మధుర గ్రామమైన మజ్జిపేట నుండి గోభ్యాం రోడ్డు వరకు 98 లక్షలతో తారు రోడ్డు పనులు. చేపడుతున్నామని సచివాలయ కన్వీనర్ సామిరెడ్డి ఈశ్వర అన్నారు. శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య కృషితో మాకు ఈ రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ రోడ్డు కోసం ఎదురుచూస్తున్నామని ఈరోజు మా గ్రామానికి రోడ్డుపనులు జరగడంతో ఎమ్మెల్యేకు వైసిపి నాయకులు ఈశ్వరరావుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా జగన్నాథుని రథయాత్ర



**మక్కువ, జూన్ 28 ప్రభాతవార్త :**

సీబిల్లిపెద్దవలస గ్రామంలో జగన్నాథుని రథయాత్ర వైభవంగా జరిగింది. జగన్నాథుడు ఊరేగింపుగా గ్రామ శివారులో ఉన్న గుడి నుండి ప్రధాన గుడి వద్దకు రథం మీద ఊరేగింపుగా గ్రామస్తులు తీసుకు వచ్చారు. జగన్నాథస్వామి గుడి దగ్గర జగన్నాథ రథం ముందు శంబర పెద్దవలస గ్రామాలకు చెందిన కోలాట బృందాలు కోలాటాలు ఆడారు. జగన్నాథుని దర్శనం కోసం చుట్టుపక్క గ్రామాలు నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి రథం దగ్గర ప్రధాన గుడిలో స్వామిని దర్శించుకున్నారు. ఈ జగన్నాథయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టారు.

## మార్లపల్లిలో పశు వైద్య శిబిరం నిర్వహణ



**లక్కవరపుకోట, జూన్ 28 ప్రభాతవార్త :**

మండలంలోని మార్లపల్లి గ్రామంలో ఆర్‌బికె కేంద్రం వద్ద బుధవారం ఎల్.కోట ప్రభుత్వ పశువైద్యశాల వైద్యాధికారిణి కె.గాయత్రీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎదకు రాని, తిరిగి పొర్లుతున్న పశువులకు ఇంజెక్షన్స్ ఇవ్వడంతో పాటు గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు చికిత్స చేయడం జరిగిందని, పశువులలో వచ్చే వ్యాధులు వాటి లక్షణాల గురించి, నివారణ చర్యలు వివరిస్తూ అధిక పాల దిగుబడులకు ఎటువంటి ఆహారం పశువులకు అందించాలో వివరించినట్లు డాక్టర్ గాయత్రీ తెలిపారు.

## తాడ్డి కుటుంబానికి అశోక్ పరామర్శ



**గజపతినగరం, జూన్ 28 ప్రభాతవార్త :**

ఇటీవల మృతి చెందిన మాజీ శాసన సభ్యులు తాడ్డి సన్యాసి నాయుడు కుటుంబ సభ్యులను మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు బుధవారం పరామర్శించారు. బుధవారం తాడ్డి స్వగృహానికి వచ్చిన ఆయన సన్యాసినాయుడు సతీమణి రామలక్ష్మిని పరామర్శించి ఓదార్చారు. అలాగే కుమారులు భాస్కర రావు, రవి, మనవడు జస్వంత్ నాయుడు, కోడళ్ళు పార్వతి,శోభలను కూడా పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతకుముందు ఆయన సన్యాసినాయుడు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.సీనియర్ రాజకీయ నాయకులు సన్యాసినాయుడు లేని లోటు తీర్చ లేనిది అన్నారు. రాజకీయ విలువలు ,సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయాలు చేసిన వ్యక్తి సన్యాసి నాయుడు అన్నారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఉన్నారు.

## శంబర పోలమాంబ అమ్మవారి గుడి పరిశీలన



**మక్కువ జూన్ 28 (ప్రభాతవార్త):**

శంబర పోలమంబ అమ్మవారి అభివృధి పనులు గురించి అమ్మవారి వనం గుడి చదురుగుడి పెద్దమ్మ తల్లి గుడిని డిప్యూటీ ఈఈ కెవిసి కృష్ణ మరియు ఇంజనీరింగ్ సిబ్బంది ఆలయ స్థలాలను పరిశీలించారు. రాష్ట్ర గిరిజన జాతర అయిన సందర్భంగా 8కోట్ల రూపాయలతో ఎస్టిమేషన్లు తయారు చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆలయ సిబ్బంది ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పూడి దాలి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

29 JUNE TERA PG 8VER:29 JUNE TERA PG 6/29/23 11:43 PM Page 1



# 'స్పై'తో నిఖిల్ నెక్స్ట్ లెవల్ ట్రెండ్ సెట్ ఖాయం: నాగచైతన్య

హీరో నిఖిల్ మరో నేషనల్ థ్రిల్లర్ 'స్పై'తో వస్తున్నారు. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రాన్ని చరణ్ తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీస్థాయిలోనిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. జూన్ 29న ఈచిత్రం విడుదల కాబోతున్న నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను చాలా గ్రాండ్‌గా నిర్వహించారు. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగచైతన్య




మాట్లాడారు. నిఖిల్ అంటే చాలా ఇష్టం అన్నారు. హ్యాపీడేస్‌లో పక్కింటి కుర్రాడి పాత్రలో స్టార్ట్ చేసి స్వామిరారా, కార్తికేయతో తనకంటూ ఒక ట్రెండ్‌ను సెట్ చేశారన్నారు. ఇపుడు స్పై చిత్రంతో ముందుకు రాబోతున్నాడని అన్నారు. తన జర్నీచూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు.. నిర్మాతలకు అభినందనలు అన్నారు.. నిఖిల్ ఇపుడు స్పైతో కార్తికేయ2 ట్రెండ్‌ను దాటి నెక్స్ట్‌లెవ్‌కు వెళ్తారని నమ్ముతున్నానని అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, స్పై సినిమా చేయటానికి కారణం నిర్మాత రాజశేఖర్‌గారు అన్నారు. కథ విన్నాక మరో ఆలోచన లేకుండా ఈ కథను ఎంత గ్రాండ్‌గా తీద్దామనే దానిపై దృష్టిపెట్టామన్నారు. అప్పటికి కార్తికేయ2 రాలేదని, నన్ను ముందే నమ్మిన రాజన్న, తేజ్‌లకు కృతజ్ఞతలు అన్నారు. ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా సినిమాను తీశారన్నారు. నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ,నిఖిల్ నటుడిగా ఇప్పటికే నిరూపించుకున్నారని అన్నారు. ఐశ్వర్య, సన్యా ఇద్దరూ బాగా నటించారని అన్నారు. సినిమాలో పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. శ్రీచరణ్ మంచి సంగీతం అందించారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గ్యారీ బిహెచ్, కార్తిక్ దండు, జిష్ణు సేన్, అర్యన్ రాజేష్,. ఐశ్వర్యామీనన్, సన్యాఠాకూర్, శ్రీచరణ్ పాకాల, డిఒపి వంశీ పచ్చిపులుసు తదితరులు మాట్లాడారు.

# 'సౌండ్ పార్టీ' మూవీ టైటిల్ లాంచ్

ఫుల్ మాస్‌మీడియా ప్రొడక్షన్స్ పతాంకపై తొలిప్రయత్నంగా బిగ్‌బాస్5 టైటిల్‌విన్నర్ విజె సన్నీ హీరోగా, హ్రితిక శ్రీనివాస్ హీరోయిన్‌గానటిస్తున్న నూతన చిత్రం సౌండ్ పార్టీ దర్శకుడు జయశంకర్‌సమర్పణలో రైటర్ సంజయ్‌శేరి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం తాజాగా షూటింగ్‌ను పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా సారథిస్టూడియోస్‌లో ఈచిత్రం టైటిల్ లోగో పోస్టర్‌ను పాత్రికేయుల చేతులమీదుగా ఆవిష్కరించారు. సౌండ్ పార్టీ లోగో ఆవిష్కరించిన అనంతరం ప్రముఖ జర్నలిస్టు వైజె రాంబాబు మాట్లాడారు. జర్నలిస్టుగా, యాంకర్‌గా, బిగ్‌బాస్ విన్నర్‌గా సన్నీ ఒక్కోమెట్టు ఎదుగుతూ హీరోగా మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడని అన్నారు.. సిల్వర్‌స్క్రీన్‌పై ఈసినిమాతో ఇంకా సౌండ్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు.



కార్యక్రమంలో మరోజర్నలిస్టు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టుగా మొదలైన సన్నీ కెరీర్ దినదినాభివృద్ధిచెందుతూ ముందుకెళుతోందని అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు వి.జయశంకర్, సంగీత దర్శకుడు మోహిత్ రెమానిక్, పృధ్వీ, దర్శకుడు సంజయ్ శేరి, హీరో విజె సన్నీ తదితరులు మాట్లాడారు. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత , నిర్మాత రవి పోలిశెట్టి మాట్లాడుతూ, మా మొదటి తెలుగుసినిమా షూటింగ్‌పూర్తవటం ఆనందంగా ఉందన్నారు. ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ కథా, కథనాన్ని నమ్మి సినిమాలు తెరకెక్కిస్తుందని తెలిపారు. అన్నివర్గాల ప్రేక్షకులకు చేరే విధంగా , ఆకర్షణీయమైన కంటెంట్‌ను రూపొందించటమే మా లక్ష్యం అన్నారు. యుఎస్‌లో ఆంగ్ల చలనచిత్రాలు, మ్యూజిక్ వీడియోలను నిర్మించటంలో మునుపటి అనుభవం ఉన్నందున, తెలుగు సినిమావైపు ఆకర్షించబడ్డానని అన్నారు.సినిమా నిర్మాణంలో ప్రతి అంశంలోనూ పాల్పంచుకోవాలని అనుకున్నానని అన్నారు. త్వరలో పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి ఆగస్టులో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలుజరుగుతున్నాయని తెలిపారు

**యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ నారాయణ అండ్‌కో.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్ , సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం జూన్ 30న విడుదల కానున్న నేపథ్యంలో హీరో సుధాకర్ కోమాకుల మీడియాతో మాట్లాడారు.**



# ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా

**ఈ సినిమాకు హీరోతో పాటు నిర్మాతగా చేయటానికి కారణం?**

నాకు నిర్మాణంపైఎప్పటి నుంచో ఆసక్తిఉంది.. బిజినెస్ పరంగా కాదు.. కానీ ఏదైనా క్రియేటివ్‌గా ప్రొడ్యూస్ చేయటం అంటే ఇష్టం.. మొదటినుంచి వీడియోస్, కవర్ సాంగ్స్ చేస్తూనే ఉన్నాను. సినిమానిర్మాణంలోకి రావాలనుకున్నపుడు ఇది మంచి చాయిస్‌గా అన్పించింది. దీనికంటే ముందు రీసెట్ అనే సినిమా మొదలుపెట్టాం.. అది ఇంకా టేకాఫ్ కాలేదు.. ఈ లోగా నారాయణ అండ్‌కో వచ్చింది.

**ఈచిత్రంలో మీకు నచ్చిన అంశం ఏంటి?**

చిన్నా ఈ కథ చెబుతున్నపుడు చాలా గమ్మత్తుగా అన్పించింది.. ఏం చేసినా ఫ్యామిలీ అంతాచేస్తారని చెప్పటం చాలా కొత్తగా హిలేరియస్‌గా అన్పించింది. ఇది ఫ్యామిలీ మూవీ . ఇలాంటి సినిమాతో నిర్మాణంలోకి రావటం చాలా ఆనందంఆ ఉంది.. సినిమా అంతా చాలాఫన్‌గా ఉంటుంది.. ఫ్యామిలీ అండ్ క్రైమ్ కామెడీ రెండూ ఉంటాయి.

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నారాయణ గారి అబ్బాయి పాత్రలో కన్పిస్తా.. నా పాత్ర చాలా సహజంగా సెటిల్డ్‌గా ఉంటుంది.. నాకు చాలా కొత్తగా అన్పించింది.. నాకు కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫుల్ లెంగ్త్ వినోదంచేసే అవకాశం దక్కింది.. చాలా ఎంజాయ్ చేశాను.. ఇందులో అమాయకత్వం నుంచే పుట్టే కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. ఈసినిమాకోసం చాలా కొత్త విషయాలు ప్రయత్నించాం.. ఇందులో నలుగురు మ్యూజిక్ డైరెక్టర్లు చేశార. అలాగే మహిళా ఎడిటర్ సృజన పనిచేశారు.. చాలా అద్భుతమైన వర్క్ఇచ్చారు.. దేవిప్రసాద్, ఆమనిగారు ఇప్పటి వరకు సీరియస్‌రోల్స్ చేశారు. ఇందులో చాలా ఫన్‌తో కూడిన పాత్రలు చేశారు.. అలాగే మా తమ్ముడు పాత్ర చేసిన జైకృష్ణ పాత్ర కూడ బాగుంటుంది.. ఇలాగే పూజా కిరణ్ తెలుగమ్మాయి. ఆర్తి, సప్తగిరి, అందరూచక్కగా నటించారు. సినిమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది.

**ఈ కథ కల్పితమా? యద్ధా సంఘటనల స్ఫూర్తిఉందా?**

ఈ కథ కల్పితమే. .రవి గోలి రాశారు.. ఆయన నాగ్‌అశ్విన్ టీంలోపనిచేశారు.

**అనిల్ రావిపూడి సినిమాల్లో మిమ్మల్ని అడగలేదా?**

అనిల్ మంచి ఫ్రెండ్.. తనకి నాకు మంచి పాత్ర ఇవ్వాలని ఉంటుంది.అలాంటిది ఇంకా కుదరలేదు.

**మీడ్రీమ్ రోల్ ఏంటి?**

నాకు బాక్సింగ్ యాక్షన్, డ్యాన్స్ నేపథ్యంలో ఉండే సినిమాలు చేయాలని ఉంది. అలాగే ఎమోషనల్ సినిమాలు కూడ ఇష్టం.. త్వరలో ఒక ఎమోషనల్ రోల్ ఉన్న సినిమాచేస్తున్నాను. అలాగే గుండెల్లో దమ్ము అనే సినిమాచేస్తున్నాను. అది ఫౌండ్ ఫుటేజ్ ఫార్మాట్‌లో షూట్‌చేశాం.. 1980 నేపథ్యంలో ఒక లవ్‌స్టోరీ కూడ ఉంది.. దీనికి మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

న్యూ ఫొటో షూట్ జాన్వీకపూర్



**సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కె.దశరథ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్ యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిర్మాతగా కూడ వ్యవహరించారు. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 30న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యలో చిత్ర కథా రచయిత, నిర్మాత దశరథ్ మీడియాతో మాట్లాడారు.**



# 'లవ్ యు రామ్' ఆకట్టుకుంటుంది

**తొలిసారి ఈచిత్రంలో నటించారు కదా?.. నటుడిగా ఎలాంటి అనుభూతి పొందారు?**

తప్పని పరిస్థితిలో నటించాల్సి వచ్చింది.. (నవ్వుతూ). కథ ప్రకారం ఈసినిమా షూటింగ్ అమెరికాలో కొంత జరుగుతుంది.. ముందు మేం ఇండియాలో షూట్ చేశాం.. అమెరికా వీసాలు రావటం కొంచెం కష్టంగా ఉంది.. మా అందరికీ వీసాలు ఉన్నాయి. ఇండియాలో ఆ పాత్ర చేస్తున్న నటుడికి వీసా రాలేదంటే షూటింగ్ వృధా అవుతుంది..ఆ భయంతో ఆ పాత్రను నేనే చేస్తే ఎలాఉంటుందనే ఆలోచన వచ్చింది.. ఇప్పటి వరకూ సినిమా చూసిన అందరూ అభినందించారు. నేనెపుడూ కెమెరా ముందుకు రాలేదు. విచిత్రంగా ఇది జరిగింది.

**మరి నటన కొనసాగిస్తారా?**

లేదండీ. అయితే ఒక్కటి మాత్రం నిజం.. సక్సెస్ అయితే మాత్రం దర్శకత్వంలో కంటే నటన చాలా సుఖం (నవ్వుతూ)

**లవ్‌యు రామ్ కథ గురించి ?**

ఈచిత్ర దర్శకుడు డివై చౌదరి నేను చిన్నప్పటి నుంచి స్నేహితులం.. ఓటిటిలు ఓపెన్ అయ్యాక ఓ మూడు వెబ్‌సిరీస్‌లు చేశాం.. అందులో భాగంగా చిన్న లవ్‌స్టోరీ చేద్దామని భావించాం.. ఈ జనరేషన్ లవ్ స్టోరీఎలా ఉండాలి..అనుకని ఒకపుడు పిల్లల ప్రేమకు పెద్దలు విలన్‌గా ఉండేవాళ్లు.. ప్రేమకు వాళ్లు అంగీకారం తెలపకపోతేనే సమస్య అయితే కాలం మారింది. ఇపుడు ప్రేమికులమధ్య వచ్చిన గొడవలే ప్రేమకు విలన్స్‌గా మారుతున్నాయి.

**కొత్తవారితో చేశారు కదా.. యూరప్‌లోషూట్ చేయటానికి కారణం?**

కథ రాసుకున్నపుడే అనుకున్నాం.. ఈ కథకు సరిపోయేవారినే తీసుకున్నాం.. కథకు తగినట్టు ఖర్చుచేశాం. అయితే అమెరికా వీసాలు ఇబ్బంది కావటంతో నార్వే వెళ్లాం.. అది ప్రపంచంలోనే కాస్ట్లీ కంట్రీ అని అక్కడికి వెళ్లిన తర్వాత తెలిసింది.. అందరం కలిసి ఉండటానికి ఒక ఇల్లు తీసుకుంటే 18 గంటలకు 85 వేలు చార్జిచేశారు..పైగా విపరీతంగా వర్షాలు..ఫైనల్ ప్రోడక్ట్ మాత్రం చాలా బాగా వచ్చింది.

**రోహిత్, అపర్ణ నటన గురించి చెప్పండి?**

ఇలాంటినటులు దొరకటం మా అదృష్టం... చాలా అంకితభావంతో అద్భుతంగా చేశారు.. ఈ జనరేషన్ చాలా సెన్సిబుల్‌గా ఉంటోంది.. ముందుకు వెళ్లాలనే కసితో పనిచేస్తున్నారు. ఇది యూత్‌ఫుల్ స్టోరీ.అందరికీ నచ్చుతుంది.

**కొత్త ప్రాజెక్టులు?**

ఒక ప్రాజెక్టుపై వర్క్ జరుగుతోంది.. మరోమూడు నెలల్లో అనౌన్స్‌మెంట్ వస్తుంది.. అలాగే ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను. దానికి హరీష్ శంకర్ షో రన్నర్‌గా ఉంటారు.


# 'మాయా పేటిక' ప్రీరిలీజ్ ఈవెంట్



డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రంగా మరో కొత్త కథతో రాబోతోంది 'మాయాపేటిక'..విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్‌రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటించారు.. స్మార్ట్‌ఫోన్ థ్రిల్లర్ మాయాపేటిక.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు. జూన్ 30న ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధంఎైంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగానిర్వహించారు.. నిర్మాత శరత్ చంద్ర మాట్లాడుతూ,థాంక్యూ బ్రదర్ సినిమాను అందరూ ఆదరించారని, ఇది మా రెండో చిత్రమన్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే ఎలి మెంట్స్ ఉంటాయన్నారు. ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. కార్య క్రమంలో దర్శకుడు రామేష్ రాపర్తి, విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, రజత్ రాఘవ, సిమ్రత్‌కౌర్ ప్రసంగించారు.

# వరుణ్‌తేజ్ 'గాండీవధారి అర్జున'

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో రాబోతు న్నారు.. ఆ సినిమానే గాండీవధారి అర్జున'.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కు తోంది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకోబో తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. వరుణ్‌తేజ్ కెరీర్‌లోభారీ చిత్రంగా యూరో పియన్ దేశాలతోపాటు యుఎస్‌లో షూటింగ్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్‌ఎన్ ప్రసాద్, బాపినీడు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఎంటైర్ షూటింగ్ పూర్త యింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఆగస్టు25న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈమేరకు మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశార. ఇందులో వరుణ్‌తేజ్ చాలా స్టైలిష్‌గా కన్పించారు. ఈచిత్రంలో ఆయన సెక్యూరిటీ ఆఫీసర్‌గా కన్పిస్తారు. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.



# విజయ్ ఆంటోనీ మూవీ 'హత్య' రిలీజ్ డేట్

బిచ్చగాడు2 సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన విజయ్ ఆంటోనీ, మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. విజయ్ ఆంటోనీ నటిస్తున్న కొత్త సినిమా 'హత్య'.. ఒక ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మూవీగా ఈసినిమారూపొందుతోంది.. ఈచిత్రంలో డిటెక్టివ్ పాత్రలో విజయ్ ఆంటోనీ కన్పించనున్నారు. హీరోయిన్ రితికా సింగ్ ఓ కీలకపాత్ర పోషిస్తోంది.. ఈసినిమా ట్రైలర్





ఇప్పటికే ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది.. తాజాగా దర్శక, నిర్మాతలు సినిమా విడుదల తేదీని ప్రకటించారు.. జూలై21న ఈసినిమా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కంప్లీట్ మేక్‌ఓవర్‌తో, కొత్తలుక్‌తోచూడటానికి చాలా కొత్తగా ఉన్నారు విజయ్ ఆంటోనీ . లోటస్ పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిలిం వెంచర్స్ సంస్థ నిర్మిస్తోంది.. చిత్రానిక కమల్ బోరా, జి.,ధనుంజయన్,ప్రదీప్.బి, వెంకట్ బోరా, విక్రమ్ కుమార్, తాన్‌శ్రీ దొరైసింగమ్ పిల్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్వీఎస్ అశోక్‌కుమార్ నిర్మాతలు. బాలాజీకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.

# గ్రాండ్‌గా రిలీజ్‌కు 'గండ' రెడీ



సినిమా అంటేనే కోట్ల బడ్జెట్‌తో ముడిపడిన వ్యవహారం. అలాంటిది జీరో బడ్జెట్‌తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటూ వారణాశి సూర్య ఓ వినూత్న ప్రయోగానికి తీరతీస్తూ ఈజీ మూవీస్ బ్యానర్‌పై గండ అనే చిత్రాన్ని డైరెక్టుచేస్తూ నిర్మించారు.. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 30న విడుదలకు సిద్ధమైంది.ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. వారణాశి మాట్లాడుతూ, మా జీరో బడ్జెట్ కాన్సెప్ట్‌సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని 30న విడుదల కాబోతోం దని తెలిపారు. ఈచిత్రంతో ఎంతో మంది టాలెంటెడ్ ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారని అన్నారు..మా ఈజీ మూవీస్ సంస్థ త్వరలో ఓ పెద్ద సంస్థతోకలిసి పెద్ద ప్రాజెక్టును చేయబోతోందని తెలిపారు.. త్వరలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. అలాగే విజయ్ జెడ అనే దర్శకుడిని పరిచ యం చేస్తూ మా సంస్థలోజీరో బడ్జెట్ మూవీ చేయబో తున్నామని పేర్కొన్నారు.. జీరో బడ్జెట్ కాన్సెప్ట్‌తో సినిమాలు చేస్తూనే ఉంటానని అన్నారు.

# 'తురమ్ ఖాన్‌లు' ఫస్ట్ సింగిల్ లాంచ్

తెలుగు ఇండస్ట్రీలో తెలంగాణ నేపథ్యలోవస్తున్న మరో తెలంగాణ పల్లె కథా చిత్రం 'తురుమ్ ఖాన్‌లు'. స్టార్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పైఎండీ ఆసిఫ్ జానీ నిర్మాతగా, శివకల్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రం ప్రస్తుతం షూటింగ్ పనులు ముగించుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. ప్రస్తుతం ఈచిత్రం నుంచితొలిసాంగ్ రంగు రంగుల చిలక..పాట విడుదలైంది.. ధమాకా ఫేమ్ దర్శకుడు త్రినాధరావునక్కిన చేతులమీదుగా పాటను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ



పాటసోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. త్రినాధరావు మాట్లాడుతూ, తెలంగాణ నేపథ్యలో సినిమా రావటం అదీ కామెడీ నేపథ్యంలోఉండటం,నేనుపాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. పల్లెటూరు రివెంజ్ కామెడీ జానర్‌లో మొదటిసారి మహబూబ్‌నగర్ స్లాంగ్‌లో తెరకెక్కించిన ఈచిత్రం షూటింగ్‌ముగించుకుని నిర్మాణానంతరకార్యక్రమాలను శరవేగంగా జరుపు కుంటోంది.. ఎస్.శివకల్యాణ్ ఈచిత్రానికి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కార్యక్రమంలో నిర్మాత ఆసిఫ్ జానీ మాట్లాడుతూ, బలమైన కథ, సహజమైన పాత్రలు ఉన్న ఈచిత్రాన్ని క్వాలిటీగా నిర్మించామని తెలిపారు.

## జగనన్న భూరక్ష రీసర్వే



సోంపేట, జూన్ 28 ప్రభాతవార్త

మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీలలో జగనన్న భూరక్ష రీసర్వే నిర్వహించే కార్యక్రమంలో సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు నిమ్మన దాసు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జింకిభద్ర సచివాలయంలో వున్న కొల రాయలను పరిశీలించి త్వరగా పాతాలని సర్వేయర్ జగదీష్, విఆర్ఓ లోకనాథంకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, సర్పంచ్ ప్రతినిధి తామాడ శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, బత్తుల షన్ముఖరావు, బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పెద్దలవునిపల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం



నందిగాం, జూన్ 28 ప్రభాతవార్త

పెద్దలవునిపల్లి సచివాలయ పరిధిలో పెద్దలవునిపల్లి, నరేంద్రపురం పంచాయతీలకు చెందిన సచివాలయ కన్వీనర్లు, గృహసారధరులు, వాలంటీర్లుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అట్టాడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ ప్రతినిధి పూడి తిరుపతి, కంచరాన శ్రీధర్, పినకాన తులసి, కిల్లి గోపాల్, ఎంఎల్ఓ గోవింద్, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, గృహసారధరులు పాల్గొన్నారు.

## ఆమదాలవలసలో అక్రమ కలపర రవాణా!

### చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు



ఆమదాలవలస, జూన్ 28 ప్రభాతవార్త

పచ్చదనం అంతరించిపోతే మానవ మనుగడకు ముప్పు తప్పదని భావించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సామిల్లుల లైసెన్స్ రద్దు చేసింది. ఉన్న సామిల్లులతో కొనసాగించుకోవాలని తెల్పడంతో సామిల్లు యజమానులు అప్పటి నుంచి కర్రలు అక్రమాలకు తెర లేపారు. కర్రలకు విపరీతంగా డిమాండ్ ఉండడంతో ప్రతి గ్రామంలో ఒకరు లేక ఇద్దరుకలప దొంగలు ఈఅక్రమ వ్యాపారానికి అడ్డు లేకుండా పోతుంది. ఈ మిల్లులు యజమానులు అటవీ ప్రాంతంలోని విలువైన చెట్లను తమ మనుషులను పంపించి రాత్రి సమయంలో నరికి వేసి మరుచటి రోజు అనువైన ప్రదేశాల్లో ఉంచి అక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు విలువైన కలప అక్రమంగా తరలిస్తున్నా ఈవిషయం ఆయా అధికారులకు తెలిసినప్పటికి వారికి నెలవారి మామూళ్ల మత్తులో ఉండడంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యాపారం రాత్రి కాకుండా పగటిపూట కూడా ట్రాక్టర్లుద్వారా, మిని వ్యాన్ ద్వారా బహిరంగంగా అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా బహిరంగంగా కలప అక్రమంగా సామిల్లు యజమానులు బరి తెగించి పంపుతున్నారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక సామాన్య రైతు తన అవసరాలకు తన పొలంలో కర్రను కోసి సామిల్లుకు తీసుకుని వెళితే రూ.500 లు ఫారెస్ట్ అధికారులకు ఇవ్వాలని సామిల్లు యజమానులు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సరుబుజ్జిలి మండలంలోని పలు గ్రామాల్లో అటవీ ప్రాంతాల్లో టేకు, మద్ది, గుగ్గిలం వంటి వృక్షాలను నరికివేసి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా సంబంధిత అధికారుల కనుసైగల్లోనే జరుగుతుందని పరిసర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ అక్రమ వ్యాపారం ఆయా గ్రామాల్లో నిరంతరం కొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. మండలంలో ఈ అక్రమ కలప బ్రోకర్లు నిరంతరం గ్రామాల్లో సంచరిస్తూ విలువైన కర్రలను తోటలను పగలు గుర్తించి రాత్రి సమయంలో ఆయా అధికారులకు తెలియపర్చి నిరాడంబరంగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా వంశధార, నాగావళి, నారాయణపురం కాలువల్లో ఉన్న విలువైన చెట్లును కూడా నరికి వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమదాలవలసలో శ్రీహరిపురం, లక్ష్మిడి పేట, నిమ్మతొర్లాడ, చింతాడ, గోవిందపురం, పార్వతీశంపేట, బొడ్డేపల్లిపేట, ఇసుకలపేట, ఆమదాలవ లస పట్టణంలో ఇద్దరు, అక్కులపేటకు చెందిన వ్యక్తులు తమ ఇంటి వద్ద నుంచే ఇతర మండలాలకు అక్రమంగా విలువైన కలపను తరలిస్తున్నారు. అక్రమ వ్యాపారం అంతా ఆయా అధికారుల కనుసన్నల్లో నడుస్తుందని ఆయా వ్యాపారులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ అక్రమ కలప రవాణ వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ అక్రమ కలప రవాణాపై సరుబుజ్జిలి సెక్షన్ అధికార సాయిరాం వివరణ కోరగా స్పందించలేదు. ఈ విషయమై శ్రీకాకుళం అటవీశాఖ రేంజర్ జి.జగదీశ్వరరావును వివరణ అడగగా ఇటీవల బదిలీపై వెళ్లానని, కొత్తగా వచ్చిన రేంజర్ వివరణ అడగాలని ఫోన్ పెట్టేశారు.

## ప్రభుత్వ హెచ్చరిక బోర్డు చించివేత

సంతబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త



మండలంలో బోరుభద్ర గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్ వేయడంతో 'అక్రమ లేఅవుట్‌లు, చోద్యం చూస్తున్న అధికారులు' అనే శీర్షికన ఈ నెల 23న వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం తెల్సిందే. దీనిపై బోరుభద్ర పంచాయతీ కార్యదర్శి వినోద్, సుడ అధికారి వెంకటేష్ బోరుభద్ర లేఅవుట్‌ను పరిశీలించి పంచాయతీ నుంచి సుడా నుంచి ఎటువంటి అనుమతులు లేవని గుర్తించారు. ఆ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వమని తెలిపారు. అలాగే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ఆ హెచ్చరిక బోర్డు ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చించేశారు. అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు ఫ్లెక్సీని చించి వేయడం ఎంత వరకు సమంజసం అని పలువురు ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి వినోద్ మళ్లీ వేరొక హెచ్చరిక బోర్డు ఫ్లెక్సీని లేఅవుట్‌లో ఏర్పాటు చేశారు. దీనిపై చర్యలు తప్పవని అన్నారు. గతంలో రియల్టర్‌కి నోటీసులు ఇచ్చినప్పటికీ పట్టించుకోకుండా లేఅవుట్ పనులు కొనసాగించడంపై రెండోసారి నోటీసులు ఇవ్వడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి వినోద్ తెలిపారు.

## సమీకృత ఉపాధ్యాయ విద్య డిగ్రీ కోర్సుతో విద్యార్థులకు ప్రయోజనం



కొత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త

ప్రస్తుతం విద్యావిధానంలో బిఈడీ కోర్సు చదవాలనుకున్న విద్యార్థులు మూడేళ్ల డిగ్రీని పూర్తి చేసిన తర్వాత రెండేళ్లు బిఈడి చదవాల్సి ఉండేదని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్ అన్నారు. ప్రస్తుతం నూతన విద్యావిధానంలో భాగంగా నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ విద్య డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టారన్న సంగతి గుర్తు చేశారు. దీంతో విద్యార్థులకు ఒకవిద్యా సంవత్సరం తగ్గడంతో పాటుగా ప్రమాణాలతో కూడిన ఉపాధ్యాయ విద్య అందుతుందని అన్నారు. జాతీయస్థాయిలో మొత్తం 42 విద్యాసంస్థలకు మంజూరు చేయగా మన రాష్ట్రంలో కేవలం 2 విద్యా సంస్థలకు మాత్రమే మంజూరు చేశారన్నారు. ఆ రెండింటిలో మన జిల్లాకు చెందిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీకి మంజూరు చేయడం జిల్లాలోని విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. ఈ కోర్సును యూనివర్శిటీకి తీసుకు రావడంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు కృషి ఫలితం అని అన్నారు. దీనికి గాను ఉపాధ్యాయ విద్యార్థులందరి తరపున ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు పేర్కొంటూ ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

## కొత్తూరు ఎంఈఓ-1గా గోవిందరావు

జలుమూరు/కొత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త



నూతన మండల విద్యాశాఖాధికారి 1గా కొత్తూరులో బాధ్యతలను చందక గోవిందరావు బుధశారం స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన కొత్తూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మనం చేసిన సేవలే మనకు గుర్తింపునిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈఓ చందక గోవిందరావుకు పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అతను ఇంతకు ముందు జలుమూరు ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, కోటబొమ్మాళి మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి అక్కడి నుంచి కొత్తూరు వచ్చారు.

## ఇఫ్కో అంతర్జాతీయ సహకార కూటమి సదస్సు

సరుబుజ్జిలి, జూన్ 28 ప్రభాతవార్త

భారతీయ సహకార సంస్థలకు చారిత్రాత్మక చర్యగా ఇఫ్కో ప్రయత్నాలతో, బోర్డ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ ఐసీఏ గ్లోబల్ బోర్డ్, జనరల్ అసెంబ్లీ మరియు అంతర్జాతీయ సదస్సును నిర వ్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. 128 సంవత్సరాల చరిత్రలో మొదటిసారి జూన్ 2024న న్యూఢిల్లీలో ఈ సదస్సు నిర్వహించనుంది. ప్రపంచవ్యాప్తంగా 107 దేశాల నుంచి 310 కంటే ఎక్కువ సహకార సంస్థలను ఐసీఎ దాని సభ్యులుగా కలిగింది. బ్రస్సెల్స్‌లో జరుగుతున్న ఐసీఎ బోర్డు మీట్‌లో డాక్టర్ యుఎస్అవస్తి, ఎండి ఇఫ్కో ప్రతిష్టాత్మక సమావేశాన్ని భారతదేశంలో నిర్వహించాలని ప్రతిపాదించారు. ఐసిఎ బోర్డు దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. డాక్టర్ యుఎస్ అవస్తి మాట్లాడుతూ భారతదేశంలో ఐసిఎ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించడం భారతదేశంలోని ఇఫ్కో మరియు సహకార వ్యాపారాలకు గర్వకారణం. భారతీయ సహకార రంగంలో మనందరికీ గొప్ప విజయం. ఇది సహకార రంగంలో కొత్త అవకాశాలను తెరుస్తుందని అన్నారు.

## గురుకులంలో సమస్యల పరిష్కారానికి చర్యలు : తిలక్

నందిగాం, జూన్ 28 ప్రభాతవార్త



నందిగాంలోని శ్రీబాలయోగి గురుకులపాఠశాల కళాశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ హామీ ఇచ్చారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా గురుకుల పాఠశాల కన్వీనర్ బాలాజీనాయక్ నందిగాం గురుకుల పాఠశాలను సందర్శించి నందిగాంలోని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురుకులంలోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాలలో మంచినీటి సమస్య పరిష్కారించడంతో పాటు నాడునేడు నిధులతో పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి ఇంజనీరింగ్ సిబ్బందితో గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకులంలో నీటి సమస్యను గుర్తించి అంచనాలు తయారు చేయించి మండల పరిషత్ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీపీ శ్రీరామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దమయంతి,మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్ పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

పాతపట్నం, జూన్ 28 ప్రభాతవార్త

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు భూమికి అతి తక్కువలో ఏర్పాటు చేయడం వలన పాతపట్నం యశోదనగర్ రోడ్డు దరిన ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ షాక్‌కు గోవు మృతి చెందింది. మనుషులకైతే చాలా గందరగోళం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. రాబోవు ప్రమాదాలను గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల ప్రాంతంలో కంచెను ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తును పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

## గంజాయితో పట్టుబడ్డ ముఠా

ఆమదాలవలస, జూన్ 28 ప్రభాతవార్త



ఆమదాలవలస రైల్వేస్టేషన్ సమీపంలో గల ప్రాంతంలో ముగ్గురు వ్యకు_లు సుమారు 11 కేజీల గంజాయితో బుధవారం ఆమదాలవలస పోలీసులకు పట్టుబడ్డారు. హౌరా నుంచి కేరళ వైపు వెళ్తున్న ముగ్గురు సభ్యుల ముఠా గంజాయిని తరలిస్తున్నట్లు తెలిసింది. ఆమదాలవలస రైల్వేస్టేషన్ ఉండడంతో గంజాయితో పాటు దొంగ బంగారం నిరంతరం అక్రమ రవాణా కొనసాగుతుంది. వన్‌వే జంక్షన్‌లో ఉన్న ఒక లాడ్జిలో నిరంతరం ఈ ముఠా సభ్యులు ఉండి రాత్రి సమయంలో తమ అనుకున్న ప్రదేశాలకు తరలిస్తున్నట్లు ఈ పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలసలో పోలీసులు లాడ్జీలపై ఏనాడు తనిఖీలు చేసిన దాఖలాలులేవు. ఇదే అదనుగా భావించిన లాడ్జీ యజమానులు అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు రైల్వేస్టేషన్ ఆమదాలవలస ఉండడంతో ముఠా సభ్యులు లాడ్జీలను ప్రధాన కేంద్రాలుగా చేసుకుని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇటీవల మార్చి 11న స్మగ్లింగ్ బంగారం శ్రీకాకుళం రైల్వేస్టేషన్(ఆమదాలవలస) పోలీసులు పట్టుకున్నారు. గంజాయితో పట్టుబడ్డ ముఠా సభ్యులు మంగళవారం ఒక లాడ్జిలో దొరికినట్లు సమాచారం. పట్టబడ్డ ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన 'లోతుగెడ్డ'



కొత్తూరు, జూన్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం నియోజకవర్గ వైకాపా నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు బుధ వారం మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు సంబంధించి పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న వివిధ రకాలైన మెటీరియల్‌ను పిల్లలకు వివరించి చెప్పాలని పలు సూచనలు ఆయన అందించారు. వీటితో పాటు విద్యారంగంలో పిల్లలను మరింత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పేర్కొంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.గోవిందరావు, ఎంఈఓ ఎన్.శ్రీనివాసరావు, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్‌ల నిజాయితీ

పలాస, జూన్ 28 ప్రభాతవార్త



ప్రయాణీకుడు పొగొట్టుకున్న డబ్బు, ఆభరణాలను ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు బాధితునకు అందజేసి శభాష్ అనిపించుకున్న సంఘటన పలాస ఆర్టీసీ డిపోలో చోటు చేసుకుంది. బడే మాధవరావు అనే ప్రయాణీకుడు ఆర్టీసీ బస్సులో ఒక లక్షా నలభై వేలరూపాయల నగదుతో పాటు 10తులాల వెండి ఆభరణాలను తనతో తెచ్చుకున్న సంచితో సహా ఏమరుపాటున విడిచిపెట్టి సోంపేట స్టాప్‌లో దిగిపోయాడు. సంచిని చూసిన డ్రైవర్, కండక్టర్‌లు పలాస ఆర్టీసీ డిపోలో సెక్యూరిటీకి అందజేయగా డిపో మేనేజర్ సమక్షంలో బాధితునికి పొగొట్టుకున్న నగదుతో పాటు వెండి ఆభరణాలను అందజేశారు. కండక్టర్ పరసయ్య, డ్రైవర్ ఎస్.కె.రావుల నిజాయితీకి డిపో మేనేజర్‌తో పాటు పలువురు ప్రశంసించారు.

## 3వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ

పలాస, జూన్28 ప్రభాతవార్త

3 వార్డు పద్మనాభపురంలో భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి బాబూరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు,సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, గాలి కృష్ణ, మల్లా శ్రీనివాసరావు, గురుటి సూర్యనారాయణ, నాబిల్లి శ్రీనివాసరావు, జాన అప్పారావు, మురళీమోహన్, కొవ్వూరు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## బొరివంక విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు



కవిటి, జూన్ 28 ప్రభాతవార్త

కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు శ్రీకర్, ఉదయ్‌లకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ బుధవారం ప్రశంసాపత్రాలను అందించి అభినందన లు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించబడిన క్విజ్ పోటీల్లో బొరివంక విద్యార్థులు ద్వితీయస్థానం కైవసం చేసుకుని సత్తా చాటారు. దీంతో బుధవారం జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్ శ్రీకర్, ఉదయ్‌లకు ప్రశంసాపత్రాలు అందించారు.జిల్లాస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య మండల విద్యాశాఖాధికారి ధనుంజయమజ్జితో పాటు బొరివంక ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## అమ్మఒడితో విప్లవాత్మక మార్పు



ఆమదాలవలస, జూన్ 28 ప్రభాతవార్త

అమ్మఒడి పథకంతో రాష్ట్రంలో విద్యాప్రమాణాలను గణనీయంగా పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ జేజేలు పలుకుతున్నారని నియోజకవర్గ సీనియర్ నాయకులు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ అన్నారు. బుధవారం ఆమదాలవలసలోని తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15వేల ఆర్థిక సాయంతో గత నాలుగేళ్లలో ఇప్పటి వరకు రూ.26,067.28 కోట్లు అందించారని పేర్కొన్నారు. పేదరికమే అర్హతగా కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఇలా ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకైనా పారదర్శకంగా లంచాలకు వివక్షకు తావు లేకుండా ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు పని చేస్తుందని తెలిపారు. గత నాలుగేళ్లలో పిల్లల చదువుల కోసం చేసే ఖర్చంతా పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడేనన్నారు. ఈసందర్భంగా సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## పరంజీ నుంచి జారిపడి ఒకరు మృతి... మరొకరికి గాయాలు

ఆమదాలవలస, జూన్ 28 ప్రభాతవార్త

రాధాకృష్ణాపురం సమీపంలో మూడంతస్తుల భవనం పరంజీ కూలి చీమలవలస గ్రామానికి చెందిన ఖాతా భాస్కరరావు (49) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే రాధాకృష్ణాపురం గ్రామం వద్ద ఒక రెవెన్యూ అధికారి మూడంతస్తు భవనాన్ని నిర్మిస్తున్నారు. ఆ భవనానికి పరంజి కట్టి పని చేస్తుండగా, పరంజి ఒక్కసారి కూలిపోవడంతో భాస్కరరావు, అతనితో పాటు అదే గ్రామానికి చెందిన రౌతు రమణకు గాయాలయ్యాయి. ఇద్దరిని ఆటోలో జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో భాస్కరరావు మృతి చెందారని, రమణ ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వర్షాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

కోటబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త



వర్షాకాలంలో పశువులకు వచ్చు గొంతువాపు మరియు జబ్బువాపు వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, టీకాలు వేయించాలని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ తెలిపారు. చూడి చివరి మాసాల్లో ఉన్న పశువులకు మరియు 3 నెలల లోపు దూడలకు టీకాలు వేయరాదన్నారు. బుధవారం మండలంలోని కురుడు ఆర్‌బికె పరిధిలోని ఎరకయ్యపేట, చీపుర్లుపాడు ఆర్‌బికె పరిధిలోని కన్నేవలస, చుట్టుగుండం, తర్లిపేట ఆర్‌బికె పరిధిలోని చలమయ్యపేట, నారాయణపురం తదితర గ్రామాల్లోని 304 పశువులకు గొంతువాపు, మరియు జబ్బువాపు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు చిరంజీవి, ముకుందరావు, నారాయణరావులు పాల్గొన్నారు.

## చాతుర్మాస వ్రతం

కోటబొమ్మాళి, జూన్ 28 ప్రభాతవార్త

మండలం ఊడికలపాడు గ్రామంలో శ్రీరామక్షేత్రంలో 29-06-23 ఆషాడ శుద్ధ ఏకాదశి గురువారం నుంచి 24-11-23 కార్తీక శుద్ధ ద్వాదశి శుక్రవారం వరకు 149 రోజుల పాటు చాతుర్మాస వ్రతం నిర్వహించబడునని శ్రీరామక్షేత్ర కమిటీ, శ్రీరామకృష్ణ, రమణ, కరుణ, గీతాశ్రమం నిర్వాహకులు సనపల కరుణకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి నిత్యపూజ, విష్ణుసహస్రనామ భగవద్గీత పారాయణం, సాయంకాలం 6 నుంచి ఓంకారం జపం, భాగవత, భగవద్గీతప్రవచనం ప్రతి ఆదివారం భగవద్గీత యజ్ఞం ఉదయం 8 గంటల నుంచి నిర్వహించబడునని అన్నారు. ప్రతి ఏకాదశి పౌర్ణమి, అమావాస్య వినాయక నవరాత్రులు, శరన్నవరాత్రులలో గాయత్రి మహాయజ్ఞం నిర్వహించబడునన్నారు. 30-07-23 ఆదివారం 29-10-23 ఆదివారం సత్సంగం నిర్వహించబడునని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కావున గ్రామంతో పాటు పరిసర ప్రాంత భక్తులంతా విచ్చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గిరిజనులకు మేలు చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీ



పలాస, జూన్ 28 ప్రభాతవార్త

మందస మండలం నరేష్ ఫంక్షన్ హాల్ పలాస నియోజక వర్గం గిరిజన ఆత్మీయ సమావేశం సవర రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతు శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు ప్రభుత్వం చేస్తున్న ఆరాచక పాలన తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల అవుతున్నా గిరిజన సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, వివిధ గిరిజన గ్రామాల్లో కొత్తరోడ్లు వేయ్యికి పైగా ఉన్నా రోడ్లుకు సైతం మరమ్మతులు చేయలేకపోయారు. గిరిజన గ్రామంలో మారుమూల కూడా బిటి రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీ అని ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించేందుకు అనేక త్రాగునీరు ప్రాజెక్టులో తెలుగుదేశం హయాంలో అందించారని ఆమె గుర్తు చేశారు. గిరిజనుల సాగు పోడు భూములపై కన్నేసిన మంత్రి గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రాబోయే యువగళం పాదయాత్ర మందసలో లోకేష్‌బాబుతోనే ఐటిడిఎ కార్యాలయం కోసం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు తెలుగుదేశం పార్టీ విజయానికై పాటు పడతామని కంకణం కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లోడగల కామేష్, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లోడగల కామేష్, పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మందస మండల పార్టీ అధ్యక్షులు దుర్యోధన, జనరల్ సెక్రటరీ రుద్రయ్య, నవీన్, సవర లక్కయ్య, సవర శంకరరావు, సవర మోహనరావు, సవర ప్రశాంత్, సవర చంద్రశేఖర్, సవర కుమారి, లకియా తదితరులు పాల్గొన్నారు.

29-6Pg10:Layout 1 6/29/23 11:40 PM Page 1





## నిరసకారుడిని ఎత్తుకెళ్లిన ఇంగ్లండ్ కీపర్ జానీబెయిర్‌స్టో

**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న రెండోటెస్టు తొలిరోజు మైదానంలో గందరగోళం చోటుచేసుకుంది. మ్యాచ్‌ప్రారంభమైన కొద్దిసేపటికే మైదానంలోకి కొంతమంది ఆందోళనకారులు దూసుకొచ్చారు. జస్ట్ స్టాప్ ఆయిల్‌పేరుతో నిరసన చేస్తున్న ర్యావరణ కార్యకర్తలు ఒక్కసారిగా మైదానంలోకి వూసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. ఆందోళనకారుల్లో ఒక యువకుడిని ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో అమాంతం ఎత్తుకుని బౌండరీ ఆవలకు తీసుకునిపోయాడు. అక్కడి గ్రౌండ్ స్టాఫ్‌కు అప్పగించాడు. ఈదృశ్యాలు కెమేరాల్లో లోడ్‌కావడంతోపాటు నెట్‌లో వైరల్ అవుతున్నాయి. యాషెస్ రెండో టెస్టులో టాస్‌గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకుంది. ఆస్ట్రేలియా ఓపెనర్లు డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా మైదానంలోకి వచ్చారు. ఆండర్సన్ ఇంగ్లండ్ బౌలింగ్ దాడి షురూచేసాడు. రెండో ఓవర్‌వేసేందుకు స్టువర్ట్ బ్రాడ్ సిద్ధం అవుతుంటే స్టేడియంలో మ్యాచ్ చూసేవారిలో కొందరు మైదానంలోకి పరుగెత్తుకుంటూ వచ్చారు. వెంట తెచ్చుకున్న ఆరెంజ్‌కలర్‌ను మైదానంలో చల్లారు. వారిలో ఒక ఆటగాడిని వికెట్ కీపర్ అడ్డుకున్నాడు. అమాంతం ఎత్తుకొని తీసుకెళ్లి బౌండరీలైన్వద్ద ఉన్న గ్రౌండ్‌స్టాఫ్‌కి అప్పగించాడు. సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి నిరసన కారులను మైదానం వెలుపలకు తీసుకుపోయారు. వారుచల్లిన ఆరెంజ్ కలర్‌ను మైదానంనుంచి తొలగించారు. ఈక్రమంలోనే బెయిర్‌స్టో టీషర్ట్‌పై రంగుపడింది. దీనితో ఆతడు డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి దుస్తులు మార్చుకుని మళ్లీ వచ్చాడు. వాతావరణమార్పులపై అవగాహనకోసం పర్యావరణ హితులు జస్ట్‌స్టాప్ ఆయిల్‌పేరిట ప్రదర్శనలుచేస్తున్నారు. క్రీడలు జరిగే వేదికలవద్దకు వచ్చి నిరసన చేపడుతూ జనాన్ని ఆకర్షిస్తున్నారు. ప్రీమియర్‌లీగ్ ఫుట్‌బాల్, ప్రపంచ స్నూకర్ ఛాంపియన్‌షిప్స్, ప్రీమియర్‌రగ్బీ యూనియన్‌లకు ఆటంకం కలిగించారు.

# ఫేవరేట్‌లో టీమిండియా ఒకటి!

## ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌పై కృష్ణమాచారి




**న్యూఢిల్లీ:** ఐసిసి వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతున్న తరుణంలో అప్పుడే విజేత ఎవరన్నది అంచనాలు భారీగా సాగుతున్నాయి. 1983 ప్రపంచకప్ విజేత కృష్ణమాచారి శ్రీకాంత్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఈ సారి ఫేవరేట్లలో టీమిండియా ముందుంది. అయితే ఆస్ట్రేలియా జట్టును తక్కువగా అంచనావేయలేం. వాళ్లు కూడా అద్భుతంగా ఆడుతున్నారు. మరో వైపు ఇంగ్లండ్‌కూడా పటిష్టంగా కనిపిస్తోంది ఇక ఆస్ట్రేలియన్లకు ఇండియాలోకూడ బాగా ఆడగల సత్తా ఉంది. నా అభిప్రాయం ప్రకారం ఈసారి టీమిండియా, ఆస్ట్రేలియా ఇంగ్లండ్ ఈమూడు జట్లలో ఒకటి ఖచ్చితంగా ట్రోఫీ గెలుస్తుందని శ్రీకాంత్ అంచనావేసాడు. టీమిండియాకు సొంతగడ్డపై ఆడటం సానుకూలాంశమని, ఇక ఇంగ్లండ్‌తోపోలిస్తే ఆసీస్‌కు భారత్‌లో టోర్నీ ఉండటం మేలుచేస్తుందని అన్నాడు. కాగా ఆస్ట్రేలియా ఇప్పటివరకూ ఐదుసార్లు వన్డే వరల్డ్‌కప్ విజేతగా నిలవగా ఇంగ్లండ్ డిఫెండింగ్ చాంపియన్‌గా ఈసారి బరిలోకి దిగనుంది. ఇక 1983లో కపిల్ డెవిల్స్ భారత్‌కు తొలి ప్రపంచకప్ అందించగా 2011లో మహేంద్రసింగ్ ధోనీ రెండోసారి వన్డే వరల్డ్‌కప్ బహుమతిగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సారి రోహిత్‌శర్మ సారథ్యంలోని జట్టు స్వదేశంలో ఏమేరకు రాణిస్తుందోనన్న ఏఉత్కంఠ ఫ్యాన్స్‌లో పీక్‌స్థాయికి చేరింది. వచ్చే అక్టోబరు ఐదునుంచి మొదలయి నవంబరు 19వ తేదీ ఈ ఐసిసి టోర్నమెంట్ ముగియనున్న సంగతి తెలిసిందే.

## వన్డే వరల్డ్‌కప్ వేదికలన్నీ ఐసిసి నిర్ణయమే!

### ఎలాంటి వివక్షకు తావులేదు: బిసిసిఐ రాజీవ్‌శుక్లా

**న్యూఢిల్లీ:** ఐపిపి వన్డే ప్రపంచకప్‌లో మొహాలి స్టేడియంను ఎంపికచేయకపోవడంపై రాజకీయ రంగు పులుముకోవడంతో బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా స్పందించారు. ఐసిసి ప్రమాణాలమేరకు మొహాలి వేదిక సరితూగలేదని తమచేతుల్లో ఎలాంటినిర్ణయం ఉండదన్నారు. అందుకే అవకాశం కల్పించలేకపోయామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా 12 వేదికలను వార్మప్‌సహా ప్రపంచకప్ మ్యాచ్‌లకోసం సిద్ధంచేసినట్లు తెలిపారు. పంజాబ్‌క్రీడలమంత్రి గుర్మీత్‌సింగ్ తీవ్ర ఆరోపణలుచేసారు. వీటిపై బిసిసిఐ ఉపాధ్యక్షుడు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రపంచకప్‌కోసం తొలిసారి 12 వేదికలు ఎంపికచేసామని, వీటిలో చాలా వేదికలు గత ప్రపంచకప్‌లకోసం ఎంపిక కాలేదని, 12 వేదికల్లో తిరువనంతపురం, గువాహటి స్టేడియాల్లో వార్మప్ మ్యాచ్‌లు జరుగుతాయి. మిగిలినవన్నీ లీగ్‌లు, నాకౌట్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయన్నారు. మరిన్ని వసతులను కల్పించడంతోనే వాటికి ఛాన్స్ వచ్చిందని, సౌత్‌జోన్‌నుంచి నాలుగు, సెంట్రల్‌జోన్‌నుంచి ఒకటి, వెస్ట్‌జోన్‌నుంచి రెండు, నార్త్‌జోన్‌నుంచి రెండు వేదికలను ఎంపికచేసామని, ఢిల్లీ,ధర్మశాలలోను మ్యాచ్‌లు జరుగుతాయని శుక్లా వివరించారు. స్టేడియాల ఎంపికపై ఎలాంటి వివక్ష లేదన్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లను మొహాలివేదికగానే నిర్వహించామని, ఇంకా జరుగుతాయని, విరాట్‌కోహ్లీ వందో మ్యాచ్‌కూడా మొహాలిలోనే జరిగింది. మొహాలిలోని మల్లాన్‌పూర్‌స్టేడియం సిద్ధం అవుతోందని, రెండీగా ఉండుంటే ప్రపంచకప్ మ్యాచ్‌కు వేదికయ్యే పరిస్థితి ఉండేదన్నారు. ఇపుడున్న మైదానం ఐసిసి ప్రమాణాలకు అనుగుణంగా లేదని, అందువల్లనే ఛాన్స్‌రాలేదన్నారు. వరల్డ్‌కప్‌కోసం మైదానాల ఎంపికలో ఐసిసి నిర్ణయమై ఫైనల్ అని తిరువనంతపురం వేదికను ఎన్నోసార్లు చర్చల అనంతరం తీసుకున్నట్లు తెలిపారు.



## ఇదినాకు పునర్జన్మ..

### అదే నాకు అసలైన పుట్టినరోజు: రిషబ్‌పంత్

**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ గత ఏడాది డిసెంబరులో ఘోర రోడ్డుప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. పలు సర్జరీల అనంతరం ఎన్‌సిఎలోని పునరావాస కేంద్రంలో ఉన్న పంత్‌ప్రస్తుతం కోలుకుంటున్నాడు. అక్టోబరునవంబరునెలల్లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఎలాగైనా జట్టులో చోటు సంపాదించాలని పంత్ తహతహలాడుతున్నాడు. ఇటీవలే స్టెప్స్ ఎక్కుతున్న విడియోను షేర్‌చేసిన పంత్ పెద్దగా ఇబ్బందిపడినట్లు కనిపించలేదు. అంతే కాదు ఇటీవలే టీమిండియా క్రికెటర్స్ పలువురు పంత్‌నుకలిసారు. ఆ ఫోటోలను కూడా పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లోపంచుకున్నాడు. ఇక కారు యాక్సిడెంట్‌లో ప్రాణాలగురించి బయటపడిన పంత్‌కు ఇది నిజంగా రెండో జీవితమని చాలా మంది అభిమానులు అభిప్రాయపడ్డారు. తాజాగా పంత్ ఇన్‌స్టాగ్రామ్‌ను పరికిస్తే ఆతని బయోడేటాలో డేటాఫ్ బర్త్ మారినట్లు కనిపిస్తున్నది. వాస్తవానికి 25 ఏళ్ల పంత్ జన్మదినం 1997 అక్టోబరు నాల్గవ తేదీ బయోడేటా ఎలా ఉందంటే రిషబ్‌పంత్, అథ్లెట్ ఇండియా సెకండ్ డిఓబి 15/01/2023 అని పెట్టుకున్నాడు. పంత్‌కారుప్రమాదానికి గురైంది గత ఏడాది డిసెంబరు 30రోజున. కానీ తొలి ఆరురోజులు పంత్ ఆరోగ్యపరిస్థితి ప్రమాదంలోనే ఉంది. జనవరి ఐదున పంత్ పూర్తిగా డేంజర్‌నుంచి బయటపడ్డాడు. అందుకే పంత్ ఈ ఏడాది జనవరి ఐదు తనకు రెండో పుట్టినరోజుగా పరిగణించి ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌డేట్‌చేసాడు.



## భారత్-పాక్ మ్యాచ్ కోసం ఇప్పటినుంచే బుకింగ్స్

### 50వేలనుంచి లక్షవరకూ పలుకుతున్న హోటళ్ల గదుల అద్దెలు

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ మెగా టోర్నీకి ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌జరిగే రోజుకోసం ఇప్పటినుంచే హోటళ్లను బుక్‌చేసుకుంటున్నారు ఫ్యాన్స్. వీటికితోడు ఫైనల్‌సహా ఐదు మ్యాచ్‌లు అహ్మదాబాద్ వేదికలోనే ఉంటాయి. దీనితో ఇపుడు ఇక్కడ హోటల్ ట్యారిఫ్‌లు చుక్కలనంటుతున్నాయి. సాధారణ రోజుల్లో 6500 నుంచి 10,500 ఉండే ఫైవ్‌స్టార్ హోటల్ అద్దెలు ఏకంగా రూ.50వేలు దాటింది. మూడునెలల ముందు బుక్‌చేసుకున్నా ఇదే ట్యారిఫ్ ఉన్నట్లు హోటల్ రంగ నిపుణులు చెపుతున్నారు. బేస్ కేటగిరీ గదులు ట్యారిఫ్ 52 వేలు ఉంటే ప్రీమియం కేటగిరీ గదుల అద్దె రోజుకు లక్షకుపైగానే ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ పాక్ మ్యాచ్‌కోసం ఫ్యాన్స్ భారీగా తరలివస్తారు. దీనితో అక్టోబరు1 3నుంచి 16వ తేదీవరకూ బుకింగ్‌లను ఇప్పటికే పూర్తిచేసారు. ఎక్కువగా మ్యాచ్‌రోజుల్లోనే బుకింగ్‌లు ఎక్కువ ఉంటాయని భావిస్తున్నట్లు ఐటిసి నర్మద జిఎం కీనన్ మెకంజీ తెలిపారు. ఫ్యాన్స్, స్పాన్సర్లు, వివిఐపిల సందడి ఉంటుందన్నారు. ఫైవ్‌స్టార్ హోటళ్లు 90శాతంవరకూ మ్యాచ్‌లకోసమే బుక్ అవుతాయని హయత్ రీజెన్సీ మేనేజ్‌మెంట్ చెపుతోంది.


## బ్రిటిష్ యువరాణితో ఫెదరర్ ఫ్రెండ్లీమ్యాచ్



**లండన్:** స్విస్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ టెన్నిస్‌లో ఎదురులేని ఆటగాడన్న సంగతి తెలిసిందే. ఆతడి ఖాతాలో 20 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ ఉన్నాయి. ఫెదరర్‌కు వింబుల్డన్ అంటే ఎంతో ఇష్టం. రాఫెల్ నాదల్‌నొవాక్ జకోవిచ్‌తోపోటీపడి మరీటైటిల్స్ సొంతం చేసుకున్నాడు. అయితే వయసు మీద పడటం గాయాలు వేధిస్తుండటంతో ఫెదరర్ గతేడాది టెన్నిస్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటినుంచి అంతర్జాతీయ టెన్నిస్ సంఘానికి బ్రాండ్‌అంబాసిడర్‌గా ఉన్న ఫెదరర్‌గ్రాండ్‌స్లామ్ ఈవెంట్స్‌కు ప్రమోటర్‌గా ఉన్నాడు. బాల్‌బాయ్స్, బాల్‌గర్ల్స్‌తో సరదాగా గడిపిన ఫెదరర్ బ్రిటన్‌యువరాణి ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ వింబుల్డన్ కోర్టులోకి వచ్చింది ఆమెను తనతో టెన్నిస్ ఆడేందుకు తొలుత ఫెదరర్ ఆహ్వానించాడు. కాసేపు ఫ్రెండ్లీమ్యాచ్ ఆడాక యువరాణి ఒక పాయింట్‌కూడా సాధించింది. బాల్ గీతమీద పడటంతో ఈపాయింట్‌రాగా అమేజింగ్ అంటూ ఫెదరర్ ప్రశంసించాడు. కేట్‌కొద్దిసేపు బాల్‌గర్ల్‌గాను వ్యవహరించారు. అయితే కేట్ మిడిల్‌టన్ నిబంధనలు మరవడంతో బాల్‌గర్ల్ ఆమెకు సలహా ఇచ్చింది. బంతి బౌన్స్ అయిన తర్వాతే మనం అందుకోవాలి అంటూ తెలిపింది. యువరాణి విజ్ఞప్తిమేరకు టెన్నిస్‌లో మెళకువలు నేర్పించాడు. ఇది సరైన ప్రాక్టీస్. నేను ఇంప్రెస్ అయ్యానంటూ ఫెదరర్ చెప్పాడు. చాల్ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ క్లబ్ రాయల్‌పోషకురాలిగా ఉన్న కేట్ వింబుల్డన్‌లోని రాయల్ బాక్స్‌లో తరచూ కనిపిస్తుంది. ఇపుడు ఫెదరర్‌తో ఉన్న విడియో నెట్టింట హల్‌చల్‌చేస్తోంది.

# వాణిజ్యం

## విస్తారా విలీనంపై సిసిఐ షోకాజ్ నోటీస్!



**న్యూఢిల్లీ, జూన్ 28:** టాటా గ్రూప్ విమాన యాన సంస్థలు ఎయిరిండియా-విస్తారా విలీన ప్రతిపాదనపై కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) దృష్టిసారించింది. దీనిపై సంబంధిత పార్టీలకు సిసిఐ షోకాజ్ నోటీసులు పంపినట్లు ఉన్న త స్థాయి వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు సంస్థల విలీన ప్రతిపాదన భారత్ విమానయానరంగానికి ప్రతికూలంగా ఉంటుందని, ఈ రంగంపై వీటికి గుత్తాధిపత్యం లభిస్తుందని వస్తున్న విమర్శలపై ఎందుకు విచారణ చేపట్టకూడదో తెలియచేయాలని ఎయిరిండియాకు ఇచ్చిన షోకాజ్ నోటీసులో ఫెయిర్- ట్రేడ్ రెగ్యులేటర్ పేర్కొన్నట్లు సమాచారం. విస్తారా,ఎయిరిండియా టాటా గ్రూప్‌లోభాగంగా ఉన్న రెండు వేర్వేరు విమానయాన సంస్థలు. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు విస్తారాలో 49శాతం వాటా ఉంటే, టాటా సన్స్ వాటా 51శాతంగా ఉంది. ఎయిరిండియాలో 25.1శాతం వాటాను సింగపూర్‌ఎయిర్‌లైన్స్ కొనుగోలు చేయనున్న ఒప్పందం ప్రకారం విస్తారాను ఎయిరిండియాతో విలీనం చేస్తున్నట్లు గత యేడాది నవంబర్‌లో టాటా గ్రూప్ ప్రకటించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ విమానయాన రంగంలో ఈ ఒప్పందం అతిపెద్ద ఏకీకరణ ఒప్పందంగా సంబంధిత వర్గాలు విశ్లేషించాయి. ఈ ఒప్పందం సాకారమైతే, దేశంలో అతిపెద్ద అంతర్జాతీయ క్యారియర్‌గా అలాగే ఇండిగో తర్వాత రెండవ అతిపెద్ద దేశీయ క్యారియర్‌గా ఎయిరిండియా రూపాంతరం చెందుతుంది. విలీనానికి సంబంధిత సంస్థలు ఈయేడాది ఏప్రిల్‌లో సిసిఐ అనుమతి కోరాయి. వీటిలో టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టిఎస్‌పిఎల్), ఎయిరిండియా లిమిటెడ్, టాటా ఎస్ఐఎ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్‌లు ఉన్నాయి. కాగా తాజా పరిణామంపై ఎయిరిండియా ఎటువంటి వ్యాఖ్యా చేయలేదు. తాజా నోటీసులకు సంబంధిత సంస్థలు పంపిన ప్రతిస్పందనలకు సిసిఐ సంతృప్తిపడక పోతే, ఈ విషయంలో కమిషన్ రెండవ దశ చర్యలు చేపడుతుంది. దీనిలో ప్రతిపాదిత ఒప్పందం వివరాలను బహిరంగపరచాలని పార్టీలకు సూచిస్తుంది. దీనిపై సంబంధిత వర్గాల అభిప్రాయాలనూ ఆహ్వానించి వాటిని పరిశీలిస్తుంది. ఒప్పందంపై తన తుది నిర్ణయం తీసుకునే ముందు సంస్థల నుంచి సిసిఐ అదనపు సమాచారాన్ని పొందవచ్చు.

## అదానీకి జీక్యూజీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌లో అమెరికా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జీక్యూజీ పార్టనర్స్ తన వాటాను మరింత పెంచుకుంటోంది. గతంలో హిండెన్ బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్‌లో వాటాలు కొనుగోలు చేసిన జీక్యూజీ, మరో మారు అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడి పెట్టింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీలో దాదాపు ఒక బిలియన్ డాలర్ల విలువైన షేర్లను జీక్యూజీ పార్టనర్స్‌తో పాటు, ఇతర ఇన్వెస్టర్లు కొనుగోలు చేశారు. అదానీ కుటుంబం నుంచి ఈ వాటాలను ఇన్వెస్టర్లు కొనుగోలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన 1.8 కోట్ల షేర్లు బుధవారం బ్లాక్‌డీల్ ద్వారా చేతులు మారినట్లు విశ్వసనీయ వర్గాలు తెలి



పాయి. అదానీ గ్రూప్ ఎనర్జీకి చెందిన 3.52 కోట్ల షేర్లు కూడా ఇన్వెస్టర్లు కొనుగోలు చేసి నట్లు పేర్కొన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లను విలువ రూ.2,300 వద్ద, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లను రూ.920 వద్ద అదానీ గ్రూప్ విక్రయించినట్లు తెలిసింది. అదానీ గ్రూప్ షేర్లలో వాటాల కొనుగోలు నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్ బుధవారం లాభాల్లో కొనసాగుతున్నాయి. జీక్యూజీ పార్టనర్స్‌ను భారత సంతతికి చెందిన రాజీవ్ జైన్ 2016 జూన్‌లో స్థాపించారు. ప్రస్తుతం ఆయన ఈ కంపెనీకి చైర్మన్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన అనంతరం రుణాలు తిరిగి చెల్లింపుల కోసం జీక్యూజీ వాటాల కొనుగోలు చేసి ఓ విధంగా అదానీ గ్రూప్ సంస్థను ఆదుకుంది. ఈయేడాది మార్చిలో మరోమారు రూ.15,446 కోట్లకు సెకండరీ మార్కెట్ బ్లాక్ లావాదేవీల ద్వారా అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీల్లో జీక్యూజీ వాటాలను పొందింది. భవిష్యత్‌లోనూ అదానీ గ్రూప్‌లో వాటాలు కొనుగోలు చేస్తామని ఆ సంస్థ అధినేత రాజీవ్ జైన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

## చైనాకు ఏఐ చిప్‌ల ఎగుమతులు నిలిపివేత!

**వాషింగ్టన్, జూన్ 28:** చైనాకు కృత్రిమ మేధ (ఏఐ) చిప్‌ల ఎగుమతులపై కొత్త ఆంక్షలు విధించేందుకు అగ్రరాజ్యం అమెరికా యత్నిస్తోందని తెలుస్తోంది. ఈ వార్తల నేపథ్యంలో చిప్‌లను ఉత్పత్తి చేసే సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. న్విడియాతో పాటు ఇతర చిప్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న కృత్రిమ మేధ చిప్‌ల ఎగుమతులను జులై ప్రారంభం నాటికి నిలిపివేయాలని వాణిజ్య శాఖ భావిస్తున్నట్లు కూడా ఒక నివేదిక తెలిపింది. చైనా, అమెరికా ఉద్రిక్తతల మధ్య అనేక అమెరికా చిప్ తయారీ సంస్థలు నలిగిపోతున్నాయి. కృత్రిమ మేధ కోసం అవసరపడే రెండు టాప్ కంప్యూటింగ్ చిప్‌ల ఎగుమతిని చైనాకు నిలిపివేయాలని అమెరికా అధికారులు ఆదేశించినట్లు న్విడియా కంపెనీ గతేడాది సెప్టెంబరులో వెల్లడించారు. ఆ తర్వాత కొన్ని నెలలకు న్విడియా, ఎగుమతి నిబంధనలకు అనుగుణంగా అత్యాధునిక ఏ800 చిప్‌లను తయారు చేసి చైనాకు ఎగుమతి చేస్తామని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. మరోవైపు తమ హెచ్100 చిప్‌లలోనూ కూడా రెగ్యులేషన్‌కు అనుగుణంగా మార్పులు చేపట్టింది. అయితే తాజాగా తీసుకొస్తున్న కొత్త ఆంక్షలతో, ఈ ఏ800 చిప్‌లను కూడా యుఎస్ ప్రత్యేక ఎగుమతి లైసెన్స్‌లు లేకుండా చైనాకు విక్రయించేందుకు వీల్లేకుండా పోతుందని తెలుస్తోంది. అయితే ఈ కొత్త ఎగుమతి ఆంక్షల వార్తలపై వాణిజ్య శాఖ స్పందించలేదు. మరోవైపు ఈ న్విడియా షేర్లు 2శాతానికిపైగా పడిపోగా, అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్ (ఎఎండి) షేర్లు 1.5శాతం వరకు కుంగిపోయాయి.



## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. విదేశీ ఇన్వెస్టర్లు మన మార్కెట్లలో భారీగా పెట్టుబడులు పెడుతుండడంతో సూచీలు పరుగులు తీశాయి. యుఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల పెంపు గరిష్ట స్థాయికి చేరుకోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపుతోంది. చివరికి సెన్సెక్స్ 499 పాయింట్లు పెరిగి 63,915 పాయింట్లకు చేరింది. నిఫ్టీ కూడా 155 పాయింట్లు పెరిగి 18,972 పాయింట్లకి చేరుకుంది. అయితే ఒకదశలో నిఫ్టీ 19వేల మార్కుకు అందుకుంది. చివర్లో అమ్మకాల కారణంగా గరిష్టాల సూచీలు వెనక్కి వచ్చినప్పటికీ సరికొత్త జీవనకాల గరిష్టాలను మాత్రం నమోదు చేయగలిగాయి. టాటామోటార్స్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. దాదాపు అన్నిరంగాల షేర్లు పుంజుకున్నాయి. అదానీఎంటర్‌ప్రైజెస్, అదానీగ్రీన్ ఎనర్జీలో జీక్యూజీ పార్టనర్స్ వాటాలను కొనుగోలు చేసిన నేపథ్యంలో అదానీ గ్రూప్ స్టాక్స్‌లో మంచి యాక్టివిటీ కనిపించింది. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు బిఎస్ఇలో 5.72 శాతం మేర లాభపడి రూ.2,412 వద్ద నిలిచింది. మిగిలిన అదానీగ్రూప్ కంపెనీల షేర్లూ లాభాల్లో ముగిసాయి.



## బ్యాటరీ సెల్స్ తయారీకి భారీ సబ్సిడీ

**న్యూఢిల్లీ, జూన్ 28:** క్లీన్ ఎనర్జీకి మారే క్రమంలో భాగంగా విద్యుత్ గ్రిడ్ బ్యాటరీలను తయారు చేసే కంపెనీల కోసం కేంద్రం కొత్త సబ్సిడీ పథకాన్ని సిద్ధం చేస్తోంది. ఈ మూనరే విద్యుత్ మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. దేశంలో బ్యాటరీ సెల్స్‌తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి కంపెనీలకు ఈ యేడాది నుంచి 2030 వరకు ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) సబ్సిడీ పథకం కోసం రూ.21,600 కోట్ల విలువైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంధన పరివర్తనతో పాటు బ్యాటరీ దిగుమతుల కోంస చైనాపై ఆధారపడడాన్ని తగ్గించేందుకు దేశీయ బ్యాటరీ సెల్ తయారీ అవసరమని మంత్రిత్వ శాఖ ముసాయిదా ప్రణాళికలో పేర్కొంది. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌కు సంబంధించి స్థానిక తయారీ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయకపోతే భారత్ ఇంధన పరివర్తన విషయంలో చైనా నుంచి వచ్చే భారీ దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుందని కేంద్రం భావిస్తోంది. కాగా ఈ ముసాయిదాకు సంబంధించి విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పందించాల్సి ఉంది.



## సెకండరీ మార్కెట్‌లోనూ 'అస్బా' అమలు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇన్వెస్టర్ల సొమ్ముకు రక్షణ కల్పించే బాటలో కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి సెకండరీ మార్కెట్లోనూ అస్బాకు తెరతీసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. షేర్ల జారీ తదుపరి ఖాతాలో నిలిపి ఉంచిన సొమ్ము బదిలీ(అస్బా) పద్ధతికి దన్నుగా ప్రస్తుతం అనుబంధ విధానాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా ప్రైమరీ మార్కెట్లో వినియోగించే అస్బా సౌకర్యాన్ని 2024 జనవరి 1 కల్లా సెకండరీ మార్కెట్లోనూ అమలు చేసే చర్యలకు తెరతీసింది. అప్లికేషన్ సపోర్టెడ్ బ్లాక్‌డ్ అమౌంట్ (అస్బా) అమలు చేయడం ద్వారా ఇన్వెస్టర్ల బ్యాంకు ఖాతాలోని సొమ్ము ట్రేడింగ్ సభ్యునికి బదిలీ కాకుండా నిలిచిపోతుంది. వెరసి లావాదేవీ తదుపరి ఇన్వెస్టర్లకు షేర్లు బదలీ అయ్యాక మాత్రమే అతని ఖాతా



నుంచి నిలిపి ఉంచిన సొమ్ము సంబంధిత ఖాతాకు విడుదల అవుతుంది. ప్రైమరీమార్కెట్లో ఇప్పటికే అస్బా అమలవుతున్న విషయం విదితమే. అయితే తాజా మార్గదర్శకాల ప్రకారం క్లియరింగ్ కార్పొరేషన్ (సిసి)కు అనుగుణంగా క్లయింట్ ఖాతాలోని సొమ్మును నిలిపి ఉంచుతారు. లావాదేవీ గడువు ముగిశాక లేదా సిసి విడుదల చేశాక నిధులు బదలీ అవుతాయి. దీంతో అటు సభ్యుల నుంచి సెక్యూరిటీలు, ఇటుక్లయింట్ల నుంచి నిధులు బదలీ ద్వారా కాకుండా సిసి ద్వారా లావాదేవీ సెటిల్‌మెంట్ జరుగుతుంది. ఫలితంగా క్లయింట్ల సొమ్ము అక్రమ వినియోగానికి చెక్‌పడే వీలున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

## గూగుల్‌లో మరోసారి లేఆఫ్స్

**వాషింగ్టన్, జూన్ 28:** నెలలు గడుస్తున్నా అమెరికాలో టెక్ కంపెనీల ప్రణాళికల్లో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు. ఉద్యోగుల తొలగింపుల విషయంలో తమ కఠినత్వాన్ని కంపెనీలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అనేక నెలల తర్వాత గూగుల్ మళ్లీ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. మ్యాపింగ్ యాప్ వేజ్‌పై తన సొంత మ్యాప్ ఉత్పత్తుల యూనిట్‌లో ఏకీకృతం చేస్తున్న క్రమంలో తాజా కోతలు మొదలయ్యాయి. వేజ్‌యాడ్స్ మానిటైజేషన్‌లో వ్యూహాత్మక మార్పు గురించి జియో అని పిలువబడే గూడుల్ మ్యాప్స్ విభాగాధిపతి క్రిస్ ఫిలిప్స్ తాజాగా ఉద్యోగులకు తెలియచేశారు. వేజ్ యాడ్స్ నిర్వహణను గ్లోబల్‌బిజినెస్ ఆర్గనైజేషన్‌కి మార్చాలని, గూగుల్ మ్యాప్స్‌తో అలైన్ చేయాలని కంపెనీ యోచిస్తోంది. దీని ఫలితంగా అమ్మకాలు, మార్కెటింగ్, కార్యకలాపాలు, అనలిటిక్స్‌లో వేజ్ యాడ్స్ మానిటైజేషన్‌కు సంబంధించిన విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని వెల్లడైంది. ఈ మార్పు గురించి అడ్వర్టైజర్లు, భాగస్వాములకు తెలియచేయాలని కంపెనీ భావిస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం వేజ్ యూనిట్‌లో ప్రస్తుతం 500 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2013లో టెక్ దిగ్గజం గూగుల్ ఈ కంపెనీని 1.3 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ ఆదాయంలో భారీ క్షీణత నమోదు కావడంతో ఇప్పటి వరకు 12వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు జనవరిలో ప్రకటించింది. అలాగే కంపెనీ సామర్థ్యాన్ని పెంపొందించే ప్రయత్నాల్లో భాగంగా కొన్ని ప్రాజెక్టులను తగ్గించడం, తొలగించడం చేపట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.